జమీన్ రైతు

మేనేజింగ్ ఎడిటరు - నెల్లూరు వెంకట్రామానాయుడు

హేవిళంబి ఉగాది సంచిక 1·4·57



వెల - 4 అణాలు (25 నయాపైసాలు)



నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్

నెం 2523.

**** నెల్లూరు ****

స్థాపితము :: 1918. Gram :: Nelbank.
Phone :: 44.

నిర్ణీత షేరుధనం	రూ. 6,00,00	—	వసూలైన మొత్తము	రూ. 621308
క్షేమనిధి	రూ. 32509	—	ఇతర నిధులు	236575

ఈ బ్యాంకు అన్ని విధములగు బ్యాంకింగు పనులు చేయును. రూ. 500/- అంతకుపైబడి ఫిక్సెడు డిపాజిట్లు, క్రింద వివరించిన రేట్లకు తీసికొనబడును.

6 నెలలు వాయిదా	2½%.	....	2 సం॥ల వాయిదా	3¼%
1 సం॥ ,,	3%	....	3 ,, ,,	3½%

సేవింగ్సు - కరెంటు - ప్రావిడెంటు ఫండు - డిపాజిట్లు తీసుకోబడును

యితర బ్యాంకులవలె డిపాజిట్లవలన లభించు ద్రవ్యమును అధికలాభ కాంక్షలేక, మా బ్యాంకులో నుంచబడు డిపాజిట్లన్నియు రైతులకు, వ్యవసాయాది అవసరములకు కావలసిన అప్పులను, ధాన్యపు భీమా అప్పులను గవర్నమెంటువారు యేర్పరచిన నిబంధనల ప్రకారం మిక్కిలి సరసమగు వడ్డీ అనగా రు. 100-కి సం॥రం 1-కి రు. 4-8-0 లకు యిచ్చుటకు ఉపయోగింపబడునను విషయమును దయతో గమనించి కర్షకోపకారియగు మాబ్యాంకులో తమ ద్రవ్యమును డిపాజిట్టు చేయగోరుచున్నాము.

రేబాల దశరథరామిరెడ్డి, B. A, (Hons.,) L. L. B.
అధ్యక్షులు.

వై. రామకృష్ణారెడ్డి,
కార్యదర్శి.

ఫాస్టాల్ 'డి ఇ డి' మరియు 'డి జె డి' ట్రాక్టర్లు

తక్కువఖర్చు-మిక్కిలి శక్తివంతముగ పనిచేయును. డ్రాబారుకడ్డీ లాగుడుశక్తి మిగతావాటికంటే మిక్కిలి ఎక్కువ.
నిర్వహణఖర్చులు చాలతక్కువ. నడుపువేగములు మిక్కిలి అనుకూలములు, నడుపుట సులభము.
చిక్కులేని యంత్రనిర్మాణము. జర్మను యింజను. కావున వ్యవసాయదారులు వీటనే వాడవలెను.

మరియు తక్కువఖర్చుతో ఎక్కువలాభమును పొందవలెనన్న
లారీ - బస్సులకు పెర్కిన్సు డీజలు ఇంజన్లను వాడవలెను

We Specialise in:

Major & Minor Overhauls of Jeeps & Cars of all makes, and Marfak Lubrication Maintenance Servicing

We always Stock:

Genuine Plymouth, Fiat & Perkins Spare Parts

డి. యస్. ఆటోమొబైల్సు

ఫార్గో ట్రక్కులు, ఫియట్ కార్ల డీలర్సు
నెల్లూరు.

ఆంధ్ర రైతాంగానికి ఆంధ్ర బోన్‌మిల్ వారి

ఉగాది శుభాకాంక్షలు

మానాగలి  మార్కు

ప్యాడీ మిక్చరు

చిల్లీ మిక్చరు

ఎముకల పొడి

ఎముకల జవ

★ ★

ఆంధ్రా బోన్ మిల్ కంపెనీ

★

వాడి అధికపంట పండించండి

మా వద్ద

సూపర్ ఫాస్ఫేటు - అన్నిపైర్లకు ముదత

చీడ పురుగుల మందులు అమ్మబడును.

ఏజంట్లు:

నెల్లూరు హోల్‌సేల్

కోఆపరేటివ్ స్టోర్సు

వారి అనుబంధ సహకార

సంస్థలు

ఆంధ్ర బోన్‌మిల్ కంపెనీ

ఫ్యాక్టరీ: కొదవలూరు

ఆఫీసు: నవాబుపేట, నెల్లూరు.

ఫోన్: 67.

మాతృదేవోభవ!

* * * * * *

భారతీయ సంస్కృతి స్త్రీ మాతృస్వరూపిణియేగాక మోక్షసాధక మూలమని - పూజనీయమని - నొక్కి ఘోషించుచున్నది.

ఇట్లు ప్రపంచమునందలి యే దేశమునందును లభ్యమైన గౌరవము స్త్రీకి ఈ దేశమునందు లభించుచున్నది.

ఈ భారతదేశం అహల్య, అనసూయ, సీత, సావిత్రి, దమయంతి ద్రౌపది, గాంధారి మున్నగు పతివ్రతలకును; గార్గి, మైత్రేయిమున్నగు వేదాంత శాస్త్రకోవిదులకును, పద్మిని, జిజియాబాయి, అహల్యాబాయి, ఝాన్సిలక్ష్మిబాయి మున్నగు వీరవనితలకును; అవ్వయ్యాబ్, మీరాబాయి, మున్నగు భక్తాగ్రగణ్యులకును పుట్టినిల్లు.

నారి విద్యాస్వరూపిణియగు సరస్వతి;

శ్రీదేవియగు మహాలక్ష్మి

సత్యస్వరూపిణియగు సతి,

సృష్టి వనితామతల్లి పరమపూజనీయ

★ వీటా - అశోక ★

స్త్రీలపాలిటి వరప్రసాదిని

ఋతుదోషముల హరించి - మంచి జీర్ణశక్తి - రక్తవృద్ధి - బలోత్సాహ ముల గలుగజేయును. గర్భిణీ స్త్రీలకు గొప్ప టానిక్కు.

6 బౌన్సుల సీసా రూ. 2—8 —0

శ్రీ సింహపురి ఫార్మక్యూటికల్సు - నెల్లూరు

మొదటి ఉగాదికి మా అభివందనముల

నందుకొండి — తర్వాత

* * * *

బిన్ని - బొంబే - షార్క్‌స్కిన్ - ట్వీడ్

మొదలగు రకములలో బహురుచిరమంటే చౌకగా మీరు అర్థరు యిచ్చిన ప్రకారము ఎలాటి ఫేషన్‌లోనైనా మీకు తెలిపిన తేదీకి కావలసిన దుస్తులు తయారుచేసి యివ్వగలమని గర్వముతో చెప్పుచున్నందుకు మన్నింపవలెను.

మావద్ద అన్నిరకముల రెడిమేడ్ దుస్తులు సరసమైన ధరలకు దొరకును.

* * * * * *

సిటీ డ్రెస్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ,

ట్రంకురోడ్డు — నెల్లూరు.

రామా ఎలెక్ట్రికల్ వర్క్సు

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

★

ఎలెక్ట్రికల్ వైరింగుపనిలో ఎక్కువ నిపుణులు.

విద్యుద్దీప అలంకరణలో ప్రఖ్యాతిచెందినవారు.

జమీన్ రైతు

సంపుటి 29	హేవిళంబి చైత్ర శుద్ధ పాడ్యమి సోమవారం 1-4-1957	సంచిక 13

హేవిళంబి ఉగాది

కాలగమనంలో మరొక సంవత్సరం గతించిపోయింది. దుర్ముఖి దాటుకొని, హేవిళంబి ప్రవేశించింది. సాంస్కృతిక విశిష్టతలలో ఉగాది నవ్యాధ్యాయంతో ప్రారంభమౌతుంది. నవ్యలక్ష్మీప్రసన్నంతో, క్రొత్త వస్తువులతో, నూత్న వస్త్రాలతో ఆనంద ప్రాయకమైన, శుభప్రదమైన పండుగ ఉగాది. ప్రతి జాతికి సంవత్సరాది అతి ప్రధానమైన పర్వదినం. గతానుభవాలను ఒక్కసారి తలపునకు దెచ్చుకొని, వాటినుండి నేర్చుకోదగిన అంశాలంటే స్మరించుకొని, భవిష్యత్తుపట్ల ఆశతో ముందుకు సాగవలసిన తరుణం యిది.

దుర్ముఖిలో కొన్ని సమస్యలు కలవర పెట్టినవి. సూయజ్ సమస్యతో ప్రపంచం యుద్ధోన్ముఖమైనదా అనేంతటి ఆందోళనాకరమైన వాతావరణాన్ని కల్గించింది. కాని శాంతినికోరే దేశాల కృషితో, అమెరికా తోడ్పాటుతో మిత్రరాజ్య సమితి ఈజిప్టు యుద్ధాన్ని ఆ పొలిమేరలు దాటకుండా నివారించగలిగింది. అగ్రరాజ్యాలుగా చెలామణి అయ్యే బ్రిటన్ ఫ్రాన్సులు, అడుగున పడ్డాయి. సామ్రాజ్యవాదుల దినాల్లు:ఏనాడో గతించాయని యీ సంఘటన రుజువుచేసింది. శాంతిని కోరేదేశాల్లు, ప్రజలు అధికమౌతున్నారని, వారి పలుకుబడి పెరుగుతున్నదని గూడా ఈజిప్టు యుద్ధం తెలియజేస్తుంది. అమెరికా, రష్యాలు శాంతికి కృషిచేస్తే ప్రపంచానికి యుద్ధ ప్రమాదం లేదనే నగ్నసత్యం గూడా ఈజిప్టు యుద్ధంనుండి బయటబడింది. ... కొన్ని కొంత దిగ్భ్రమగొల్పినా, విపాతానికి దారితీయకుండా సమసిపోవడమే అంతో ... దుర్ముఖిలో, ఒక విశేషంగా చెప్పుకోవలసి వుంటుంది. దుర్ముఖిలో ... పరిష్కారమైన క్లిష్టసమస్యలు, హేవిళంబిలో ... పరిష్కారమై, ప్రపంచ శాంతికి సుస్థిర ... నాదులు పడాలని ఆశిస్తాము.

మన దేశం విషయంచూస్తే అనేకమైన ముఖ్య మార్పులుజరిగాయి; ఎన్నో క్లిష్ట సమస్యలు ఎదుర్కొనవలసి వచ్చింది. ... అత్యంత ముఖ్యమైనది, భారతప్రభుత్వాన్ని, ప్రజను ఆందోళన పరచింది కాశ్మీరు సమస్య. నిష్పక్షపాతంగావున్న ఈజిప్టుపై జరిగిన దురాక్రమణను నిరసించిన కారణంగా బ్రిటన్ ఫ్రాన్సులు పగబూని, పాకిస్తానును ప్రోత్సహించి మిత్రరాజ్యసమితిలో కాశ్మీరు సమస్యను తిరుగా చర్చకుదెచ్చి, ... యిండియాకు తీరని ద్రోహం చేయ తలపెట్టినా, అమెరికాలాంటి దేశాలుగూడా దీనికి ... హాదమిచ్చినవి. ఏ కూటమిలో చేరకుండా తటస్థంగావుండి విశ్వశాంతికి కృషిచేయు దేశాలు ఎటాంటి క్లిష్టసమస్యలను ఎదుర్కొనవలసివచ్చినా, ఎంత ఒత్తిడికి గురికావలసి వచ్చినా ... విడదవుతున్నది. రష్యా ... పాశ్చాత్యరాజ్యాల ఆశయం ... నెరవేరకపోయినా, ముమ్మందైనా ... ఇండియా ... మొక్కవోని

ధైర్యంతో ఏకాకిగానైనాసరే, యదార్థాన్ని లోకానికి చాటి, న్యాయాన్ని ధర్మాన్ని కోరి నిలబడింది. కాశ్మీరుపై ఇండియాకున్న న్యాయమైన హక్కును త్రోసిపుచ్చడం ఎవ్వరితరమూకాదని ప్రధాని నెహ్రూ ప్రకటించడం సముచితంగావుంది. భద్రతాసమితి సభ్యుల కాశ్మీరు సమస్యా పరిశీలనకు ప్రస్తుతం ఢిల్లీలోవున్న జారింగ్, యిండియా న్యాయమైన హక్కును గుర్తించగలరని విశ్వసిస్తాము.

ఈ సంవత్సర కాలంలోనే దేశం భాషా ప్రయుక్తంగా పునర్విభజింపబడింది. ఒక్క బొంబయిమాత్రం ద్విభాషా రాష్ట్రంగా పూర్వపద్ధతికి వ్యుత్పత్తిదిహ్నంగా నన్నట్టుగా నిలిచియున్నది. ఈ భాషారాష్ట్ర విభజనలో ప్రభుత్వం ఎన్నోసమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఎంతోమంది అసంతృప్తులయ్యారు, ఎంతోమంది ఆందోళనచెందారు, ఎంతోమంది తిరుగుబాటు చేశారు, ఎంతో అరాజకం లేవదీశారు. కాని భారత ప్రభుత్వం ఎంతో సహనంతో వీటన్నిటిని సమర్థనీయంగా ఎదుర్కొని, పరిష్కారాలు చేసింది. అన్నిరాష్ట్రాలు భాషాప్రయుక్తంగా విభజింపబడగా, ఒక్క బొంబయిని మాత్రం ఆ విధంగా వుంచడం ఎవ్వరూ సమర్థించలేకున్నారు. క్రమశిక్షణకులోబడి, నెహ్రూ పండితుని యందుండు గౌరవాతిశయంవల్ల కాంగ్రెస్ వాదులు ద్విభాషా బొంబయి నిర్ణయాన్ని ఎదిరించలేక పోయినా, వారి హృదయాలు బాధపడిపోయినవి. వారిప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు. ప్రతి పక్షాలకు స్థానం ... ఇప్పుడైనా ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా ఆలోచించి, వర్తింపి, బొంబయిని భాషారాష్ట్రంగా విభజించే ప్రయత్నానికి పూనుకోవడం యుక్తంగా, అవసరంగా వుంటుందని మా అభిప్రాయం.

ఈ దుర్ముఖిలోనే దేశం రెండవ పర్యాయం సాధారణ ఎన్నికలలో పాల్గొన్నది. ఎక్కడ ఎలాంటి దుస్సంఘటన లేకుండా, యింతపెద్ద ఎన్నికలను వయోజన ఓటింగు పద్ధతిలో నిర్వహించి, ప్రజాస్వామ్యానికి భారత ప్రజలు తగినవారని నిరూపించుకున్నారు. కాని ఫలితాలను గమనిస్తే కాంగ్రెస్ సంస్థ తనబలాన్ని కొంత కోల్పోయింది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలలో తన ప్రభుత్వాలుండగా యిక ఏ 12,13 డింటిలో మాత్రమే వుండబోతున్నవి. ప్రప్రథమంగా ఒక రాష్ట్రములో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడబోతున్నది. ఇది శుభ సూచకంగాదు. ప్రజలు కమ్యూనిజమును వరించి ఓటు చేయలేదని, స్థానికంగావుండు రాజకీయాలవల్ల ఆ పరిస్థితి కలిగిందని ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయం సముచితంగానే వున్నది. కాంగ్రెస్‌లోని ముఠా రాజకీయాలు దీనికి కారణంగా వుంటాయి. ప్రతి రాష్ట్రంలో ఇదే పరిస్థితివున్నది. కాంగ్రెస్ అగ్రనాయకులు ఇకనాటినుండి కాంగ్రెస్‌ను పునీతము, శక్తి సంపన్నమూచేసే కార్యక్రమాని కుపక్రమించ వలసివున్నది. లేనియెడల కాంగ్రెస్ బలహీనత దేశ అనర్థతకు దారితీయగలదు.

వీటన్నిటికిమించి దుర్ముఖిలో ప్రథమ పంచవర్ష ప్రణాళిక విజయవంతంగా ముగిసి, ద్వితీయ ప్రణాళిక ఆశాజనకంగా ప్రారంభమైంది. ఈ ప్రణాళికల విజయంమీదే ప్రజల సౌభాగ్యం ఆధారపడియున్నది. కాబట్టి, అందరూ తమ శక్త్యనుసారం ప్రభుత్వకృషికి తోడ్పడ వలసియున్నది.

ఇక ఆంధ్రులకు దుర్ముఖి అత్యంత శుభప్రదమైనదనే చెప్పవలసివుంటుంది. జయలో ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రంవస్తే, దుర్ముఖి మూడుకోట్ల ఆంధ్రులను ఏకంచేసింది. శతాబ్దాల తరబడి చెల్లాచెదరుగావున్న తెలుగులు ఐక్యంగావడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగినది.

తెలుగువారందరు ఏకమయ్యారనే సంతోషం, ఆంధ్ర నాయకుల అనైక్యతలో మునుగుక పడిపోతున్నది. ఆంధ్ర కాంగ్రెస్‌లోని నాయకుల అనైక్యతవల్ల కమ్యూనిస్టుల పలుకుబడి హెచ్చింది. ఈ పరిణామాన్ని గమనించిన నాయకులు తిరుగా ఏకమై, కమ్యూనిస్టులను దెబ్బతీశారు. మొన్న జరిగిన ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌కు అఖండ విజయం చేకూరింది. కాని కాంగ్రెసు నాయకులలోని మునుపటి అనైక్యతే తిరుగా తలెత్తలు చేస్తున్నది. గత అక్టోబరులో జరిగిన నాయకత్వ ఎన్నికలలో యిది విజృంభించింది. ఆనాటినుండి నేటివరకు అది అట్లనే కొనసాగుతూ, రేపు గూడా తిరుగా తలెత్తబోతున్నది.

కేరళలో కమ్యూనిస్టులు పలుకుబడి సంపాదించి, ప్రభుత్వాన్నేర్పాటు చేయబోతున్నారు. దాని పరిణామాలు దక్షిణ రాష్ట్రాలమీద ఎక్కువగా వుండగలదు. అందులో ముఖ్యంగా కమ్యూనిస్టు అంటువ్యాధి లక్షణాలుగల ఆంధ్రలో, తాత్కాలికంగా అణగియుండినా, కేరళ వాతావరణంలో తిరుగా ప్రకోపించే ప్రమాదం ఎక్కువగా వున్నది. దానికి మార్గం కనీసం రేపు నాయకత్వ ఎన్నిక పోటీలు లేకుండా ఏకగ్రీవంగా జరిగిపోవలసి వుంటుంది.

శ్రీ సంజీవరెడ్డిగారు, వారి అనుచరులు నాయకత్వానికి పోటీవుండకూడదని, నిష్పోటీగా జరగాలని ప్రకటిస్తారు. కాని ఏకగ్రీవ ఎన్నికకు తగిన వాతావరణాన్ని వీరు కల్గించారా? గత పర్యాయం నాయకుని ఎన్నిక తర్వాత సంజీవరెడ్డిగారు ఎదుటివర్గం వారినిగూడా తనమంత్రివర్గంలోకిఆహ్వానించి, వారిని చేర్చుకొనివుంటే, యీనాడు పోటీ ప్రశ్నే వుదయించి వుండదు. కాని సంజీవరెడ్డిగారు అది చేయకపోయి, తన వ్యతిరేకులలో చీలికలు తెచ్చుటకు ప్రయత్నించి, వారిని రెచ్చగొట్టి, మరింతదూరం చేసుకొన్నారు. అందరి భయాశాలన్ని ఆకర్షించే నాయకుడు, నాయకత్వానికి పోటీవుండకూడదని హితోపదేశంచేసే నాయకుడు, యింత మూర్ఖత్వంతో వ్యవహరించడం ఎంత బలుగా వుందో యోచించండి.

—తరువ 24వ పేజీలో

'కేరళలో కమ్యూనిస్టుల బలాధిక్యత కాంగ్రెసుకొక సవాలు'

—శ్రీ బెజవాడ గోపాలరెడ్డి



'జమీన్ రైతు' ఉగాదిసంచికకు ఆంధ్ర హోంశాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యీ దిగువ సందేశం పంపారు.

"కాలం శరవేగానసాగిపోతున్నది మనం చైతన్యవంతమైన కాలంలో నివసిస్తున్నాము. దేశం పురోగమిస్తున్నది. రాజకీయ, ఆర్థికరంగాలలో మార్పు పరిణామాలు కలుగుతున్నాయి. కేరళలో కమ్యూనిస్టులు అత్యధికసంఖ్యగల ఏకైక పార్టీగా రావడం మన రాజకీయాకాశంలో కలుగబోవు పరిణామాలకు సూచనని చెప్పవలసి వుంటుంది. ముమ్ముందు దీని పరిణామాలెలా వుండగలవో నేనూహించలేకున్నాను. కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ఒకఘనవిజయమైనా, కాంగ్రెస్‌కు అదొక సవాలు. కాంగ్రెసు యిక ముందు మాటలతోగాకుండా, క్రియారూపంలో ఎక్కువకృషిజేసి ప్రజాభిమానాన్ని చూరగొనవలసి వున్నది. భవిష్యత్తులోగూడా 'జమీన్‌రైతు' ప్రముఖపాత్ర వహించగలదనే నేను ఆశిస్తున్నాను.

"వారపత్రికా ప్రపంచంలో'జమీన్‌రైతు' వినూతనాధ్యాయాన్ని సృష్టించింది. పల్లెప్రజల సేవను యిక ముందుగూడా కొనసాగిస్తూ, వారిని సక్రమ పథాలో నడిపించుగాక"

"'జమీన్‌రైతు' దిన దినాభివృద్ధి చెందాలని నా ఆకాంక్ష"

భారతజాతీయ పంచాంగము : దానివిశిష్టత

ఈ పంచాంగ సంస్కరణము అభ్యుదయకర మైన మార్పేగాని, విమర్శనీయంగాదు

శ్రీ మొగుల్లూరు శివయ్య
బి. ఏ. బి. యల్.

భారత ప్రభుత్వము 1957 సంవత్సరం మార్చినెల తే 22 ది నుండి కొత్త పంచాంగము ప్రవేశపెట్టినది. ఆ రోజు శాలివాహన శకము 1879 సంవత్సర మొదటి మాసము ప్రథమ తిథిగా పరిగణింపబడినది. స్వాతంత్ర్యము సిద్ధించిన వెనుక భారత ప్రభుత్వము సాంఘిక రాజకీయ లౌకిక వ్యాపారములలో వ్యవహారోపయోగియగు శాస్త్రీయమగు పంచాంగమును తయారు చేయుటకుగాను మేఘనాథసాహా గారి అధ్యక్షత 1952 సంవత్సరములో నొక సంఘమును నియమించినది. ఆ కమిటీవారు వేదాంగ జ్యోతిషము లగాయతు నేటివరకునుగల ప్రాచ్య పాశ్చాత్య సిద్ధాంతములను కూలంకషముగ చర్చించి దేశమునందుగల విభిన్న శకములలో శాలివాహనశకమును గ్రహించి, వసంత సంపాతమునుండి వత్సర ప్రారంభమును గుర్తించి, చైత్రాదిమాస నామములతో వత్సర ప్రారంభము మార్చి నెల తే 22 దిన గణించవలసినట్లు 1955 సంవత్సరములో తమ నివేదికను ప్రభుత్వమునకందజేసిరి. ప్రభుత్వము ఆ నివేదికను ఆమోదించినది. తత్ఫలితముగా కొత్త పంచాంగం మార్చి నెల తే 22 దిన అమలులోనికి వచ్చినది.

పంచాంగ సంస్కరణ సంఘము వారిచేత మార్చినెల తే 22 ది. సంవత్సర ప్రారంభముగా పరిగణించబడుటచేత సాయన సౌరమానము గ్రహింపబడినదని చెప్పవచ్చును. 1957 సంవత్సరం మార్చి నెల తే 22 దిన అయనాంశము. 23°-15-50 మాసములకు చైత్ర వైశాఖాది నామములనిచ్చుటచేత చాంద్రమాన మాసములను గ్రహించినట్లు కనబడుచున్నది. చాంద్రమాన మాసములు సార్థక నామములు కలిగియుండెడివి. ఎట్లన పూర్ణిమాస్యనాడు చంద్రుండేనక్షత్రమున సంచరించుచుండునో ఆ నక్షత్రమునుబట్టి ఆ మాసమునకు పేరుండెడిది. చైత్రమాస పూర్ణిమ చిత్రానక్షత్రము గలవాడున్నూ, వైశాఖ పూర్ణిమ విశాఖ నక్షత్రము నాడున్నూ, కార్తీక పూర్ణిమ కృత్తికా నక్షత్రమున చంద్రుడు సంచరించునాడున్నూ, మాఘపూర్ణిమ మఘానక్షత్రయుక్త చంద్రుడుండునప్పుడున్నూ, ప్రతి చాంద్రమాసమున్నూ అన్వర్థ నామము కలిగియుండినది. కాని యిపుడు కొత్త పంచాంగము ప్రకారం పూర్ణిమ మాసమున కనుగుణ్యమైన నక్షత్రములలో చంద్రుడుండునపుడు వచ్చునని చెప్పటకు వీలులేదు. కాబట్టి చైత్రమాసములో మొదటి దినము రెండవ విధమని లెక్కచూచుకోవలసియేయున్నది. అటులనే మార్చి 22వ తేది ప్రథమ తిథిగా లెక్కించినను 15వ దినమున పూర్ణిమ కాజాలదు. కాబట్టి చాంద్రమానమును మాసములకు పెట్టిన పేరులు మినహా కొత్త పంచాగమనసరించుట లేదనుట సంవిదితము.

పంచాంగ సంస్కరణ సంఘమువారు వాస్తవిక దృష్టితో సాయనపద్ధతి ననుసరించి వత్సర ప్రారంభము నిర్ణయించుట సముచితముగానున్నది. సకల పాశ్చాత్య రాజ్యములలోను సాయనపద్ధతి ననుసరించుచుండగా ఒక్క భారతదేశమున నిరయన పద్ధతి నవలంభించుట సమంజసముగాదు, శాస్త్రీయమును కాదు. కాబట్టి ఫలితమేషాదికిని నిరయణమేషాదికిని గల అంతరమునుగుర్తించి మేషమాన ప్రారంభము సంవత్సర ప్రారంభము మార్చి నెల 22 తేదిగా నిర్ణయింపబడినది. అది శాస్త్రీయమయిన నిర్ణయమని చెప్పవచ్చును. ఫలితమేషాదికిని నిరయణమేషాదికినిగల అంతరమే వత్సరాది మార్చినెల 22 తేదిగా నిర్ణయించుటకు హేతువైనది.

కొత్త పంచాంగమునందు శాలివాహన శకము గ్రహింపబడుటయెంతయు ముదావహము. సిద్ధాంత జ్యోతిషశాలలు లగాయతు ప్రముఖ జ్యోతిశ్శాస్త్ర గ్రంథములందు శాలివాహన శకమే గ్రహింపబడియుండుటచేతను, శాలివాహనశక ప్రారంభము, ఖగోళశాస్త్ర ప్రాముఖ్యము కలిగియుండుటచేతను పంచాంగ సంస్కరణ సంఘమువారు శాలివాహనశకమును గ్రహించిరి. వేదాంగ జ్యోతిష పద్ధతి అంతరించి సిద్ధాంత జ్యోతిషము అమలులోనికి వచ్చినప్పటినుండియు శాలివాహన శకమే జ్యోతిష గ్రంథములలోను వాడబడియున్నది. ఎన్నియో శకములననుసరించు మన దేశములో భారతదేశమున కంతటికిని ఒకే శకమనుసరించుటెంతయైన అవసరము. శాలివాహన శకమును గ్రహించుటెంతయు ముదావహమని చెప్పవచ్చును.

ఇప్పుడు ప్రభుత్వము అమలులోనికి తెచ్చిన జాతీయ పంచాంగము (కేలండరు) లౌకిక వ్యవహారిక, రాజకీయ విషయములకేగాని మత సంబంధమైన విషయములకు కాదు. శ్రౌత కర్మలకున్నూ, మహూర్తములకున్నూ, మత సంబంధమైన ఇతర వ్యవహారములకున్నూ, ప్రభుత్వమువారు ధర్మశాస్త్ర సమ్మతమైన, పంచాంగము ఏర్పాటు చేయునందున్నూ మత సంబంధ విషయములకు స్థానిక పంచాంగముల ననుసరించవలసి యుండును. కాబట్టి యీజాతీయ పంచాంగము (క్యాలండరు) ను, మత సంబంధమైన దృష్టితో విమర్శించుట న్యాయము కాదు. పంచాంగ సంస్కరణ సంఘమువారు, మతధర్మ కర్మలకు సైతము శాస్త్రీయమయిన పంచాంగమును ప్రవర్తింపజేయగలరని ఆశించుచున్నాము.

స్వాతంత్ర్య సిద్ధించిన భారత దేశము దినదినాభివృద్ధి గాంచుచున్నది. భారతదేశమున కంతయు ఒకేజాతీయభావ; భారతదేశమునకు దశాంశపద్ధతి నాణ్యములు; భారతదేశమునకంతయు ఒకేపంచాంగము ఇవన్నియు భారతదేశము పురోగమించు చున్నందుకు నిదర్శనములు. జాతినంతటిని ఒకే పద్ధతి మీద నడిపించగల ముఖ్యసూత్రములలోనివిట్టివి ప్రధానమైనవి. కాబట్టి పంచాంగ సంస్కరణము అభ్యుదయకరమైన మార్పేగాని, విమర్శనీయమైనది కాదని నా అభిప్రాయము.

Our Good Wishes
for a Happy
&
Prosperous—

NEW - YEAR

M. Loganadhum
&
Son

Established 1929.

Chemists & Druggists
NELLORE.

హేమలంబ ఫలితములు

కాశ్మీరు యుద్ధ అలజడేగాని యుద్ధభయముండదు

శు బు చ ర ల	కే	కు	
	శ్రీ జగల్లగ్న కుండలి		
			ల
	(వ) శ	రా	గు (వ)

దేశ పరిస్థితులు

జగల్లగ్న కుండలి ననుసరించి యీ హేమలంబ సంవత్సరమునకు రాజ్యాధిపతి శుక్రుడు లగ్నాష్టమ భావమునందును, భాగ్యాధిపతి రాజ్య భావమునను వుండుటవలన దేశక్షేమము కలుగుచున్నను యీతి బాధలు కూడా కలుగును. ఇతర దేశ వ్యాపారమున కొలది నష్టములుకూడా సంభవించును.

ప్రాచీశక జగల్లగ్నములను తృతీయాధిపతి శుక్రుడు జగల్లగ్నమునకు అష్టమమును, కౌశిక లగ్నము నందుండుటవలన ప్రజలు సుఖారోగ్య భాగ్యము లనుభవించుచు పరిపాలకులు పరాక్రమ వంతులై అప్పుడప్పుడు సీమకార్యాసక్తులై యుందురు.

లగ్న రాజ్య కోణాధిపతులకు యోగముండుటవలన నూతన ద్రవ్యోత్పత్తియు, భాగ్యసమృద్ధియు, సస్యపశువృద్ధియు బాగుగానుండును. కొన్ని ప్రదేశముల క్షామచ్ఛాయ లేర్పడును. కొన్ని ప్రదేశముల నదీ ప్రకోపములు కలుగును. రోగబాధలెక్కువగా వుండును. గురు శుక్ర బలముల పురస్కరించుకొని చక్కని పంట పశువృద్ధి వస్తు ధన ధాన్య సమృద్ధివలన క్షామభయము తగ్గును. స్వపర దేశములయందు వ్యాపార ప్రతిబంధకములు

—తరువాయి 24 పేజీలో

మా ఖాతాదారు లందరికి నూతన సంవత్సర
అభినందనలు
★
మీకే పుస్తకములు కావలసినను
తెలుగు, ఇంగ్లీషు మొదలగు అన్నిభాషలలోను
మా వద్ద సరసమైన ధరలకు లభించును.
అన్ని విధములైన స్టేషనరీ సామానులు
గూడా లభించును.

వెంకట్రామ & కో.,
పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్ : : నెల్లూరు

బెజవాడ పట్టాభిరామరెడ్డి రసికత్వము
రాయప్రోలు కవిత్వము

ఆంధ్రీభోజుడని, అభినవకృష్ణరాయలని, వెల్లూరుమండలంలో నేగాదు, ఆంధ్రదేశాని కంతకునూడ మకుటాయమానంగా విరాజిల్లి నాడు ఆనాడు బెజవాడ పట్టాభిరామరెడ్డి గారు. ఆ:గా మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారి తండ్రిగారన్నమాట. ఆయనకవులను, పండితులను, విద్యాధికులను, చివరకు శ్రావ్యంగా నదివే హారాణీకులను, వారు పీరుసేల విద్వాగంగంలో అందరిని ఆదరించిన దాత. లేమి అనే శబ్దం ఆయన నిఘంటువులో లేనేలేదు. ప్రతిరోజు ఆయన ఆస్థానం భోజని మరపించునది గా వుండేది.



స్వర్గీయ బెజవాడ పట్టాభిరామరెడ్డి.

ఎప్పుడూ పారస్వత గోష్ఠి జరుగుతుండేది ఆయన ఆస్థానంలో. ఆయన అన్ని రంగాల్లో చొరవగల్గి ప్రతిభావంతంగా ప్రకాశించిన సర్వాంకష ప్రజ్ఞాన్వితుడు. ఆయన తన 47 వ ఏట 1916 లో స్వర్గస్థులు కావడం ఆంధ్రుల దురదృష్టం. ప్రతికేయుండిన ఆ సంవత్సరం ఆంధ్ర మహాసభాధ్యక్షులు కావలసినవారు. అనాటికే వారికి రాజకీయరంగంలో ప్రవేశం వుండెడిది. ఈనాడు వారున్నయెడల ఆంధ్రి జేశానికి ఒక నాయకమణిగా విరాజిల్లెడు వారు. శ్రీ గోపాలరెడ్డిగారు యీనాడు యనుభవించే రాజకీయ కీర్తిచంద్రికలు ఆ మహానుభావుని విశాల హృదయాకాశాన్నుండి ప్రతిబింబించినవే. వారినిగు ర్చి వ్రాయవలెనంటే అది పెద్ద వుద్గ్రంథమగును. కావున ప్రస్తుతానికి వదిలేస్తాము.

శ్రీ పట్టాభిరామరెడ్డిగారి విద్వద్గోష్ఠి వెన్నెల దట్టంగాగాస్తున్న ఆ రాత్రుల్లో మన రాయప్రోలు సుబ్బారావుగారి మేనమామ విద్వత్కవులు, అవధానులు, పండితులు బ్ర. శ్రీ అన్వారి సుబ్రహ్మణ్య శాస్త్రులవారితో రాయప్రోలు గూడ అవధానానికి శ్రీకారం చుట్టేవారట. ఆ సందర్భంలో కావలి, వెల్లూరులలో అవధానం సాగించుకొని, లుద్ధిరెడ్డి పాళెంలో శ్రీ పట్టాభిరామరెడ్డి గారిని దర్శించినట్లును, అందు శాస్త్రిగారు సంస్కృతాంధ్రాలను, తెనుగులోను అశువులో ఆశీర్వదించినట్లును, తదుపరి రాయప్రోలు సుబ్బారావుగారు యీక్రింది పద్యాలు చదివినట్లు తెలుస్తున్నది.

విజయాయు ర్వైభవముల
సజస్ర మలరించెదరమృతాంధసులెల్లన్
బెజవాడ కుల సరో వా
రిజమగు పట్టాభిరామరెడ్డివతంసా.

పరమేష్ఠిం బొరఁబెట్టి యేలె నిట వా
గ్వామాక్షి తిక్కన్న ధీ
పర చూడామణి; భారతీ భగవతీ
భద్రాభయక్షీర సా
గర మాధుర్య తరంగ భంగ పరిమ
గ్నస్వాంత లీలావిధు
వర రెడ్డింద్ర సభా శుభాంక నుఖ సం
పత్పాదు శ్రీనాథుఁడన్
నెరజాణల్ గికురించిరంట మును వి
న్నెల్లూరి బాజాఱులన్.

తదుపాంతంబిది. బుచ్చిరెడ్డినగరా
స్థానంబు- ఇందిందిరా
భ్యుదయశ్రీ మస్కృతావలోకన మరం
దోపాత్త సంపన్నులై
మృదులాంధ్రోక్తిమయప్రపంచ కవితో
న్మీల న్మహానంద సం
విదులై రెడ్డికులీనులుందురనుచున్
వింటిన్ సముత్కంఠతోన్.

నినుదర్శించి మదీయ వాగ్రచన వే
ఱొంధ కాదంబినీ
తనురేఖా చపలాకలాపరుచి సాం
దర్యప్రసాద ప్రసా
ధనలన్ గానుక లీయవచ్చితిని; వి
ద్వన్మంజరీ లాల నా
వన రోలంబ హృదుండ, వేమి పలుకన్
బట్టాభిరామాగ్రణీ!

కొపరంపుం గవిచంద్రు లాశుకవితా
గోష్ఠిన్ నినుం దన్పఁ, జొ
క్కపుఁ బంగారపు గంటలిచ్చితని మ్రో
గన్ వింటి, సౌందర్య యో
గపుటి బంధముగాదె కావ్య, మటు శృం
గారాది నానారస
వ్యపదేశంబున సాధ్యమైనిలుచు బ్ర
హ్మానందమే యీ పరో
క్ష పరిస్ఫోటమె వాగ్విధాతలకు ల
క్ష్యంబయ్యె, నట్లుండఁగా,
గపురంపుం దునుకల్ దెమంగు, లవి వే
గప్రక్రియాధీరసీ
విపరీతానిల ధాటిలోఁజెదరినన్
విధ్వంసమైపోవె? త
ద్విపులామోదమునిత్తురే గసికులి
ద్వినాసవైచిత్రికిన్.

రాజా మెడికల్ స్టోర్స్

ఇంగ్లీషు ఆయుర్వేద మందులన్నీ

వైద్య పరికరములున్నీ

చవకగా విక్రయింపబడును.

బ్రాంచి రోడ్ గుంటూరు } శివరాజశేఖర్
విజయవాడ. } ప్రొప్రైటర్.

కృష్ణవేణి

****

శ్రీ ఉండేల మాలకొండారెడ్డి

ఎంత సుమధుర గాత్రివే కృష్ణవేణి! ని
వెవరికొఱకై పరుగులిడెదవే వనీయాని?
నీవు నిలిచినతావు నేలపై స్వర్గమే
నీవు తాకినదెల్ల నిత్య శీతలమౌను.
తెలుఁగుజీవులు నీకు స్వాగతంబిత్తురే
పల్లెపడుచులు పసుపు పారణి యిడుదురే
కడలిరాయని లేపు కలిసికొందువుగాని
అతిథివై మాయింట ఆగవేయీపూట.

హొరుసు మ్రోతలెత్తుచు మహోన్నత శైలశిలాతలమ్ములక్ జారి, ధరిత్రిపైదుమికి, నానెపువన్నెలు చిన్నెలద్ది, శృం
గార వనాంతరమ్ముల ఖగప్రతతుల్ శ్రుతిగల్పిపాడ, నా
య్యారముతోఁ జనించెద, వయారి! సృజింతువు రమ్యదృశ్యముల్.

నాగార్జునాచార్య నవనీత హృదినుండి
జాలిన మతధర్మ సారమదువు,
కాకతీయ నృపాల ఖడ్గధారాహత
పరిపంథి భామిని బాష్పజలము,
రాయల అంతఃపురస్త్రీల జలకంపు
బన్నీటిజల్లుల పరిమళమ్ము,
పలనాటిబాలుని పచ్చల పిడిబాకు
గుచ్చి, చిమ్మిన వేడి గుండెనెత్తు,
అన్ని నీలోన జీర్ణమై చన్నకథలు
నీ తరంగాలలోన విన్పింపసాగె
ఏమెఱుగనట్లు పయనింతు వేటికమ్మ!
కృష్ణవేణమ్మ! మనవి యాలింపుమమ్మ!

నాగార్జున సాగరమై
అగుము పలనాట, హరజటాటవిలోన
భాగీరథివలె; మెఱుపుం
దిగెలు నృష్టింపు, మవని దిగ్గెడువేళ.

చంచలమైన నీమదికి స్థాయిఘటించి, త్రిలింగభూమి నా
ల్గించులకుఁ వినీల విమలాంబురుహుల్ ప్రవహింపఁజేయ య
త్నించిరి, కర్మసేన కదలించిరి నవ్యభగీరథుల్; ప్రశాం
తించి, యనుగ్రహింపఁగదె తెల్గులకుఁ జిరభాగ్యదీపికన్.

కండలు కందిపోవ, యువకార్మికవీరులు మండుటెండలో
గొండలు పిండిగొట్టి సమకూర్చురునీకు నివాసముఁ గళా
ఖండము; నాంగ్లదాస్య పరికల్పిత దీర్ఘబుభుక్షదీర్ణఁగాఁ
బండుగసేయవే సుతులపాలిటి తెల్లటి అన్నపూర్ణవై.

నీలో స్వచ్ఛతమ ప్రశాంతజలముల్ నిద్దంపుఁ ద్దమ్ములై
నీలాకాశపుఁ జంద్ర తారకలతో నేస్తమ్ము పాటింపఁగా
నాలోరేగిన భావముల్ హృదయ వీణాతంత్రులఁ మీటి, రా
గాలాపమ్మునఁబాడె, భారత భవిష్యద్భాగ్య సందేశముల్.

వేసంగినిప్పలవేఁగు పల్వాటికి
శైత్యోపచారమ్ము సంతరించి,
పొద్దోల్పుల కళాప్రసవముల్ విచ్చిన
క్షేత్రమ్ములకుఁ బ్రునర్జీవమొసఁగి,
రాయలేలిన పూర్వ రత్నాలసీమకు
విత్తుల్లకారాశి విస్తరించి,
తేజోనిధానమౌ తెలఁగాణపాలమున
సస్యలక్ష్మికి స్థిరాశ్రయముగూర్చి

తెనుఁగు మాగాణమెల్ల నంధనముసేయు
కీర్తి నీకొక్కతెకుదక్కె కృష్ణవేణి!
నీవిలాసమ్ము కావ్యలక్ష్మివిహార
భూమరమ్మంచు విశ్వసంభావ్యమయ్యె.

విదేశాలలో ఎత్తుకుఎత్తు బంగారు సంపాదించిన

కలంకారీ అద్దకపు వస్త్రాలు

★ ★ ★ ★ ★ ★

క్షీణించిపోతున్న యీ ప్రశస్తమైన పరిశ్రమను ప్రభుత్వము, ప్రజలు నిలబెట్టాలె

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధానసమస్య నిరుద్యోగం. దినదినాభివృద్ధి చెందుతున్న జనాభా పెరుగుదల దృష్ట్యా దీనిప్రాధాన్యం మరిపెరుగుతున్నది.

మనదేశంలో దాదాపు 6 లక్షల గ్రామాలున్నాయి. నూటికి ఎనభైమంది పల్లెలు గ్రామాలలోనే నివసిస్తున్నారు. గ్రామాలలో వున్న వారిలో నూటికి 70 మొదలు 80 మంది వరకు వ్యవసాయమువిూదకేవిస్తున్నారు. వ్యవసాయమువల్ల సంవత్సరంలో ఆరునెలలకంటే ఎక్కువ పనివుండదు. మిగిలిన రోజులంతా గ్రామస్థులు నిరుద్యోగులుగానే వుంటున్నారు. పూర్వకాలంలో, గ్రామాలలో నూలుపడకడం, బట్టలుచేయడం, దంపుడుబియ్యం, నూనె, గానుగలు, వడ్రంగం, కమ్మరం, కుమ్మరం మొదలైన పరిశ్రమలు, గ్రామవాసులకు ఉపవృత్తులుగా వుండేవి. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. గ్రామాలలోవున్న పరిశ్రమలు ప్రోత్సాహం లేకపోవడంచే క్షీణించిపోయినవి. పట్టణాలఅభివృద్ధిచెందడం, ముఖ్యంగా మిల్లుపరిశ్రమ లెక్కువగా పట్టణాలలో స్థాపించడంచేత, జనాభాహెచ్చుగా పట్టణాలలో పెరిగిపోయింది. గ్రామాలలోవున్న నిరుద్యోగం, పట్టణాలలోవున్న నిరుద్యోగం

శ్రీ ప్రగడ కోటయ్య
ఎల్. ఎం. ఎ.

కూడా, తొలగించాలంచే, చిన్నపరిశ్రమలు, కుటీరపరిశ్రమలు, అభివృద్ధిచేయటం చాలా అవసరం.

స్వరాజ్యం వచ్చినతరువాత, కాంగ్రెసు ప్రభుత్వం, అధికారంలోకివచ్చి స్వాతంత్ర్యం సముపార్జనతోనే, ప్రజల దారిద్ర్యం తొలగదని గ్రహించి, దేశంలో పరిశ్రమలు వృద్ధిజేసి, ప్రజల ఆర్థికపరిస్థితిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో పంచవర్ష ప్రణాళికను ఏర్పాటు చేశారు. మొదటి పంచవర్ష ప్రణాళిక రచించినప్పుడు దేశంలోని ఆహార పరిస్థితిమీదనే దృష్టికేంద్రీకరించి, ఆహార ధాన్యాలలోటు తీర్చడానిక్, ఎక్కువశ్రద్ధ చూపాము. తత్ఫలితంగా, దేశంలో అనేకప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. చాలభూమి సేద్యంలోనికి తీసుకరాబడింది. మొదటి ప్రణాళిక అంతమయ్యేసరికి, దేశములోని ఆహారధాన్యాల కొరత చాలావరకు తీరిపోయింది.

రెండవ పంచవర్షప్రణాళిక రచించినపుడు దేశనాయకులదృష్టి దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగసమస్యమీదకేంద్రీకృతమైంది. దేశంలో తగినన్ని భారీపరిశ్రమలు లేవనువలన, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలెనే సంకల్పంతో, దేశంలో అనేకపరిశ్రమలు నెలకొల్పటానికి రెండవ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశించాము. తత్ఫలితంగా, ఎన్నో భారీపరిశ్రమలు క్రొత్తగా స్థాపించబడుతున్నవి.

మొదటి పంచవర్ష ప్రణాళికలో, దేశ ఆహారావసరాలనుగూర్చి ఎక్కువగా అలోచించినప్పటికిని, రెండవ పంచవర్షప్రణాళిక రచించునప్పుడు, గ్రామమును ప్రాతిపదికగా తీసికొని, గ్రామ, పట్టణ, రాష్ట్ర దేశ అవసరాలను తెలిసికొని, అభివృద్ధిప్రణాళిక కేర్పరచారు. ప్రభుత్వాకృషికి ప్రజలుకూడా సహకరించినప్పుడే ప్రణాళిక జయప్రదం కాగలదు.

భారీ పరిశ్రమల స్థాపనవలనసే దేశంలోని నిరుద్యోగులందరకు పూర్తిగా పని లభించుట
—కొరవ 22 వ పేజీలో



చోసినవ్యుల బాపూజీ

చిత్రకారుడు: వి. శ్రీధర్. (విద్యార్థి)



హేవిళంబీ పంచాంగం

దండిగా వర్షములు—సమృద్ధిగా పంట-మంచిధర-పశువృద్ధి-ప్రజలకు ఆరోగ్యం-బంగారు, వెండి, వస్తోత్పత్తి పెరుగుదల-జీవితావసర వస్తువుల ధరల సరసత.

పర్జన్యమంతట సమరభీతి: చోరరోగాగ్ని: అతివృష్టి: అనావృష్టి: రాజకీయ అలజడులు:

జూలో కృష్ణ పుష్కరణి, 1957 మే నవంబరులలో చంద్రగ్రహణాలు- యివి హేవిళంబి సంవత్సర ఫలితాలు.

జగల్లగ్న వర్షలగ్న వివరములు

ఈ సంవత్సరము, జగల్లగ్న వర్షలగ్న రవ్యాది గ్రహాధిపత్యస్థితి శుభాధిక్యతి పాపాల్పతవలన, దేశము సుఖీమ, ఆరోగ్య సౌభాగ్యవంతముగ యుండును. సమర్థులైన పరిపాలక వర్గముచే దేశము సక్రమంగా పాలింపబడును. ప్రజలు శాంతియుతులుగ నుందురు. వ్యవసాయాభివృద్ధి యున్నను ధాన్యసంపద లభిన్నవృద్ధికాదును. సుఖము స్వల్పమైనను నిరంతర కార్యాసక్తులగుదురు. విద్యాప్రమాణము కొంత తగ్గి ముఖమగును. ఘోరరోగాగ్ని బాధలు చాల వరకు తిప్పలుగనున్నను మొదట కొంతకాలము వరకు ప్రజలు భీయాందోళన చెందుదురు. విదేశ వివాదములు కొంతతగ్గును. విదేశ సహాయము లభించు. పర్జన్యరాజ్యములు అంతగా కలహములు మామూలుగానే యుండును. రైవాధిపత్యమే దేశమందు సువృష్టిగలిగి ప్రజలు సుఖవంతులగుదురు.

నవనాయకులు

రాజా, చంద్ర:=మంత్రి, శని:=సేనాధిప, కుజ:=ధాన్యాధిప, రవి:=అర్ఘాధిప, శుక్ర:=మేఘాధిప, శని:=రసాధిప గురు:=నీరసాధిప, కుజ:=పశుపాలక, గోపాల:=స్థానపంక్తిక, శ్రీకృష్ణ:.

నాయకుల ఫలములు

రాజా చంద్ర ఫలం

మేఘములు భూమియందంతటను చక్కగా వర్షించి పంటలు సంపూర్ణముగ ఫలించి క్షేమసుభిక్ష సౌభాగ్య నృత్యగీతోత్సవములచే ఆహ్లాదకరముగ యుండును.

మంత్రి శని ఫలం

మధ్యరకమైన వానలు పంటలు. ప్రజలు పాలసులు పాపపీడుకులై కష్టనుంచపడుదురు.

సేనాధిప శుక్ర ఫలం

దండిగా వరములు కురిసి సమృద్ధిగా పైసలు పండి భూమి యంతయు సుభిక్షముగా యుండి ధరలు కలిగి స్త్రీ ప్రజలు అన్యోన్య వ్యాధిలారు కలిగి సుఖమును పొందుదురు.

సస్యాధిప కుజ ఫలం

యుద్ధవర్షం, కలగలం, గందరగోళం మొదలైన యుద్ధ భాగ్యములు, యుద్ధభూమి బాగా ఫలించును.

ధాన్యాధిప రవి ఫలం

సర్వ ధాన్యములు బాగాఫలించి వృద్ధిపొంది ధాన్యోత్పత్తి బాగాయుండును.

అర్ఘాధిప శుక ఫలం

బాగుగా వర్షములుండిపోసి తెల్ల ధాన్యములు తెల్ల భూమియందు పండిగా పండి ధరలు కలిగి భూమియంతయు సుభిక్షముగా యుండును.

మేఘాధిప శని ఫలం

ఖండ వృష్టియు మధ్యరకమైన పంట, ధరలు తెగ్గి వల్ల ధాన్యములు వల్ల భూమియందు బాగా పండును.

రసాధిప గురు ఫలం

మంచి వానలు సర్వ సస్యములు వృద్ధిముల ఫలించి జనులు ఆరోగ్య సుభిక్షముగ నుందురు.

నీరసాధిప కుజ ఫలం

వజ్ర వైఢూర్య గోమేధిక మరకత మాణిక్య ఖనిగాయి మొదలైన రత్నములు ఉత్పత్తి బాగాయుండును.

పశుపాలక గోపాల ఫలం

పైర్లు బాగానిలిచి గడ్డిసమృద్ధిగా పైరును పశువులెక్కువగును. ధాన్యంకలిగి సుభిక్షముగ యుండును.

స్థాన రక్షక శ్రీకృష్ణఫలం శుభం

వర్షాలు

చైత్రమాసమున తొలకరివానలు ప్రారంభమై వైశాఖమాసమున భూమి కమనీయముగ వర్షించును. జ్యేష్ఠాషాఢ మాసములలో వైద్యానుకూలముగ వృష్టియు – శ్రావణ భాద్రపద మాసములందు ఖండఖండముగ వర్షించును. ఆశ్వయుజ కార్తీకమాసములందు మధ్యవృష్టియు – మార్గశిర్ష మాసమున తుషారవృష్టియు కల్గియుండును.

పంటలు

వర్షం, ధాన్యాలు, కొర్రలు, వరిగలు ముఖ్యాతిశయంబగపండును. గోధుమలు, శనగలు, కందులు, నువ్వులు, మినుములు, పెసలు, వేరుశనగ, ఆరికె, మిరప పూర్ణముగ ఫలించును. సుగంధవస్తువులు అర్ధఫలితముగ పండును. మూడు తూములు వర్షము, ఒక తూమెడు గాలియుకలిగి అర్ధాధికముగ పంటలు ఫలించును.

మేషసంక్రాంతిఫలమ్

శే 13-4-57 తేదీ చైత్రశుద్ధ చతుర్దశి శనివారం పగలు పాలుగోజాముననుండి లగ్నంలో రవి మేషప్రవేశం. తిథిఫలం అధావృష్టి; వారఫలం అల్పవృష్టి; కాలసూచనం వృష్టిప్రదం.

అర్ఘాప్రవేశఫలం

21-6-57 తేదీ జ్యేష్ఠబహుళనవమి కుక్రి

—మిగిలిన 19 పేజీలలో



తిరస్కరించలేని జన్మ హక్కు...

"దేవాలయ ప్రవేశము పరమ పవిత్రమైన పని. "అస్పృశ్యులకు" అది ప్రాపంచిక సందేశము. కాము దేవునినుండి వెలివేయబడినవారము కామనే నిశ్వాసాన్ని ఇదివారికి కలిగిస్తుంది."

—మహాత్మా గాంధి.

భారత రాజ్యాంగం అస్పృశ్యతను నిషేధించింది. ప్రైగా జాతి మత వివక్షతలు లేకుండా అందరకు సమాన సాంఘిక ప్రాపకత్వ హక్కులను ప్రసాదించింది.

అస్పృశ్యతను నిర్మూలించండి సమానతను నిలబెట్టండి.

DA 10/243


కాంగ్రెస్ ఇండియాకు యిది ప్లాసీయుద్ధం వంటిది

కేరళ పరాజయం కాశ్మీరుకు మించిన గడ్డు సమస్య!

ఈ ఎన్నికలు కండ్లు తెరుపలేకపోతే మనరైలు పాన్నేరిదాటికూత వేసినట్లే!

కేరళ రాష్ట్రంలో కాంగ్రెసుకు కలిగిన ఓటమికి ఆందోళన చెందుతూ, యీ ఓటమికి కారణాలను పరిశీలిస్తూ, కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినందువల్ల కలుగగల పరిణామాలను వూహిస్తూ, యికనైనా యీ ఫలితాలనుబట్టి, కాంగ్రెస్‌సంస్థలోని లోపాలను సవరించి, పూర్వప్రతిష్ఠను కలుగజేయవలసిన అవసరాన్నిగూర్చి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు యీక్రింది వ్యాసంలో తన అభిప్రాయాలు వెలువరిస్తున్నారు.

గాంధీజీ నాయకత్వంతోపాటు కాంగ్రెస్‌లోచేరి, ఆనాటి కాంగ్రెస్ ఔన్నత్యాన్ని: కాంగ్రెస్‌వాదుల సేవాత్యాగాలను చూచిన కండ్లతోనే; నేటి కాంగ్రెస్ బలహీనతను, కాంగ్రెస్‌వాదుల సేవారహిత స్వార్థపూరిత పదవీవ్యామోహ రాజకీయాలనుచూస్తూ, యీ కారణంతో ముంచుకవస్తున్న కమ్యూనిస్టు ప్రమాదాన్ని గమనించినపుడు, పాత కాంగ్రెస్‌వాదులలో సహజంగాకలిగే హృదయావేదనే యీ వ్యాసంలో ప్రతిబింబించిందని మా అభిప్రాయం. —సం. జ. రై.



శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య బి. ఏ. బి. యల్.

ఇటీవల, కేరళలో కమ్యూనిస్టులకు పైచేయిగా వున్నదంటూ పత్రికల్లో పడుతూ వుండగానే పార్టీలోని పిల్లకాకులవలె ఏగాలికి ఆచాప నెత్తుతూ వుండేవిధంగా కాకుండా, తాను గాంధిగారి కాంగ్రెసులో వున్నప్పుడు కట్టుకున్న ఖద్దరును వదలకుండా, కొంచెం నీతి నిజాయితీమీద నమ్మకాన్ని కలిగియుండే నికాలసైన ఒక కమ్యూనిస్టు నన్ను పలకరించుకొని "ఏమండీ! ఇంకా ఏమన్నార్లు?" అని మాటిగా ప్రశ్నించాడు. అతని ఉబలాటానికి కారణం లేకపోలేదని నిన్న నేటి కేరళ ఎన్నికలవార్తలు రుజువుపరచాయి.

కేరళ రాష్ట్రంలోని ఫలితాలు ఒక్క కమ్యూనిస్టు బలుపుతోనే పోవడంలేదు. దాని వెనుక పురాతనమైన హిందూదేశచరిత్రయొక్క నిమ్నోన్నతమైన నిబిడమైన అంధకారపు ఛాయ ప్రస్ఫుటంగా కనబడుతూ వుండడం మనం మరువకూడదు. మొగలు రాజ్యం అంత్యమయ్యేవరకు హిందూదేశంలో ప్రారబ్ధమైన విదేశీయుల విరోధక్లేశాలన్నీ దేశముయొక్క పశ్చిమోత్తరాన్నుంచే బయలు

దేరినవి. కాని పాశ్చాత్యులైన యూరపియనుల దండయాత్రలన్నీ బయలుదేరినవి దక్షిణాన్నుండే. నౌకాయుగం ప్రారంభమైనప్పటినుండి కొండలు, కోనలు దాటవలసిన అవసరం మనవిరోధులకుకూడ లేకపోయింది. అణుశక్తియొక్క ఆటంయుద్ధాలకు ఎవరెస్టులు, కాంచనజంగాలు అడ్డంరావు. ఇకపైరాబోయే అంతఃప్రచండమైన ఆకాశయుద్ధాల్లో కాల్బలాలు, టాంకులు, రైఫిల్సు, చేతిబాంబులు—నీటి విషయం అనుకనేలేవదుకాని అంతమాత్రాన వాటిలోపని ఉండదనికాదు.

మనదేశంయొక్క [illegible] ఆ [illegible] ఇంగ్లండులు ఎత్తివచ్చే సందర్భములో హిందూదేశానికంతటికి ఉత్తమోత్తమైన యుద్ధ [illegible] కాపాడు [illegible] వుండేది కేరళలోనే మనకు. [illegible]

కంగా లభ్యపడిన ఇంగ్లీషు ఆడుపడుచుయుద్ధనావల విన్యాసాలన్నీ జరుగుతుండేది ఇక్కడనే. కొచ్చిన్ హార్బరు, అక్కడ పనికులను ఎగుమతి దిగుమతిచేసే కార్మికులు కమ్యూనిస్టులచేతుల్లో వుండిపోతే మనస్థితి అంతసంతోషించదగినదికాదు. అట్లుకాకుండా కొచ్చిన్ హార్బరులోకి జోవ్యాలోనే ఎర్ర జండాలెత్తిన సోవియటు సబ్ మెరైన్లే అయితే

కాంగ్రెస్ ప్రతిష్ఠ పునః స్థాపితంకావాలంటే.....

(గతవారంలోనే ఆంగ్లేయప్రభుత్వ ఉన్నతోద్యోగి ఇంగ్లండుకన్న రష్యాకే హిందూ జలాంతర్గాములున్నాయని అంగీకరించాడు) మనస్థితి వివమించినట్లే.

కేరళ ఎన్నికల్లో సగానికిపైగా కమ్యూనిస్టులు గెలవడం యుద్ధంవల్లగాని పశుబలప్రదర్శనం వల్లగాని కాదు. రష్యాలోగాని, ఎర్రచైనాలోగాని కేరళలో జరిగినట్లు ఎట్టి నిర్బంధములేక, ఎవరికి ఇష్టంవచ్చినట్లు వారు

ఓటు చేసుకొనే ప్రజారాజ్య పద్ధతిలో ఇంతవరకు ఎన్నికలు జరిగి కమ్యూనిజాన్ని ఆదేశపు ప్రజలు బలపరచియుండలేదు. పాలించేవారు కమ్యూనిస్టులు కాబట్టి, దౌర్జన్య మార్గంలో వారు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు కాబట్టి పాలితులుకూడ కమ్యూనిస్టులే అని బాహ్య ప్రపంచాన్ని భ్రమింప చేస్తున్నారు. కేరళ ఎన్నికల్లో [illegible] స్వేచ్ఛను అనుభవిస్తుండే [illegible] కాంగ్రెసును, [illegible]

కేరళలోని కమ్యూనిస్టులు, హస్తగతమైన అధికారాన్ని [illegible] మార్క్సిస్టు [illegible]

ఉన్న కమ్యూనిస్టు అతిరథులు కేడో కేపో జవాబు చెప్పగలరు.

ఒకవేళ ప్రభుత్వాన్ని నిర్వహించవలసివస్తే ఏ విధంగా ఉంటుంది?

కాంగ్రెసు అధికారంలో లేకపోతేనే నిర్మించుకొన్న ఉక్కు పంజరంలోనే తాముకూడ ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తామని కమ్యూనిస్టు అధికారులు చెప్పేమాటలు నమ్మదగినవిగా లేవు. అట్లు నడవకుంటే ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసి ఒక్క నిముషంలో పర్యాధికారాన్ని తానే వహించవచ్చు. కమ్యూనిస్టుల మంత్రివర్గాన్ని ఏర్పరిస్తే కాంగ్రెసు వారికన్న హెచ్చుగా ఏమి చేయగలరు? చేయలేకుంటే వారికి ఓట్లిచ్చినవారు తిరుగబడరా అన్న ఆశ కాంగ్రెసు దస్తులను కప్పిగా చేసుకున్న అధికార పిపాసులైన కొందరు కాంగ్రెసు నాయకులకు లేకపోలేదు.

ఒకవేళ కమ్యూనిస్టుప్రభుత్వం ఏర్పడితే మనం అనుకున్నంత త్వరగా అది కేరళలో పడిపోదు. ఉన్న నిర్బంధాలకు లోబడే కాంగ్రెసువారికి ఇంతవరకు సాధ్యపడని

నట్లు పోరాటములో సహకరించిన ఇతర పార్టీలకు అప్పగించి ఆడిస్తారుఉంటారా అన్న ప్రశ్నకు ఎర్నాకుళంలో సమావేశమవు

మంచిపనులు వారు చేసిచూపగలరు. గాంధిగారు 1957 లో నాదించినట్లు గతసంవత్స

—కొరవ 18 పేజీలో

—కొరవ 18 పేజీలో

ఒకటి పరాయిదేశపు అంబు—
మరొకటి ప్రక్కలోని బల్లెము—
ఏమార్గము మనకుశరణ్యం?

మా ఉగాది వాంఛ!

ఈ సంవత్సరంలో మా నేతిమిఠాయిని భుజించినవారంతా
ఆరోగ్యంగా మిసమిసలాడుతూ సంవత్సరమంతా
ఉత్సాహంగా ఉండవలెనని కోరుతున్నాము.

వందనములు

శ్రీ రమణ నేతిమిఠాయి స్టాల్
ట్రంకురోడ్డు — నెల్లూరు.

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కుమ్ పౌడర్ & సోపు



గగన కుసుమమువంటి ఈ అపూర్వ సౌందర్య పరికరములు విజయా కెమికల్స్ వారి సుదీర్ఘ పరిశోధనా ఫలితముగా మీకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్స్ వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటిని ఉపయోగించుటవల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపజేయును. ఉపయోగించిన అనతికాలంలోనే వీటి గుణములు మీరు గమనించగలరు.

నేడే వుపయోగింపుడు

విజయా కెమికెల్స్—మద్రాసు.

1957లో కొన్ని వింత దృశ్యములు

'శ్రమభారతి' ద్వారా స్వదేశ, ప్రాపంచిక సంక్షేమం

శ్రీ చండి జగన్నాథం

1857 లో ఒక వింత జరిగింది. అది మామూలు ధోరణిలో జరిగింది. ఆ తర్వాత 1920 లగాయతు ఒక విచిత్రమైన ఉద్యమం ఆరంభమైనది. దాని పర్యవసానం కొంతవరకు 1947 లో తేలింది. కాని నూరేండ్లునిండనిదే, పాత వింతస్థానే క్రొత్తవింతవచ్చి నిల్చినట్లు కన్పించలేదు, 1957 లో, ఇక అద్భుత, మహోన్నత దృశ్యములు మామూలు ధోరణిలో గాక, కాలానికి విపరీతమైన ధోరణిలో నడువ గలవని తెలియజేసే సందర్భములు కొన్ని పొడచూపినవి. వాటిని గమనింతాం.

ఇందులో మొదటిది భారత గ్రామ శ్రమ భారతి సంస్థాపకులై, నేడు 'విమోబాపల్లి' అనే గ్రామానికి లోనైన ధీరేణ భాయ్ నుడివిన సంగతి. రవీంద్ర కవిచంద్రుడు సమ్యక్ దృష్టితో 'విశ్వభారతి' ఉద్యమాన్ని ఆరంభిస్తే, ఈయన (పూర్తి పేరు: శ్రీ ధీరేంద్ర నాథ్ ముజుందార్) 'శ్రమభారతి' ద్వారా స్వదేశ, ప్రాపంచిక క్షేమాన్ని పొందే ఉద్యమాన్ని ఆరంభించారు. ఇది గాంధీజీ ప్రబోధించిన ఆశయాలననుసరించినది. భావిభారత భాగ్యోదయానికి ఇది రాజమార్గమని ఆయన విశ్వాసం.

రెండవది: భూదానం. భూ క్రాంతిమైనది గనక, గ్రామరాజ్యానికిదే రహదారి అని శ్రీ (శ్రీ అని అనవద్దన్నారు, వేరే) గోరా ప్రకటన.

మూడవది: భారత గ్రామోద్యోగ మండలి సభలో ముచ్చటిస్తూ, భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఉద్ఘాటించిన సంగతులు.

'శ్రమభారతి' విషయం, కష్టసాధ్యమైనా, శ్రవణానందంగా వుంటుంది. విని, ఆనందించి, కార్యక్షేత్రంలోకి తగినంతమంది దిగితే అంతకష్టసాధ్యంకూడా కాదేమో! ధీరేణ భాయ్ పలుకులివి: "భావి గ్రామంలో మనం శ్రమ, సామ్యములపై ఆధారపడి చేసే సాధన ఏమంత విశేషమైనది: ఈ యుగమునకు అతి సహజమైనది. కాకుంటే, ఇతరుల కంటె ముందుమనం పని ఆరంభించాము. ఇది కాలపురుషుని సందేశం. కాలప్రవాహ మెటు పోతున్నదో సాధారణులెరుగరు. దానిని వారికి తెలియజేసి, జాగృతిని కలిగించడానికి వినోబావంటివారు జన్మిస్తారు. భూకంపం ఆరంభమైనప్పుడు, దానిని అందరు గుర్తించరు. భూమి కొంచెం కొంచెం కంపించినా, దాని అంతు వెంటనే ఎవరికీ తెలియదు. కాని ఎవరో ఒకరు గ్రహించి, కేకలు వేస్తూ బయట పడేసరికి, అంతా అవిధంగానే కేకలువేస్తు బయటపడతారు. మొట్టమొదట కేకలు వేసిన ఆ వ్యక్తిని ఎవరు 'త్యాగి' అనరు. అట్లే, వర్గ వైషమ్యంవల్ల కలుగబోయే రుపానను కనిపెట్టి, మనం ముందు బయటపడుతున్నాము. ఇందులో త్యాగమేమున్నదని ముందుగా మనం తెలుసుకున్నాం. ఇంతే."

ఇక తమ కార్యక్రమాన్ని వివరిస్తూ, ధీరేన్ భాయ్ ఇట్లనెను: "ఈ సంవత్సరమంతా ఊరూరూ, ఇల్లిల్లూ తిరగవలెనని కొందరం కార్యకర్తలం సంకల్పించుకున్నాం. మనం తెలుసుకున్న సంగతిని ఇతరులకు తెలియజేయవలెనని ఉద్దేశించినాము. సామాజిక వైషమ్యాన్ని నిరాకరించి, పీడనను సంఘంలో నుంచి తొలగించడానికి గాంధీజీ ఒక మంత్రాన్ని ప్రసాదించారు. వినోబాజీ దానిని అనుసరించి కృషిచేస్తున్నారు. పెట్టుబడి వాదమును సమాప్తిచేసి, శ్రమవాదమును ఆ మంత్రం ప్రతిష్ఠాపనచేస్తుంది. పెట్టుబడి అనే ఆధారం మీదనుంచి తొలగించి, సామాజిక జీవనమును శ్రమ అనే ఆధారంమీద నెలకొల్పవలెనని ఆ మంత్రంయొక్క తాత్పర్యం. అందువల్లనే, మన విశ్వ విద్యాలయానికి 'శ్రమభారతి' అని నామకరణం చేసినాము. నేను నవ విశ్వ విద్యాలయమేగాక, నేను దిగిన ఈ ఉద్యమమంతా నిధి ముక్తిని పొందినదైయున్నది. సంచిత నిధి వద్దనేవద్దు. ఈ మహోద్యమానికి ఏక వాహన మాత్రం శ్రమ భావన. ఐతే, క్రాంతికి సాధనమైన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు సహాయమెక్కడనుంచి రావలెను? సంపత్తి వలననా శ్రమ వలననా? సంపత్తి సర్వార్థదాయి,

—కొనసా 17 వ పేజీలో

24 వ పర్యాయం రక్త దానం



'రక్తదాత' శ్రీ యస్.వి. నరసింహారావు గారు, తెనుగు సంవత్సరాది కానుకగా కాబోలు, మరల రక్తం దానం గావించారు. వీరిఇలా రక్తమివ్వడం యిది 24వ పర్యాయం. ఆపదలోవున్న వారి ప్రాణ రక్షణకు తన రక్తాన్ని సంతోషంగా యిస్తున్న శ్రీ నరసింహారావు గారిని మంచిఆరోగ్యంతో సర్వేశ్వరుడు రక్షించుగాక!

నెల్లూరు జిల్లా

కో-ఆపరేటివ్ హోల్‌సేల్‌స్టోర్సు లిమిటెడ్

స్థాపితం — 1943.

ఆఫీసు ; స్టోన్‌హవుస్‌పేట
టెలిగ్రాం : "NELSTORES"
ఫోన్ : 73.

* నెల్లూరు *

వర్కుషాపు :
ఏ. సి. సుబ్బారెడ్డిరోడ్డు
ఫోన్ : 173.



లారీలకు – బస్సులకు వుపయోగపడు టాటా లోకోమోటివ్ అండ్ ఇంజనీరింగు కంపెనీవారి

"మెర్సిడిస్ బెంజ్ O. M. 312
క్లచ్ - గేర్‌బాక్సుతో సహా
ఇకాస్టలేషన్ డీసెల్ ఇంజన్లు"
మా ద్వారా సప్లయి కాబడును.

జాన్‌డీర్ ట్రాక్టర్లు - ఆయిల్ ఇంజనులు - పంపింగ్ సెట్లు అత్యుపయోగకర మయినవి - సరసమయిన ధరలకు విక్రయించబడును.
డేవిడ్ బ్రౌన్ ట్రాక్టర్లకు స్పేర్‌పాయింట్లు సరసమయిన ధరలకు విక్రయించబడును.

బర్మా షెల్ కంపెనీ H. S. D. ఆయిల్ సప్లయి పంపు ఉన్నది.

వర్కుషాపులో - ఎద్దులకు టక్కన్నులు - గేట్లు తయారుచేయబడును. మోటారుకార్లు - లారీలు - బస్సులు - ట్రాక్టర్లు - యింజన్లు మొదలగునవి నవీన పద్ధతిలో రిపేర్లు - సర్వీసింగ్ చేయబడును.

ప్రాథమిక సహకార సంస్థలకు - వినియోగదార్లకు

ఆహారధాన్యాలు - కాఫీగింజలు - చక్కెర - ఫలసరకులు - వ్యవసాయ పరికరములు - రసాయనపు ఎరువులు

టోకుగాను - చిల్లరగాను - సరఫరా చేయబడును.

ఈ సంవత్సరము అనగా 1957-లో "అమ్మోనియం సల్ఫేటు" యూరియా, సూపర్ ఫాస్ఫేటు, బోన్‌మీల్, ప్యాడీమిక్స్చరు, ముదలమందు జిల్లాఅంతటా, యీ హోల్ సేల్ స్టోర్సు ద్వారానే సరఫరా అగును.

నెల్లూరుటవునులో — స్టోర్సు సభ్యులకు - క్రెడిట్ డిపాజిట్ పద్ధతిన - ఇండెంటులద్వారా ఫలసరకులు (Provisions) యిండ్లకు చేర్చి సప్లయి చేయబడును.

కల్తీలేని మొదటిరకం బియ్యం మావద్ద దొరకును

☞ వివరములు పై చిరునామా ప్రకారం ఆఫీసులోను - వర్కుషాపులోను తెలిసికొనవచ్చును.

ఏ. శ్రీరామమూర్తి,
(కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు)
కార్యదర్శి.

★

ఏ. సి. సుబ్బారెడ్డి, యం. యల్. ఏ.
ప్రెసిడెంటు.

ఆనకట్ట నిర్మాణ స్థలంవద్ద కృష్ణానది దృశ్యం

ప్రక్కనున్న చిత్రం, నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణస్థలంవద్ద కృష్ణానది దృశ్యం. నదికి అడ్డంగా కట్టబోయే 'డ్యాము' ఆకారం నదికి ఆవతలివైపున చిత్రంలో తెల్లని రంగుతో చూపబడివున్నది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు విశిష్టత, దాని బహుళప్రయోజనాలు, పూర్వచరిత్ర, నిర్మాణ విశేషాలనుగూర్చి కేంద్రనీటివనరులు,విద్యుచ్ఛక్తి శాఖలో అసిస్టెంటు డైరెక్టరుగా పనిజేస్తున్న తెలుగు ఇంజనీరు డాక్టరు శ్రీ జి. వి. రావుగారు వ్రాసిన వ్యాసాన్ని దిగువ యిస్తున్నాము. —సం. జ. రై.



ఆంధ్రదేశపు ఆధునిక దేవాలయం

నాగార్జున సాగర్

డాక్టర్ జి. వి. రావు బి. ఏ., బి. ఇ.

'దేశంలో నదీ లోయలపై నిర్మింపబడుతున్న పెద్ద ఆనకట్టలే మన క్రొత్త దేవాలయాలు' అని ప్రధాన మంత్రి తరచు అంటూ వుంటారు. పూర్వకాలంలో శిల్ప చాతుర్యాన్ని ప్రదర్శించే దేవాలయ నిర్మాణం అతి పవిత్రమైనదిగా పరిగణింపబడుతూ వుండేది. శిల్పుల నేర్పు ఓర్పు కూడా ఈ నిర్మాణాలలో మనకు కనిపిస్తుంది. ప్రజలలో విజ్ఞాన ప్రచారానికి కూడా ఇవి ఎంతో తోడ్పడేవి. అదే విధంగా ఇప్పటి ప్రాజెక్టులు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. వీటిని కట్టాలంటే నేర్పరులైన ఇంజనీర్లు, ఎంతో శ్రద్ధ చూపించే ప్రభుత్వమూ కావాలి. అందుకనే వీటికి నవీన దేవాలయాలు అనే పేరు క్రమ క్రమంగా స్థిరపడి పోతున్నట్లుంది.

ఆంధ్ర ప్రదేశంలో కృష్ణానదిపైన నందికొండ దగ్గర ప్రారంభమైన నాగార్జున సాగరం అన్నివిధాలా ఆంధ్ర దేశపు నవీన దేవళమే. కృష్ణానదిమీద ఇంత పెద్ద నిర్మాణానికి ఎన్నడూ ఏ ప్రభుత్వమూ పూనుకోలేదు. చాలీచాలని వానలతో బాధపడుతున్న నాలుగైదు జిల్లాలకు కృష్ణ నీటిని అందించి పచ్చగా మార్చగలదీ ప్రాజెక్టు. దక్షిణ దేశములోకెల్లా ఎక్కువ ఎత్తైనదీ, దేశంలోకెల్లా ఎక్కువ నీటిని నిలువ చేసేదీ ఈ పెద్ద ఆనకట్ట.

కృష్ణానది.

నాగార్జున సాగరాన్ని గురించి వివరంగా చర్చించేముందు కృష్ణానదిని గురించి, ఈ నది మీదవున్న ముఖ్య ఆనకట్టలనుగురించి కొంచెం తెలుసుకోవాలి. దక్షిణదేశం అంతటిలోనూ గోదావరి తర్వాత ముఖ్యమైనది కృష్ణానది. మహారాష్ట్రంలోని మహాబళేశ్వర్ ప్రాంతంలో పుట్టి, మైసూరు రాష్ట్రంలో ప్రవహించి, కర్నూల్, మెహబూబ్ నగర్ జిల్లాల గుండా ఆంధ్ర ప్రదేశ్ లోకి ప్రవేశిస్తుంది కృష్ణ. దీని మొత్తం పొడుగు దాదాపు 800 మైళ్ళు. పడమటి కనుమలలో వర్షాలు బాగా పడే కాలంలో (జూన్ నుంచి అక్టోబరు) పరవళ్ళు త్రొక్కి, తర్వాత వుండీ వుండనట్లుగా ప్రవహిస్తుంది. ఆంధ్రదేశంలో కృష్ణమీదవున్న ముఖ్యమైన ఆనకట్ట విజయవాడ దగ్గరదే. ఇది కట్టి వందఏళ్లు దాటింది. మొదట్లో ఈ ఆనకట్ట కింద 50,000 యకరాలు సాగయ్యేవి. అది క్రమంగా ఇప్పుడు 11 లక్షల యకరాలు అయింది. ఈసాగు అంతా చాలామటుకు కృష్ణ, గుంటూరు జిల్లాలలోనే. నీటిని వర్షాకాలంలో అందజేసేటందుకు ఇప్పుడు ఇక్కడ [illegible] నిర్మిస్తున్నారు.

రిజర్వాయరు

జూన్ నెల నుంచి 3, 4 నెలలు నిండా ప్రవహించి తర్వాత క్రమంగా క్షీణించి పోతుంది గదా కృష్ణానది. అక్టోబరు నెల తర్వాతకూడా పొలాలకు నీరు కావలసి వుంటుంది. కనుక నదిలోని నీటిని మళ్ళించుకొని వ్యవసాయం చేసుకునేందుకు వీల్లేదు. వృధాగా సముద్రంలోకి పోతున్న ఈ వర్షాకాలపు నీటిని ఉపయోగించుకోవాలంటే ఒకటే ఉపాయం. వర్షాకాలపు ప్రవాహాన్ని ఒక రిజర్వాయరులో నిల్వచేసుకొని తర్వాత కావలసి వచ్చినప్పుడు తీసి వాడుకోవడం. రైతు సంక్రాంతి ముందువచ్చిన ధాన్యాన్ని నిలవచేసి, తర్వాత కావలసివచ్చినట్లు తీసి వాడుకున్నట్లు.

నందికొండ

ఇటువంటి రిజర్వాయరు కట్టేందుకు తగిన స్థలంకోసం పూర్వపు హైదరాబాదు ప్రభుత్వ పరిశీలన జరిపి, నందికొండ అనే గ్రామం దగ్గర 'డాం'ను నిర్మించాలని కేంద్రప్రభుత్వం అంగీకారంకోసం 1951 లో ప్రణాళికా సంఘానికి పంపించింది. ఇదే నాగార్జున సాగర్ తొలి స్వరూపం. అప్పుడు దీనిపేరు దిగువ కృష్ణా ప్రాజెక్టు. నదికి ఆవతలవైపున నల్లగొండజిల్లా, మిర్యాలగూడా తాలూకా నందికొండ గ్రామం. నదిని దాటి ఇటువైపు మద్రాసులో ప్రవేశిస్తే అప్పటి (అప్పటికింకా ఆంధ్రరాష్ట్రంకూడా లేదు) గుంటూరు జిల్లా మాచెర్ల తాలూకా. అప్పటి హైదరాబాదు ప్రభుత్వం కావాలని కోరినట్లు, నందికొండ దగ్గర ఇప్పటి [illegible] ఎక్కువ ఎత్తులో ఒక ఆనకట్ట, [illegible] మద్రాసు ప్రభుత్వం 'కృష్ణా పెన్నార్' అనే పథకాన్ని తయారుచేసి [illegible] అనుమతిన పంపింది. దాని ప్రకారం కర్నూలు సమీపంలోని సిద్ధేశ్వరం దగ్గర 'డాం'ను కట్టి, కృష్ణనీటిని పెన్నలోకి తరలించి, అక్కడ మరో రిజర్వాయరులో నిల్వచేసి, అక్కడ నుంచి మద్రాసు, చెంగల్పట్టులకు కృష్ణనీటిని తీసుకపోవటం. ఇది ఆంధ్రదేశంలో అలజడి కలిగించింది. కృష్ణ నీటిని నదిపక్కన వుండే వాళ్ళ అవసరాలు తీరిన తర్వాత మరో చోటుకు తీసుకుపోవటం ధర్మంకాని, మొట్టమొదట మరో ప్రాంతం వారికోసమని నదిని మళ్ళించుకు పోవటం అన్యాయమని, కృష్ణా లోయలోని వారంతా అలజడి చేశారు. మన దేశంలో ఇంత ఆందోళన ఎన్నడూ కలగలేదు. ఇటు ఆంధ్రలోనూ అటు తెలంగాణాలోను అన్ని రాజకీయ వర్గాలవారూ కూడా ఏకాభిప్రాయంతో అలజడి చేశారు— మొదటిసారి నందికొండ డామును సాధించేందుకే. దీనిఫలితమే ఇప్పటి నాగార్జునసాగరం.

నాగార్జునసాగర్

ఇప్పుడు మొదలుచేసిన ప్రాజెక్టు నాగార్జున సాగర్ మొదటిదశమాత్రమే. కాని పూర్తి ప్లాను ప్రకారం 370 అడుగులఎత్తుండే రాతి ఆనకట్ట ('డాం') కృష్ణానదికి అడ్డంగా నిర్మింపబడుతుంది. దీనిపొడుగు దాదాపు మన విజయవాడ ఆనకట్టఅంతవుంటుంది. ఈరాతి 'డాం'కు రెండువైపులా మన్ను, రాయిలతో కట్టిన కట్టలువుంటాయి. అంటే, కొండల మధ్యనుంచి వచ్చేకృష్ణానదిని, రాతిఆనకట్టా, దానికి రెండువైపులావున్న కట్టలూకలసి, — చెట్టాపట్టాలుగా అడ్డంనుంచున్న ముగ్గురు స్నేహితులులాగా, — ఆపివేస్తాయి. ఇట్లా ఆపబడ్డనీరు దిగువకు 110 చదరపుమైళ్ల (అంటే దాదాపు 70 వేల ఎకరాల చెరువు) సరస్సు

—కొరవ 10వ పేజీలో

Mining Equipment Company
51, Post Office Road – GUDUR.
(Representing - 'ATLAS COPCO' Pneumatic Products, Messrs. Valcan Trading Co, Private Ltd., Madras.)

Atlas Copco

For the convenience of our esteemed Patrons, we always stock and sell the following materials at Madras Prices:-

Portable & Stationary Air Compressors— Rock Drills (Jack Hammers) of various speeds light and heavy duty Models- Sandvik Coramant Tugston Carbide Tipped Pneumatic Drill Steels (Jumpers) of all sizes- Carborundum Grinding Wheels for Rotary and Automatic Grinders- Pneumatic Submersible Sump:- pumps Dunlops-braided high-class Rubber Hose Pipes of all sizes Rotary & Automatic Grinders-Pneumatic Flood lights for lighting Purposes- Extensible Drill Steel Equipment (Long-hole or Deep-hole Drilling equipment)- Diamond Core Drilling Equipment- Spare parts for all types of Rock Drills and Sump pumps- Spares for Air Compressors- Hose Couplings & Clamps of various sizes.

GUDUR, 1-4-'57

Mining Equipment Company,
S. Sreenivasulu, B.A.
Manager.

వ్యాసుడు-భాసుడు

దృశ్యప్రబంధ చక్రవర్తి

★ ★ ★ భాసుడు

భారతీయ నాటకకర్తలలో అగ్రగణ్యులుగా, సౌమిల్ల, కవిపుత్రి, భాసులను మహాకవి కాళిదాసు పేర్కొనెను. యౌగంధరాయణ, పతంజలులవలె భాసగోత్రముకూడ అగస్త్యగోత్రోప శాఖ.

భాసుడొక్కడు నొక వ్యాసునితో పందెము వేసి, ఇరువురును తమ పుస్తకములను మంటలో వేయ, ఆ భాసుని 'విష్ణుధర్మము' దగ్ధముగాక సురక్షితముగా బయటపడినట్లును,

శ్రీ
ఎన్. ఎస్. కృష్ణమూర్తి
ఎం. ఏ., బి. యల్.

వ్యాసుని రచనలు కాలిపోయినట్లును ఐతిహ్యము కలదు. ఈ వ్యాసుడు కృష్ణద్వైపాయనుడు కాడు. విష్ణుధర్మము నేటికిని ఉపలబ్ధము కానందున, నాటకకర్తయగు భాసుడు పై పందెమున గెల్చిన భాసుడగునో కాడో యను సందియమట్లే యున్నది.

అశ్వఘోష మహాకవి (100. A.D.), బుద్ధచరిత్రమున, భాసుని 'ప్రతిజ్ఞ' యందుండు శ్లోకమొకటి కానవచ్చుచున్నది. భాసుడు కనిష్కుని కాలముకన్న పూర్వుడు.

భాసుని అసంపూర్ణమగు నాల్గంకముల 'చారుదత్త' పరికరణమను రూపకమును తీసికొని పెంచి, శూద్రకమహాకవి (100 A.D) తన 'మృచ్ఛకటిక' మును వ్రాసినట్లు లోకవిదితము.

కౌటిల్యుని అర్థశాస్త్రమందు, భాసుని "ప్రతిజ్ఞ" లోని శ్లోకములున్నవి. భాసుడు 400 B. C. వాడని, ఇప్పటి పరిశోధనల వలన తెలియుచున్నది.

సుప్రసిద్ధులగు ఆలంకారికుల నేకులు భాసుని ప్రతిభను పొగడియున్నారు.

నాటకకర్తయగు భాసుడు, తాను రచించిన రూపకములన్నింటిని మంటలో వేయ, "స్వప్నవాసవదత్త"ము కాలిపోక మిగిలినట్లు రాజశేఖరుని 'సూక్తిముక్తావళి' వలన తెలియుచున్నది.

భాసుని రూపకములు (13) 1909 సం. కేరళదేశమున 'చెక్కియార్ల'ను నాటక బృందముల యొద్ద, మలయాళ లిపిలోనుండ మహామహోపాధ్యాయ గణపతి శాస్త్రిగారు వానిని వెలికి తీసి, పరిశోధించి ప్రపంచమునకు వెల్లడి చేసిరి. ఈ పట్టున లభ్యపడిన ఈ పదుమూడు రూపకములు భాస రచితములు కావని, పాశ్చాత్య పండితులు పూర్వపక్షము చేసిరి.

చదువు - సందె

*** శ్రీ శివారెడ్డి ***

చదువురానివాడు సత్రాలు కట్టిస్తే,
అద్దెకిచ్చు జదివినట్టివాడు.
చదివి యింతకంటె సాధించెదేముందె?
తెలియజేస్తె, తప్పు దిద్దుకుంట

చదువుకున్నవాడు శర్బాలు వేస్తాడు,
పంచెగట్టు మొద్దుభాయి; యింత
కంటెతేడ యేమిగ పెంచడంలేదు.
యున్నదంటె తప్పుకొప్పుకుంట.

తాటికల్లుత్రాగు మోటోడు; గ్రాడ్యేటు
పలురకాల వీను బ్రాంది డ్రాగు.
తగ్గుమొగ్గు తారతమ్యాలు గమనించి
యానతిస్తె నేను యనుసరిస్త.

చదువులేని నాటుసరుకు పోషిస్తుంది
కన్నవార్ల, చదువుకున్న గొప్ప
పెద్దమనిషి కుక్కపిల్లల్ని, పిల్లుల్ని
సాకుతాడు వున్న సత్యమింతె.

చదువు కొంపగోడి కేరమ్ముజేస్తుండె,
చదువుకుంటె పొకు ముదురుతుండె,
చదివిచదివితుదకు మెదడెల్లబెడుతుండె,
ఇట్టి నేటిచదువు ముట్టకండి.

అయువెక్కువగునె? ఆరోగ్యమొద్చునె?
రాత్రిపగలు, పగలురాత్రియగునె?
గాక బొందితోనె కైలాసమరిగేనె?
చదువుకుంటెవచ్చె యధికమేంది?

పట్టయుగమునేడు వేసమాలక్కర్లె
వేట్లువస్తె యం. పి. సీట్లువచ్చు
రాజ్యసభకు నీవు రారాజవౌతావు
చదువుకొనుటకు ఏల; శ్రమపడాల?

అరకబట్టుకొంటె యాహారమొస్తుంది.
కదురుబట్టుకొంటె కలుదుబట్ట.
పాడుచదువుకొనుటకు పరితాపపడతారె
దేనికండి? నాకు తెలియకంట.

చదువుకున్నతల్లి జార్జెట్టు ధరియించు
చదువుకోనిచెల్లి చౌకబారు
నేతచీరగట్టు, నికొద్దితేడాక
చదువు, సందె? మాటసాలుకంట.

కాని ఈ నాటివరకు అవన్నియు భాసకృతులే యని నమ్ముటకు ఆధారములు సంపూర్ణముగ కలవు. వీటిని విమర్శ పూర్వకముగ వివరించుటకీ వ్యాసమున తావులేదు.

భరత నాట్యశాస్త్రము, తదితర నాట్యాలంకార గ్రంథముల ననుసరించి, నాటక రచనకు వలసిన వస్తువును, రామాయణ, భారత, భాగవతాది పురాణగాథలనుండియు, కథాసరిత్సాగరాదికథలనుండి స్వీకరింపవలెనని శాసనము కలదు. స్వకపోలకల్పితములును గ్రాహ్యములే, కాని అది గౌణపద్ధతి.

భాసుడు ప్రతిభాభాసమానుడు, కాన పై మార్గములన్నింటిని తననాటక రచనాక్రమమున అనుసరించెను.

ఈ వ్యాసమున కృష్ణద్వైపాయనవ్యాసుని భాగవతకథనుండి, భాసుడు స్వీకరించిన వస్తువుతో రచించిన నాటకమగు బాలచరితమును గూర్చి ఇంచుక ప్రస్తావించబడును.

మామూలు వస్తువును, నాట్యరచనయందిముడ్చునప్పుడు, దృశ్యప్రబంధకర్త, భూమికల ఔదార్యాది శీలములను, ఔచిత్యమును, కంటబడునట్లు స్వయముగామార్చి, దిద్ది, చేర్చి, కూర్చి కావ్యమును శోభనసంపన్నముగ చిత్రింపవచ్చును. భాసుడు, ఇట్లు రచించుపట్ల తన మేధాశక్తినిచూపెను. ఇతని రూపకములన్నియు భారత భారతీ కంఠాభరణములు.

భారతజాతీయ నాటకకర్తయగు భాసుడు, తన రూపకములను, నవరసములతోను, ఏ [illegible] రసములతోను నింపెను. మానవ హృదయ పరిశీలనమందు అతడు చూపిన ప్రతిభ; భూమికల శీలాది పరిపోషణమున దిద్దితీర్చిన శిల్పము, సంవిధాన చమత్కృతి, మానవ హృదయాంతరాళమునందు నిబిడీకృతమైయున్న భావోద్రేక గుణములను, వెలికితీసి, కౌశల్యోపేతముగ వెలయించిన నేర్పు; రచనా పద్ధతియందు చూపిన స్వతంత్రత; ఉపమాలంకార [illegible] సౌజన్య సమత్కృతి; [illegible] టచే, ఈతడు ప్రసిద్ధ నాటక కర్తలలో యగ్రగామియై యుండవలసి యున్నది. భాసుని కృతులింకను ప్రచారము కావలసియున్నవి. భాసుడు రచించినది గీర్వాణ భాషలో. అద్వితీయుడని పేరుపడిన కాళిదాసుచే పైతము, స్తుతింపబడిన కవి యీతడు.

భాగవత పురాణగాథనుండి శ్రీకృష్ణుని జీవితమును వస్తువుగా గొని, ఐదంకముల నాటకముగా 'బాలచరిత'ము వ్రాసెను. ఇయ్యది [illegible].

II

కంసుని కారాగారమున శ్రీకృష్ణుడు జన్మించును. ఆతని అవతరణమునకు ఫలముగా లోకము సంతోషమయమగును. నారదమౌని వైకుంఠములో కలహకారణములు కనలేమి దేవకీ వసుదేవుల యొద్దకువచ్చి వసుదేవ సూనునికి ప్రదక్షిణ మొనర్చి, స్తుతించి పోవును. వసుదేవుడు శిశువును గాంచి, పరమానంద భరితుడై, ఆబిడ్డ నచటనే యుండనిచ్చిన కంసుని ఖడ్గధాటి కెరయగునని భయపడెను. ఆ యమనాన భారయుతుడగు కొమరుని తీసుకొని బయల్దేరును. ద్వారములు తమంతట తామే తెఱవబడి యుండుట గని [illegible] బాహ్య ప్రపంచము తోచును.

ఆ రాత్రి గాఢాంధకారమయమై యుండుటచూచి "చీకటి నా యవయములకు పూతపూయుచున్నది. కాటుకచే అంబరము వర్షించుచున్నది. సర్వప్రపంచము ఈ గాఢాంధకారముచే మూసిపోయినది" అని వసుదేవుడు తలపోయుచుండగా వెలుతురు వచ్చుటచూచి, కంసుడు పంపిన ఆతతాయి ఎవడేని వచ్చెనేమోయని భ్రమించి ఖడ్గము దూయును. కాని యా వెలుగు తనయొద్దనున్న శిశువుదేయని గ్రహించి, ఆ వెలుగు సూచించుదారినే నడచి యమునానదీ తీరపల్లియ చేరవలె చేరును.

ఇంతలో నందుడు యశోద ప్రసవించిన శిశువుగొని, అది మృతశిశువన్న సంగతితో ఇంటిగా యమునా తీరమునకు వచ్చుచుండెను. ఆ శిశువు మృతశిశువని తెల్లవారు [illegible]

—తరువాయి 16 పేజీలో

ఇండియన్ సిరామిక్సు లిమిటెడ్

ఫ్యాక్టరీ:
నెల్లూరు
ఫోన్ :: 18.

హెడ్డాఫీసు:
362, నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు,
మెడ్రాస్-1.
ఫోన్ :: 3195.

1. శాస్త్రీయమైన ద్రావకపు జాడీలు
2. అన్ని రకములగు స్టోనువేరు పైపులు - ఫిట్టింగులు
3. అతి పరిశుద్ధమైన శానిటరీ ఫిట్టింగులు
4. మేలురకములైన పింగాణి ఊరగాయజాడీలు
5. నాణ్యానికి - నాజూకుకు పేరుగన్న పలువిధములగు పింగాణి సామానులు - ఆటవస్తువులు
6. యెక్కువ ఉష్ణోగ్రతకు పనికివచ్చు అన్ని రకములగు ఫైర్‌బ్రిక్సు.

*

మున్నగునవన్నీ చేయుటలో మాయొక్క ప్రత్యేకతను
గమనించండి

• • • •

మరియు: అందరికీ అందుబాటుగా నుండు ధరలతో అందించును ఆంధ్రపనివారలు - ఆంధ్ర నిపుణులు - ఆంధ్ర పెట్టుబడితో నడుపబడును - అఖిలభారత అభిమానాన్ని చూరగొన్న ఆంధ్ర సంస్థయని జ్ఞాపకముంచుకోనండి—

****

ఉగాది బిరుదాలు

* * * చిత్రగుప్తుడు * *

కోట వెంకటరంగం
విరంతర ఎన్నికల కళా నిమగ్నాంతరంగ

* * *

ప్రకాశం పంతులు
పుత్రరూప రాహుకేతు గ్రహణగ్రస్త నిపీడిత

* * *

కె. వి. రంగారెడ్డి
ద్విజిహ్వ రాజకీయ చదరంగ ఖేలన

* * *

డాక్టర్ చెన్నారెడ్డి
సుస్థిర రాజకీయపక్ష విరాజిత

* * *

కళా వెంకట్రావు
గ్రహబలశోభితమాత్ర మంత్రిపదవీ పూజిత

* * *

సంజీవరెడ్డి
స్వస్థాన ఎన్నికరంగ కాంగ్రెసు పరాజిత కీర్తి
[లబ్ధ

* * *

రేబాల లక్ష్మయ్య
సర్వస్వ దాన సంకల్ప యశోభూషణ

* * *

రేబాల సుజాతమ్మ
భర్త సంకల్ప దానపరిపూర్తి శోభిత

* * *

లక్ష్మన్న
మంత్రిపదవీత్యక్త త్యాగ విరాజిత

* * *

శివారెడ్డి
మధుర గ్రామ్యకవితోల్లాస

* * *

ఉస్మానల్లీఖాన్
అదృష్టదేవతా పరప్రసాద విశేష

* * *

అడపాల సుబ్బారెడ్డి
అదాన దృఢ సంకల్ప విభవోన్నత

* * *

అప్పల బలజనేయులు
స్వర్ణక్రయ విక్రయ లాభస్త్రీయాది వ్యాపార కళాకుశల, సర్వకార్యము యథోచిత సత్తాగ సద్భావ, సకలవుద్యమ ప్రతికేక సంకల్పనట నా ప్రకటన కుతూహలదక్ష

స్కూలు పుస్తకాలు
స్టేషనరి

* హిందూదేశ చరిత్ర
* వీరవిజయము
* మధుర మైత్రి
* అభినవ నీతికథలు

పురాణ - వైదిక - హిందీ
ఏ గ్రంథముల కావాలన్నా
దయచేసిరాండి.

కృష్ణా & కో.,

బుక్ సెల్లర్సు - పబ్లిషర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు

లక్ష్మీ స్తోత్రము

శ్రీ కొలకుల నారాయణరావు
బి. ఏ. బి. యల్; యఫ్. ఆర్. ఈ. యస్.
(లండను)

సురుచిరకోరకాభరణ
శోభితమైన రసాలముల్ ద్విరే
ఫరమణీయట్లు క్రొంగిసురు
వన్నెల నిండిన వెన్నువత్సముల్
శెరని యశేషసంపదము
నింగిన మంగళదేవి పత్యటా
క్షుంచితలీల లిక్షితికి నో
సంగుత మారు శుభింబు లెంతయుల్.

అమలము నిర్జరేశ్వరము
హాత్తరభోగవిలాసదానద
క్షము హరిణాంకవానికిని
సమ్ముదిహీగుదు [illegible]
దమునకుఁ దోడఁబుట్టు నను
తాయాపాలయదివ్యవీక్షణా
గ్ధము క్షణమాత్రమేనియు ను
దంబున [illegible]

తమి సాకేకరపక్ష్మ [illegible]
దర్పక్రియాపారవ
శ్యము నానందనిదానమూల మనిమే
షంబై ముకుందుండు భుజం
గమరాట్తల్ప నిమీలితాక్షియుగళుం
గావించు నయ్యిందిరా
రమణీలోలకటాక్షమాల శుభసా
రం బిచ్చు మమ్మారసిక్.

కరుణామారుతప్రేరణ [illegible]
[illegible]
హరిపత్నీ [illegible]
[illegible]
[illegible]
క్షేం దోలి మారింబు గాఁ
జిరముల్ [illegible]
చ్ఛికిన వర్షింపుమిక్.

[illegible] దిక్కరుల్ కనక
కుంభముఖంబుల [illegible]
కనదమలాంబువుల్ గురియఁ
గా నభిషేకము నందెదవమ్మ నీ
తను వమృతాబ్ధిపుత్రి! జగ
దంబవు నీవ! యశేష[illegible]
ధురిసతివమ్మ! [illegible]
[illegible] ఘటింపుము [illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

---

* *

ఆంధ్ర ప్రేక్షకలోకానికి - పొన్నలూరు బ్రదర్స్
సమర్పించు మరి రెండు చిత్రాలు -

'శోభ'

(ప్రొడక్షన్ నెం. 2)

నిర్మాణంలోవున్న ఉత్తమ సాంఘికం. పాటల రికార్డింగు జరిగింది. ప్రఖ్యాత నటీనటవర్గంతో - ఈ నెలలో షెట్పుమీదకు వెడుతున్నారు. ఈ 'శోభ' చిత్రం హేవళంబి సంవత్సరంలో చలనచిత్ర రంగానికి 'శోభ'ను చేకూర్చగలదని ఆశిస్తున్నాము.

ప్రొడక్షన్ నెం. 3

(టెక్నికలర్ చిత్రం)

పొన్నలూరు బ్రదర్స్‌వారి మూడవచిత్రాన్ని టెక్నికలర్‌లో నిర్మించడానికి బ్రహ్మాండమైన సన్నాహాలు సాగుతున్నాయి. ఆంధ్ర చలనచిత్ర చరిత్రలో - ఇది ఒక అపూర్వసంఘటన.

పొన్నలూరు బ్రదర్సువారి ఈ తొలి తెలుగు టెక్నికలర్ చిత్రం విజయవంతంగావాలని కోరుతూ - ఈ నూతనసంవత్సరానికి మా శుభాకాంక్షల్ని అందజేస్తున్నాము.

*

పొన్నలూరి బ్రదర్సు స్టుడియో

పొన్నలూరు బ్రదర్స్‌వారు కోడంబాకంలో రాయల్ స్టూడియో ఎదుట కొత్త ఎక్విప్‌మెంటుతో స్టూడియోను కడుతున్నారు; నిర్మాణం చురుకుగా సాగుతోంది. నెల్లూరు మండలీయుల ఈ ప్రథమ ప్రయత్నానికి మా ఆనందాన్ని తెలుపుతూ - అభినందిస్తున్నాము.

అభ్యుదయోస్తు!

* *

వెలుగులోని కొందరు వ్యక్తులు

****

సంజీవరెడ్డి

అస్తిత్వంలో అదృష్టమే ప్రాచ్యం, సేవ సేనియాటికంటే మరో చాకచక్యమే పై చేయని, ప్రత్యక్షంగా దేముని పెత్తన చేయి పెట్టి దిద్దుబాటు చేసిన ప్రజ్ఞాశాలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి.

తిమ్మారెడ్డి

కార్యంగా పాడి వక్తృత్వంలో పోటీ పడి, మంత్రిత్వపు రొంపిలో గొంతులవరకు దిగబడి, అధికారం పూర్తిగా మరపో మంత్రిత్వపు రాజసితో ఏమో కాని పాతాళ నిర్యాలను కూడా విస్మరిస్తున్న నిరాడంబర కర్షక యువ మంత్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి.

బ్రహ్మానందరెడ్డి

త్రిమూర్తులలో మూడవవారై, సంజీవ రెడ్డిని వందిమాగధులవలె పొగడి, కరుడు గట్టిన మంత్రిత్వంలో అరితేరి, లౌకికంగా, మన్ననంగా, మెత్తంగా, మాధుర్యంగా మాట్లాడ నేర్చిన చతురమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి.

వెంకట్రావు

ఉభయభాషాప్రవీణ (అంటే రెండావులను పిడిచేదూడని అర్థము), అభినవ చాణక్య, తన్నను పరించే సభ్యుడు ఒక్కడున్నూ లేక పోయినా మంత్రిత్వపదవిని పొందిన, ఇసాం రైతు కుటుంబ విధ్వంసకుడు, సింహాలగ్న బలబారికుడు కళా వెంకట్రావు.



"కూటికోసం కోటివిద్యలు"

చిత్రకారుడు: పి. ప్రభాకర్ (విద్యార్థి)

చెన్నారెడ్డి

ఆ దరూ అన్నిపక్షాల్లా పాలిని చుట్టు ముట్టినా, ఏకాకిగా నిలిచి అందరినీ యెదిరించి [illegible] అభినవ అభిమన్యు, మాజీ హైదరాబాదు యువమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి.

బసవరాజు

కాంగ్రెస్ మహాసభ తీర్మానాల్లో ముఖ్య మంత్రిత్వం పొందే అదృష్టరేఖను మసకబారినట్లు కనుపించి అంతరించిన ఘటికుడు వల్లూరు బసవరాజు.

సత్యనారాయణరాజు

సంజీవిరెడ్డి మంత్రిత్వ పై వ్యాధిపత్యం వహించి, ఆంధ్రరత్న భవనాన్ని ధూపదీప నైవేద్య విహీనంగా, పాడుబడ్డ దేవాలయం వలె, అంధకారబంధురం చేసిన యువరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, అల్లూరు సత్యనారాయణరాజు.

వెంకటారాజు

కాంగ్రెస్ తత్వంకన్నా మంత్రిత్వం, మంత్రిత్వంకన్నా రంగాగారియందు దృఢతర మూర్తిపూజ్యత్వం, వంటబట్టి, కర్గించి పోయిన శాసనసభ్యుడు, మంతెన వెంకట్రాజు.

ఓబులురెడ్డి

అభినవ చాణక్యుడు కళా వెంకట్రావుకు శిష్యుడై అన్నింటికి చతురత గలిగి, మీమాంస జరిగినన్ని రోజులు గూడా పదవిత్వం దక్కని శాపగ్రస్తుడు, ఆరు నెలల మంత్రి కందుల ఓబులరెడ్డి.

లత్సన్న

ఒకదఫా గూడా నిర్నీతకాలంవరకు మంత్రిగా వుండడం నోచుకోనని దురదృష్ట జాతకుడు గౌతు లచ్చన్న.

ఏ. సి. రెడ్డి

కృష్ణపక్ష చంద్రునివలె జిల్లాలో పలుకుబడిని దట్టంగా పెంచుకుంటూ, సంజీవరెడ్డి పట్ల కలిగిన మనస్పర్థను తిరుపతి కమిటీ అధ్యక్ష పదవితో సర్దుకొని, అనుచరుల పాలిటి పెన్నిధిగా వుపయోగపడుతుండె శాశ్వతమున్సిపల్ ఛేర్మన్ ఏ. సి. సుబ్బారెడ్డి.

వంగల్లు

ఆత్మస్వకార్యసాధనా తత్పరతలో స్వ ముఖా తత్వాన్నయినా వదులుకొని కార్యం సాధించుకోగల సమర్థుడు, జిల్లా రాజకీయాలలో ద్వితీయశ్రేణి నాయకత్వాన్ని పొందిన చతురుడు వంగల్లు కోదండరామిరెడ్డి.

చెంచురామానాయుడు

అనలుడు, [illegible] మంత్రిత్వం [illegible] యువసభ్యులకు [illegible] జిల్లాబోర్డుపాలనలో [illegible] చెంచురామానాయుడు.

సిద్దయ్యనాయుడు

[illegible] రాజకీయాలు

—తరువాత 13 పేజీ చూడుడు

ఉగాది శుభాకాంక్షలతో

* * * * * * * *



కొండవీటిరెడ్ల సామ్రాజ్యంలో

★★★ నాటక కళ

నాటక, చలనచిత్ర రంగాలలో పేరుగడించుకున్న నటుడు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి. శ్రీ రాధాకృష్ణమూర్తిగారు నాటకకళమీద రచించిన గ్రంథం ప్రభుత్వ బహుమానాన్ని అందుకున్నది. ఈ క్రిందివ్యాసం ఆగ్రంథంలోనిదే.

—సం. జ. రై.

(ఆంధ్ర రెడ్డిరాజులయుగంలో అనేక వినోదాలు అభివృద్ధిపొందాయి. వాటిలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించేవి, ఆటలు, పాటలు, నాటకములు.)

కొండవీడు

కొండవీడు గుంటూరు జిల్లాలో ప్రసిద్ధికెక్కిన దుర్గం. దీని చుట్టుకొలత షుమారు ముప్ఫయ్ మైళ్లు దూరముంటుంది. పర్వతాగ్రం రెండున్నర మైళ్ళ వరకూ వుంటుంది. ఈ పర్వతాగ్రంలో మొత్తం 50 దుర్గాలవరకూ వున్నాయి. వీటిలో నాలుగైదు దుర్గాలు మాత్రం ముఖ్యమైనవి.

క్రింది భాగంలో కొండవీడు పట్టణంవుంది. ఆనాడు పట్టణం, యీనాడు గ్రామం. శత్రు దుర్భేద్యమైనూ చేవారికి ఆశ్చర్యాన్ని కలిగించే ఈ కొండవీటి దుర్గం కాకతీయాంధ్ర చక్రవర్తుల కాలంనుంచి ఇది ముఖ్య రాజధానిగా విరాజిల్లడంవల్ల బహు ప్రాచీనమైనదని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

1330 సంవత్సరంలో ఓరుగల్లును పరిపాలించిన కాకతీయాంధ్ర చక్రవర్తులు అంతరించిన తరువాత రెడ్డిరాజులు ప్రాముఖ్యంలోకి వచ్చారు.

కోమటి ప్రోలయరెడ్డి

కాకతీయాంధ్ర చక్రవర్తుల్లో చివరివాడైన ప్రతాపరుద్రుని దగ్గర కోమటి ప్రోలయరెడ్డి

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

సేనానిగావుండి మొట్టమొదటగా రెడ్డి సామ్రాజ్యాన్ని స్థాపించి అద్దంకిని రాజధానిగా చేసుకుని 1320 లో రాజ్యాన్ని పరిపాలించారు.

ప్రోలయవేమారెడ్డి

ఆయన తరువాత రాజ్యానికి వచ్చినవాడు ప్రోలయవేమారెడ్డి. ఈయన చాల పరాక్రమం కలవాడు. పండితుల్ని, కవుల్ని, సన్మానించేవారు.

ఒంగోలు తాలూకాలోని చదలవాడ వాస్తవ్యుడైన ఎఱ్ఱాప్రెగడ మహాకవిని తన ఆస్థానంలో వుంచుకొని ఆదరించాడు. ఈ విధంగా ఆయన క్రీ॥ శ॥ 1350 వరకూ అజేయంగా పరిపాలించాడు.

అనపోతారెడ్డి

ఆయన తరువాత క్రీ॥ శ॥ 1366 వ సంవత్సరంలో అనపోతారెడ్డి రాజ్యానికివచ్చి పదహారు సంవత్సరాలు పరిపాలించాడు. ఈయన చాలా శాసనాలు వ్రాయించాడు. బ్రాహ్మణులకు అనేక దానాలు చేశాడు. ఈయన తరువాత రాజ్యానికి వచ్చినవాడు ఆయన కుమారుడు కుమారగిరిరెడ్డి.

కుమారగిరిరెడ్డి

ఆయనను ధర్మ చేముడని పిలిచేవారు. ఈయన క్రీ॥ శ॥ 1383 సంవత్సరంవరకూ పరిపాలించాడు. వేమారెడ్డి కవులపాలిటి కల్ప వృక్షం. కవులయొక్క కవిత్వానికి, పాండిత్యానికీ వాక్చాతుర్యానికి మెచ్చి అనేక పారితోషికములను బహూకరించేవారు. ఈయన ప్రతిసంవత్సరమూ వసంతోత్సవములను జరిపించుచూ వుండేవారు.

వసంతోత్సవాలు

విజయనగర సామ్రాజ్యంలో కృష్ణదేవరాయల ఆస్థానంలో మహాన్నవమిరోజున వసంత మండపంలో వసంతోత్సవాలు ఎంతటి

—కొరవ 12 యఫ్ పేజీలో

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి



నలుబది పదకల వసతికి
నలుబదివేలిచ్చి, క్షయ వినాశనకృషికిన్
తలపడిన రామిరెడ్డిన్
తలపోయగవలదె ధర్మతత్పరబుద్ధిన్.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి



ఆస్తి వున్నవరకు అనుపత్రుల కివ్వ
పూనుకున్నయట్టి దానకర్ణు
డతుల కీర్తికాయుడైనట్టి రేబాల
లక్ష్మినర్సరెడ్డి, లాతివాడె!

శ్రీరమణావిలాస్

(ఉత్తమశ్రేణి కాఫీ, భోజన హెూటలు)

మా యెడ
ఆదరాభిమానాలుచూపే
భోక్తలందరికి

ఉ
గా
ది

అభినందనలు

విందులు, టీ పార్టీలకు మా ప్రత్యేకత

రమణవిలాస్ — ట్రంకురోడ్డు — నెల్లూరు

"చందుశ్రీ"కి స్వాగతము

లలితకవి:

శ్రీ కొమండూరి రామానుజాచార్యులు

లలితయుక్తి వ్యూహ ప్రవాళ కిరముల్
  ఘాసిల్లఁ గ్రొంబూవు కొ
మ్మలలో నంచాలు దాటి చిందు పదురే
  పెల్ తమ్మ యుత్వంబు పై
వెలదేటుల్ ఝుతియాంగ్రోల మధుయా
  త్రే వేగ వేంచేయుమా
కలకంఠీకల కంఠ కాకలికి తా
  త్కాంత్యమ్మ సంధింపఁగన్.
నిద్దపు మావిలేఁజిగురు
  నిగ్గుల వల్లె ధరించి కన్నవ
దిద్దిన లేఁటి కజ్జలపు
  దీప్తులఁజెందఁగ మస్మితప్రభల్
ముద్దుల పెండ్లికూఁతురయి
  పోయెవ నీరవ నీ వివాహపుం
గద్దియ నెక్కుచుండెననఁ
  గాఁదగునో మధుమూర్తి ఆద్భుతిన్.
సహకారములునిత్య సహకారములుగాఁగ
  కోయిల కన్య కూ కూ యనంగ
మకరందములసాని మధుప సంతానమ్ము
  ఝుమ్ముటంచును స్వాగతమ్ము పలుక
మలయ చందనఖండ మంజులానిల కిశో
  రమ్ము లల్లన చామరమ్ము వైవ
నలరారు చిలుక ముత్తైదువుల్ కిలకిలా
  లాపంబులను మంగళమ్ము వాడ
బంటులుగా మూని వెలలేని కొంటెపనుల
తుంట విలుకాఁడు బలుచిల్క దంట నెక్కి
వచ్చె మధుమూర్తి నూత్న సంపత్తిగొనుచు
చెలువు నోలు కాదఁగా "మధుశ్రీ" నిఁజూడ.

ఆమని

శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి

తిన్న తిన్నగ దుర్ముఖి తెన్నుబట్టి
పండుటాకుల తోడను పయనమయ్యె
బాగుసోగుల దేశంబు బాగుజేయ
హేమలంబయె వనలతో జేగుదెంచె.

శుభములను గూర్చి కష్టాల ముదుగ జేసి
జనులకందర కామోద జనకమగుచు
ఫలిత మెంచగూర్చు విరివిగా ఫలములొసగు
హేమలంబయె మనపాలి హేమగుటిక.

పిల్లల ఆనందం



కోయదొర

ఆత్రేపరపు వెంకట్రామరెడ్డి

(మోహనమ్మ పుత్రుడు)

పర్ణశాల

శ్రీ కన్నెకంటి ప్రభాకరశాస్త్రి

ఆది లతానికుంజ విశాలయాగ్రమంబు
మల్లెమందార మాలతీమందిరమ్ము
జాజి సంపెంగ సౌగంధి జనితమయము
పచ్చపత్రాల నిర్మిత పర్ణశాల!

జనకునాజ్ఞను పాలింప మనమునందు
దీక్షబూనిన శ్రీరామ దివ్యమూర్తి
భార్యజానకి దనవెంట బయలుదేర
పర్ణశాలకు జనుదెంచె భ్రాతతోడ!

శ్రీ జానకినిచూచి చిలుకమ్మ పలికెను
  స్వాగతవచనాలు సంతసముగ!
పూవులు భక్తితో పుష్పాడిపైజల్లి
  పాదాలపైవ్రాలి ప్రణతిజేసె!
మామిడిచివురుల నమితముగామెక్కి
  కూర్మి పాటలపాడె కోకిలమ్మ!
కర్పూరహారతై ఖద్యోతమప్పుడు
  కళకళలాడెను కాంతితోడ!

పత్రములుంగదిలించెను వాయురాజు
మూర్ధములువంచె తరువులు ముదముటంచు
పరుగుపరుగున గెంతుచు హరిణజాతి
భక్తిపెదజల్లె దివ్యదంపతుల కపుడు.



నెల్లూరు అంబరచర్ఖా ప్రథమ శిక్షితులు

కేయల్లమేల్కొని కేరాణిపూవులు
  సీతమ్మ రక్షణ సేయుచుండు!
అల్లిబిల్లిగపల్లి మల్లెతీగెలగుంపు
  జానకీదేవిని గనుచునుండు!
ముఖమెర్రగాజేసి ముదితమందారమ్ము
  కర్పూమాకల సదా చంపుచుండు
పదునైనబాణాల ప్రక్కలో బెట్టుక
  గూలాబి గుమ్మాన గూరుచుండు!

హరిణశార్దూల భల్లూక కాంగజములు
మైత్రి శ్రీరామపాదాల నాశ్రయించి
జన్మ ధన్యతనొందిన పుణ్యభూమి
ధవ్యగుణగణశాల! మా పర్ణశాల!

స్వాగతము

శ్రీ వేదగిరి రాఘవయ్య

"దుర్ముఖి" వత్సరంబ, దయ
  తో దయచేయుము! "హేవిళంబి"కన్
మర్మము బాసిరమ్ము, ఘన
  మంబగు స్వాగతమందుకొమ్ము, నీ
ధర్మము నిల్పగాఁదలచి,
  రైన్యతనొందెదు మానవాళికిన్
నిర్మల శాంతిజీవనమె
  నిల్పగచూడుము – స్వాగతమ్మికన్!

స్థైర్యము

"భారతరత్న" పండితుడు,
  బానిస బంధువు, శాంతి దేవుడున్
ధీరుడు జవ్వారుండు మా
  దేశపు పాలనచేయు నుండ, నే
ధీరుడ కాను వత్సరము
  పోయిన, వచ్చిన, శాంతియే గదా?
ఆరయ చెంతధన్యులెవరు!
  ఆయువకాలపువారమాటచేత!

"ఏమో"

రాజశ్రీ

దృశ్యం:

దిక్చక్రకోణాల ముసుగులో ప్రకృతి
నిర్మించుకున్నట్టి నీలిశిబిరాలలో
విశ్రమించిందహో అదిగో విభావరి...

......

భూగోళం తిరుగుతూనేవుంది.
నిశిగర్జన ముగిసింది.

....

[ఈ సౌరమ్య కాంతుల్లో–పులిక్కిపడిన
ప్రశాంతజగతిని గుర్తించి–
ప్రకృతి కిరణాలప్రాభవాన్ని చూపిస్తూ;
తారతమ్యంగా తవను తను తెచ్చు
కొనుకుంటూ– ప్రకృతి నుద్దేశించి–]

కవిఉవాచ

పచ్చికపూవ పవనాంకురాల
సందడులలో

కిలిచి, ప్రకృతిని మేల్కొలుపు
కోయిలగీతి–
సంగీతభావాల సారాలు వివరింప
జాల నేమొ–సరిగా
తెలుపజాల నేమొ...

....

చిరుగాలి తరగలో
మరిపేలు గురిపించి–
మమతలో మరిపించు;
మాధవీలతయొక్క–

అందాల
నృత్యాల
అంతరార్థము తెలుప
జాల నేమొ, సరిగా
తెలుపజాల నేమొ...

....

కాలగ్రంధపువిపుయ
మూచికాఫలటయందు–
కనుపించనట్టి శిక్షి కలలో నేరచి,
అడవిపూవులకోర్థ
పసమైన వర్ణింప
జాల నేమొ – సరిగా
తెలుపజాల నేమొ...

....

[ప్రకృతి నిర్మాణకార్యక్రమానికి
తన నిజ విమర్శనా వినమ్ర
నిర్మలాభిప్రాయంగా...
రచించినది]

ఉగాది కానుక రు 116.

* * *

రక్తనిధికి 24 పర్యాయములు తన రక్తాన్ని దత్తంజేసిన ఉదారస్వభావి, విద్యాధికుడు, శ్రీ యస్. వి. నరసింహారావుగారు జమీన్ రైతు శ్రేయాన్ని అభిలషిస్తూ ఉగాదికానుకగా రు 116/- లు యొసంగినందులకు వారికి కృతజ్ఞతాపూర్వక వందనములు.

రావుగారికి సర్వేశ్వరుడు ఆయురారోగ్యములనిచ్చి కాపాడుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు
పత్రికాధికారి.

రైతు

శ్రీ పులిగండ్ల రామకృష్ణయ్య

ఎన్నాళ్లకోతల్లి మారాజ్యలక్ష్మి
  మా ఇంటికొచ్చావమ్మా,
పుట్టింటివాళ్ళు నీ పుట్టింటివాళ్ళు, నీకే
పెట్టుపోతలులేని ముష్టిజీవులని మా
  కష్టమెరిగినతల్లి ॥ఎన్నా॥
నీ రాకతోనే నీ చూపుతోనే
మా సంపదల్లె పెంపొందనమ్మా
మా పాడిగొడ్లల్ల మా కాడిగొడ్లల్ల
ఇంతింతై మాకు పెంపొందెనమ్మా ॥ఎన్నా॥

— పరిణామ శూలలకు —

(Gastric & Duodenal Ulcers)

భారతదేశమంతటా జయప్రదంగా వాడబడుచున్న

ఔషధరాజము

"శూల హారిణి"

కడుపునొప్పులు యెన్ని సంవత్సరములనుంచి యున్ననూ – ఏ వయస్సులో ఉండినను – ఎంత సోడాపుప్పు సేవించియున్ననూ గ్యారంటీగా బాగుచేయబడును. ఆపరేషను లేకుండా శాశ్వతముగా నిర్మూలింపబడు శక్తివంతమైన ఔషధరాజము.

15 రోజులకు సరిపడు ఔషధము రూ. 20 0–0 లు.
ముందుగా రూ. 5 0–0 లు అడ్వాన్సు పంపవలయును.

—పి. సుబ్రహ్మణ్యం,
(పరిణామ శూలలకు స్పెషలిస్టు)
అనుభవ వైద్యశాల – లక్ష్మీపురం – నెల్లూరు.

☞ గమనిక:- మేము "మూలవ్యాధికి" కూడా చక్కని చికిత్స చేయుదుము

మన్నారుపోలవారు

మణిమంటప క్షేత్రము

పురాణకాలంనుండి ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రము

*** శ్రీ సి. చంద్రహాస్ ***

మన్నారుపోలూరు గ్రామము పురాణ కాలమునుండి చాల ప్రసిద్ధికెంచిన పుణ్యక్షేత్రము. ఇది నెల్లూరుజిల్లాలోని సూళూరు పేటకు షుమారు రెండు మైళ్ళ దూరములో గలదు. బ్రహ్మాండ పురాణకాలములో దీనిని మణిమంటప క్షేత్రమని వ్యవహరించుచుండెడివారు. ఆళ్వార్లచే స్తుతింపబడిన నూటఎనిమిది దివ్య తిరుపతులలో ఇది ఒకటి.

పన్నెండవ శతాబ్దములో నెల్లూరు మండలమును పరిపాలించిన మనుమసిద్ధి భావమరది యయిన అల్లం తిక్కమహారాజు ఈ క్షేత్రమును సందర్శించి అచ్చట జేంచేసియున్న శ్రీ అలఘు మల్లారి కృష్ణస్వామివారిని సేవించినట్లు శిలాశాసనమున్నది.

జమీందారీరద్దు చట్టమునకు పూర్వము వెంకటగిరి జమీందార్లు ఈ దేవస్థానమునకు ధర్మకర్తలుగా వున్నందున వీరి తాలూకా కచ్చేరీ అచ్చటనే వుండెడిది.

బ్రహ్మాండ పురాణములో యీ క్షేత్ర మహాత్మ్యము సవివరముగా వర్ణింపబడి యున్నది. పురాహరణముగాను ఈ క్రింది మూడు శ్లోకములు యివ్వబడినవి.

శ్లో॥ కాళిందీసరస్వతో॥ సదోఃమధ్యేమణీన్ప్రతే
మంటకేఽలఘు మన్నారు కృష్ణస్వామి
విరాజతే॥

శ్లో॥ భక్తార్తి ఘోరదవదాహనితాంతవృష్టిమ్
భక్తేప్సితార్థ ఫలదాయక కల్పవృక్షమ్
కేళీవిలాసకలితం సహజాన్వసత్యా
మన్నారు కృష్ణమనిపం పతితంభజత్వమ్॥

సత్యాం జాంబవతీం శ్యమంతకమణిం
సంప్రాప్యవిందాం త్యజన్
తద్వన్ స్వచ్ఛయశస్త్రశాన్ కిరుణయా
పశ్యన్ క్రియాభాసయన్
క్షేత్రేఽస్మిన్ మణిమంటకేఽలఘుబలో
మల్లారి కృష్ణస్తథే
కాళింద్యా గరుడధ్వజో జయతి శ్రీ
మన్నారుపోలాహ్వయే॥

బ్రహ్మాండ పురాణమునందు ఈ క్షేత్రమును గురించి చెప్పబడిన కథాభాగము సంక్షిప్తముగా యిచ్చట యివ్వబడినది.

ద్వాపరయుగములో సత్రాజితుడను రాజు తన తపోబలముచే సూర్యునివలన శ్యమంతక మణిని సంపాదించెను. శ్రీకృష్ణుడు ఆ మణి మహాత్యమును తెలిసికొని దానిని తన కివ్వవలసినదిగా సత్రాజితురాజునుకోరగా, అందులకు ఆరాజు నిరాకరించెను. తరువాత ఒకనాడు సత్రాజితుని తమ్ముడగు ప్రసేనుడు ఆ మణిని ధరించి వేటకు వెళ్ళగా అడవిలో ఒక సింహము ప్రసేనునిచంపి ఆమణిని తీసుకొని వెళ్ళుచుండగా, అప్రాంతంలో తపముజేసికొనుచున్న జాంబవంతుడదిగాంచి ఆ సింహమును జంపి మణిని తీసికొనివచ్చి తన కుమార్తెయగు జాంబవతికిచ్చెను. కాని మోసముచే శ్రీకృష్ణుడే ప్రసేనుని వధించి శమంతకమణిని సంగ్రహించెనని లోకములో అపవాదుకలిగెను.

తదనంతరము ఒకనాడు దండకారణ్యమునకు వేటకువచ్చిన శ్రీకృష్ణుడు జాంబవతివద్ద ఆ శ్యమంతకమణిని గాంచెను. తనపైనున్న అపవాదును పోగొట్టుకొనుటకున్నూ, మరియు త్రేతాయుగములో శ్రీరామవతారములో జాంబవంతునకిచ్చిన వరమును చెల్లించుటకున్నూ శ్రీకృష్ణుడు జాంబవంతునితో పదునెనిమిది దినములు మల్లయుద్ధముగేసి అందు జాంబవంతునోడించి శ్యమంతకమణితోబాటు జాంబవతిని వివాహమాడెను. అందువలన యిచ్చట వెలసియున్న శ్రీకృష్ణస్వామివారికి అలఘుమల్లారి కృష్ణస్వామి అనుపేరుగలిగెను. ఈ క్షేత్రపాలకుడు జాంబవంతుడు. శ్రీకృష్ణుడామణిని సత్రాజిత్తునకుజేర్చి అపవాదు పోగొట్టుకొనెను. అప్పుడు సత్రాజిత్తు శ్రీకృష్ణుని మెచ్చుకొని తనకుమార్తెయగు సత్యభామనిచ్చి వివాహముగావించి ఆమణిని తిరిగి శ్రీకృష్ణునకు కానుకగా సమర్పించెను.



అలఘు మల్లారి కృష్ణస్వామి ఆలయంలోని గరుత్మంతుని విగ్రహం.

ఇట్లుండగా, దేవతలనోడించిన గరుత్మంతుడు తనకన్న బలముగలవారు లోకమున నెవ్వరులేరని విర్రవీగుచుండెను. అంతట శ్రీకృష్ణుడు ఈ క్షేత్రమందే వాని గర్వభంగము గావించెను. దీనికి చిహ్నముగా ఈ దేవస్థానమందు షుమారు ఆరడుగుల ఎత్తుగల గరుత్మంతుని విగ్రహము ప్రతిష్టింపబడియున్నది. ఇందలి విశేషమేమనగా, తనకు కలిగిన పరాభవమును భరించలేక గరుత్మంతుడు కంటనీరు పెట్టుచున్నట్లు ఎల్లప్పుడు ఆ విగ్రహపు కనుగొలకులనుండి నీరు కారుచుండును.

పూర్వము ఇచ్చటనే 'గోమన్ని' తపముజేసి వైకుంఠమును పొందెనని పురాణప్రసిద్ధిగలదు.

ఈ దేవస్థానము దాక్షిణాత్యశిల్ప సౌన్దర్యమును చాటుచుండును. ఇందుగల ప్రతి విగ్రహము ఒక్కొక్క రసానుభూతిని కలిగించుచుండును. సౌందర్యవల్లి కరుణారసము, గరుడాళ్వారు భక్తిరసము మూలవరులు ఆనందరసము మొదలగు రసానుభూతులను కలిగించుచుండును. భారతదేశములో ఏ దేవస్థానములోగాని లేనట్టి జాంబవంత, జటాయువు విగ్రహములు యిచ్చట వున్నవి.

జమీందారీ రద్దుచట్టమునకు పూర్వము వెంకటగిరి జమీందార్లు ధర్మకర్తలుగావుంటూ ఈ దేవస్థానమునకు ఐదు గ్రామములను యినాముగాయిచ్చి పోషించుచూ వచ్చిరి. సాలుకు షుమారు రూ. 16,000 లు యిచ్చట నిత్య నైవేద్య, దీపారాధన వగయిరాలకు వెచ్చించబడుచుండెడివి. కాని యీ చట్టము మూలమున దేవస్థానమునకు ఆదాయము లేక కొన్ని సంవత్సరములు పూజా పునస్కారములు లేక మూసి వేయబడెను.

అందువలన షుమారు రెండు ఎకరముల విస్తీర్ణము కలిగిన యీ దేవస్థానము సర్ప, క్రిమి, కీటకాదులకు నిలయమైపోయెను.




మన్నారుపోలూరులోని అలఘుమల్లారి కృష్ణస్వామి దేవాలయం.

ప్రాకారములలో ముండ్లపొదలు విరివిగా పెరిగెను. దేవస్థానపు కట్టడములు శిథిలావస్థలో నుండెను.

ఇట్లు కొంతకాలము గడచిన పిమ్మట ఆంధ్రరాష్ట్ర హిందూదేవాదాయ, ధర్మాదాయముల శాఖవారు ఈ దేవస్థానపు ప్రాముఖ్యతను గుర్తించి గండవరం మొదలగు పెద్ద పెద్ద దేవస్థానములనుండి కొంత ద్రవ్యమును అప్పుగా తెచ్చి ఈ క్షేత్ర వైభవమును పునరుద్ధరింప నారంభించిరి. ఇటీవలనే కుంభాభిషేకము మొదలగు ఉత్సవములు జరిపింపబడెను. షుమారు నాలుగుసంవత్సరములనుండి దేవస్థానములో నిత్యనైవేద్య దీపారాధనలు జరుపుచున్నారు.

భారతదేశమందలి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రములలో నొకటిగా పేర్కొనదగిన యీ క్షేత్రము ప్రజాదరణలేక తన పూర్వవైభవమును కోల్పోవుచుండుట ఎంతేని శోచనీయం.

గాంధీజీ నెల్లూరుతో పరిచయం



Dear friend,
Thanks your letter.
I am averse to any
ear marking. The
best thing is to leave
the matter to my judg-
ment & discuss the
institution with me.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం విషయంలో కనకమ్మగారు వ్రాసిన జాబు గాంధిజీ జవాబు 28-2-1929

కొండవీటి రెడ్లు-నాటక కళ

(12 వ పేజీతరువాయి)

మహా వైభవంతో జరిగేవో అలాగే మన వేమారెడ్డి ఆస్థానంలోకూడ జరిగేవి.

ఈ సమయంలో రాజ్యానికి పాలగు ప్రక్కలనుంచీ కవుల్నీ - గాయకుల్నీ - వాద్య కారుల్నీ - వినోదకారుల్నీ అన్నిచోటనుంచి మహా వైభవంగా వసంతోత్సవం ముగించేవారు.

అందుకే ఆయనకు వసంతరాయ - కర్నూలి వసంతరాయ అనే బిరుదులీయ బడ్డాయి. భారావనగరంలో భోజ మహారాజెలావుండే వాడో కొండవీటి నగరంలో వేమారెడ్డి ఆలా ప్రకాశించాడు.

కళాకారులకు బహుమతులు

సంగీత సాహిత్యాలలో వినోదిస్తాయిన మన వేమారెడ్డి ప్రతిభావంతులైన కళాకారులం దర్నీ తగువిధంగా సన్మానించాడు. సంగీత సాహిత్యాలలోనూ, భరతనాట్య శాస్త్రం లోనూ పాండిత్యం కలిగిన కంచి - పాన్ని - వేరి మిందలైనవారిని సన్మానించి వేరి ఆనే నగరికి నుంటూరు జిల్లాలోవున్న వేయకల పూడి ఆనే గ్రామాన్ని దానంగా యిచ్చాడు.

ఆలాగే కంచి ఆనే దేవదాసీ వాట్యగత్తెకు ఎంచకనర్ల ఆనే గ్రామాన్ని హారణంగా యిచ్చాడు.

పాన్ని ఆనేకళాకారిణికి "పొన్నవరము" ఆనే గ్రామాన్ని జీవిత పర్యంతం, వంశపారం పర్యంగా అనుభవించేదానికి హక్కులు కలి పించాడు.

ఆయనొసంగిన దానధర్మాలను గురించీ, ఆయన విద్యాభిలాషను గురించీ, కళాపోషణ గూర్చీ స్థానికంగావున్న కొండవీటి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించివుంది. అంతేగాక, ఈ వివరాలన్నీ శాతవాహన శకం 1300 వాటి వానపల్లి శాసనంలోకూడ ఆయన ఆస్థానంలో నిరంతరం జరిగే కార్యక్రమాల ప్రణాళికలన్నీ లిఖింపబడివున్నాయి.

ఈ విధంగా ఆయన కొండవీటిరాజ్యాన్ని బహుపరాక్రమంతోనూ, ప్రకటిత విశిష్టత లతోనూ పరిపాలించారు. ఆయన అనంతరం పోలయవేమని తమ్మునికొడుకు పెదకోమటి వేమారెడ్డి రాజ్యానికివచ్చాడు.

ఈయన సంస్కృతాంధ్రకవిత్వాన్ని రెండింటిని కలిసి కట్టుగా పోషించాడు. ఈయన విద్వత్తునకు మెచ్చి, సర్వజ్ఞచక్రవర్తి అనే బిరుదుకూడ ప్రసాదింపబడింది.

ఈయన శృంగారదీపిక – సమరుకతక వ్యాఖ్యవ్రాసి దక్షిణ హిందూదేశమంతటా ప్రఖ్యాతిపొందాడు. కుమారస్వామి – సాహిత్య చింతామణి – అను అలంకార శాస్త్రాన్నిరచించి ప్రఖ్యాతి వహించాడు.

అంతేగాక "సంగీత చింతామణి", వీర నారాయణచరిత, శృంగారభూషణ బాణను. రఘునాథాభ్యుదయం - వేమభూపాలచరిత్ర - శబ్దరత్నాకరం మొదలైన అనేక గ్రంథాలను రచించాడు.

ఈ విధంగా కోమటివేమన క్రీ. శ. 1420 సంవత్సరంవరకూ పరిపాలించారు. కొండవీటి రెడ్డి సామ్రాజ్యం 1424 వరకూ పరిపాలించి అంతమొందింది.

రాజ్యంలో శాంతిభద్రతల్ని నెలకొల్పిన కాటయవేముని బావమరిదియైన మనుమకుమార గిరిరెడ్డి పరిపాలనా బాధ్యతలన్నీ కాటయ వేమనకు వప్పజెప్పి తాను మాత్రం వసంతో త్సవాలతోనూ - కవులతోనూ - కళాకారుల తోనూ నిత్యకళ్యాణంగా - పచ్చతోరణంగా కొండవీటి సామ్రాజ్యాన్ని పరిపాలించిన మన కుమారగిరి రత్నసింహాసనాధ్యక్ష - జగద్గోపాలరాయ వేశ్యాభుజంగ, పల్లవాదిత్య త్రిలిఙ్గాధీశ్వర జంబూద్వీపేశ్వర విరుదాంకి తుడు - ఈయన. బాపట్ల భావనారాయణ స్వామి దేవదాసియైన చల్లెమరుబుట్టిన లకుమా దేవియొక్క ప్రియుడు. ఆయన వద్ద సేవానిరా యున్న దొరపరెడ్డి సేవానికానుకగా లకుమా దేవిని కుమారగిరికి ఆర్పించాడు.

లకుమాదేవి

లకుమాదేవి మన కుమారగిరి ప్రియురాలి. అందాలరాణి. చక్కదనాలచుక్క. అపర నాట్య సరస్వతి. కుమారగిరి ఆస్థానంలో, కవి, గాయక, శిల్ప, చాటుధారి, మహాజనుల సూక్తి, లోక వెంకట రాయశర్మ గారు సమక్షంలో తిరుమొక్క అభినయ చాతుర్యంతో, అందచందాలతో ముగ్ధుల్ని చేస్తూ ఆస్థానమునకు ఒక నూతన శోభను చేకూరుస్తూ వుండేది.

అనేకమంది వేదపండితులకు ధనాన్నీ, వస్త్రాలను దానం చేస్తూ వుండేది. అందుకే కాటయవేమన తన రెండో భార్యంతర వ్యాఖ్యానంలో ఈవిధంగా వుదహరించాడు.

జయతి మహిమా లోకాతీతః
కుమారగిరి ప్రభో
స్సదసి లకుమాదేవీ యస్య
ప్రియా పద్మకి ప్రియా
నవమభినయం వాట్యార్థానాం
తనోతి సహస్రి ధా
వి తరంతి బహూనర్థా వర్థి
వ్రజాయ సహస్రి శః ॥

అని వ్యాఖ్యానించాడు. లకుమాదేవి క్రీ. శ. 1103-లో తన తల్లిదండ్రులకు పుణ్యావాప్తి కోసం ద్రాక్షారామక్షేత్రమునకు అఖండ దీపదానముచేసింది. దేవాలయాల్లో అనాడు అఖండ దీపాన్ని వెలిగించడం ఎంతో పుణ్య కార్యంగా యోచబడేది. ఆ కారణంచేతనే లకుమా దేవి అఖండదానంచేసి విఖ్యాతి పొందింది.

కుమారగిరి — లకుమా

కుమారగిరి లకుమాదేవులు, వసంతోత్స వంలో అతి మనోహరంగా విహరిస్తూ వుండే వారు. లకుమ తన వృత్యప్రదర్శనాలతోను, అంగసౌష్టవంతోనూ వయ్యారపు నడకల తోనూ, వన్నెచిన్నెల చూపులతోను జగజ్జే గీయమానంగా వివిధ నాట్య భంగిమలతో అజంతా సుందరిలా కుమారగిరినీ ప్రేక్ష కులనూ ముంచెత్తేది.

కుమారగిరి తన భార్యలతోపాటు లకుమా దేవితో అంతఃపుర స్త్రీలతో జలక్రీడలు ఆడుతూవుండేవాడు. ఈ క్రీడలన్నీ "గృహ రాజ సౌధంలో" జరిగేవి. కుమారగిరి - లకు మల ఆనంద భవనంకూడా ఇదే. ఈ నాటికి కొండవీటిలో - గృహరాజదిబ్బ అనే పేరుతో ఆ ప్రదేశం కుమారగిరి లకుమల చిహ్నంగా వెలుగొందుతూ వుంది. ఆనంద కేళీ విలాసాలతో ప్రేయసీ ప్రియులు ఇరు వురూ ఏకకాలంలో అనంతకాలగర్భంలో కలిసిపోయారు. ఆనాటి కొండవీటి వైభవాన్ని ఈ క్రింది విధంగా వుదహరించారు.

పరరాజ్య పరమ్ము పరిపాలవత్రీల
గొనకొని విడవాడు కొండవీడు.
పరపు-ధి రాజ్యబలముల బంధించు
గుబులైన యుక్తిశాడు కొండవీడు.
యుద్ధురాశాలకు హోమాగ్నిబుట్టించు
కొమరుమించినవీడు కొండవీడు.
చలులవిక్రమశాలి పాపసంతానరించు
కటిలారులకుతోడు కొండవీడు.

జవన ఘోటక సామంత పరపదీర
భట, నటాసేక, వాటక ప్రకటగంధ
సింధు కార్పటీ యోహన శ్రీలదనరు
కుర్మినమరావతికి కోడు కొండవీడు.

ఈ విధంగా కొండవీటి రెడ్డి సామ్రా జ్యంలో కోమటి ప్రోలయ. ప్రోలయ వేమా రెడ్డి. ఆన పోతారెడ్డి. కుమారగిరి రెడ్డి. లకుమాదేవుల సాన్నిధ్యంలో నాట్యకళా పరిస్వతి దేదీప్య మానంగా వెలుగొందింది.

కుమారగిరిరెడ్డి ప్రభువు. వసంత రాత్రియ మను నాట్యశాస్త్ర గ్రంథంరచించి లకుమా దేవి చేత ప్రయోగింపజేశారు. కొండవీటిరెడ్డి ప్రభువులైన కళాకారులకివే జోహారులు.

గ్రూప్ ఫోటోలకు
పోర్ట్రేయిట్‌సుకు
ఎన్లార్జిమెంట్లకు
పెండ్లిండ్లకు
సంఘాలకు
పథలకు
అన్నిటికి
ప్లేష్
* * * *
ఎతిరాజ స్టూడియో
యమునబిల్డింగ్సు - నెల్లూరు

రవి ఫార్మసి
ట్రంకురోడ్డు — నెల్లూరు
మావద్ద అన్ని రకములైన అధు
నాతనమైన ఇంగ్లీషుమందులు
దొరకును.
ఏజంట్లు:— డి. కె. కాండు బ్రదర్స్,
బొంబాయి.
జె. & కె. డిష్. షేప్స్, హైదరాబాద్.

మాడరన్
సైకిల్‌షాపు
ట్రంకురోడ్డు - నెల్లూరు
• • •
మావద్ద సైకిళ్ళకు - సైకిల్ రిక్షాలకు పనికివచ్చు అన్ని విధములైన పెర్లు - ట్యూబులు మన్నగు అన్ని సామానులు విక్రయించబడును

చిత్రగుప్తుని పంచాంగం

పాకిస్తాను "జహాదు" స్లోగనుమృతం, ఐక్వీగులాంమోదితం,
ఆజాద్‌కాశ్మీరు ముక్తిబొంది మనదం, బ్రహ్మపథం మారడం
పాశ్చాద్యాభ్య నిగూఢకుట్రు చెడడం,ప్రాగ్జోతి మేల్కొవడం
పంచాంగశ్రవణాని సూత్నవరమం, పండిద్ది కభ్యున్నతం

(ఏకేపము)

కొత్త గోతములు - పురి
సరసమైన ధరలు
వంక లక్ష్మీనారాయణ
స్టోర్‌హౌస్‌పేట,
(పోస్టాఫీసుప్రక్కన)
నెల్లూరు

ఇల్లు అమ్మబడును

• • •

నెల్లూరు శిఖరంవారివీధిలో పోస్టాఫీసు ప్రక్కన, ప్రస్తుతం కమలాంబిప్రెస్ వుండు డోర్ నం. 129 రు పెంకుటిల్లు సుమారు 40 అంకణముల స్థలములో సుమారు 20 అంక ణముల కట్టుబడిగల యిల్లు అమ్మబడును.

యం. రామారావు,
297, రాయలవీధి - నెల్లూరు.

శ్రీ వెంకటోరియల్ కాలేజి, 51, (మంటపాలు) ఆచారివీధి—నెల్లూరు
ఈ ఉగాది శుభసమయమున మాఅభిమానులగు విద్యార్థులకును - ఉపాధ్యాయుల కును - పురజనులకును మా శుభాకాంక్షలను - శుభాశీస్సులను తెల్పుచున్నాము.
7 పబ్లిక్ ట్యూటోరియల్ కృషిచేసి, 8-వ పబ్లిక్ ప్రవేశింపనున్నందులకును, యింకను అధికవిద్యాసేవకై శక్తినొసంగుటులను దేవుని ప్రార్థించుచున్నాము.
ఆర్ట్స్ మెట్రిక్, శ్రీ వెంకటేశ్వర మెట్రిక్, సైన్సు మెట్రిక్,
S. S. L. C తరగతులకు విద్యార్థుల యిప్పుడు చేరవచ్చును.
బాలికలకు ప్రత్యేక తరగతులు - హాస్టల్ వసతిగలదు.
వివరములకు:- టి. శ్రీనివాసరావు, (ప్రిన్సిపాల్).

రాజాజీ రామాయణం

—— శ్రీమతి కొలకుల సావిత్రి ——

ఇదివరలో రాజాజీ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ఆంగ్లంలో ప్రచురించిన రామాయణమునకు యిది ఆంధ్రీకరణము. రచన సులభశైలిలో సాగుతూ మృదుమధురంగావున్నది. ఈ కథలో నూతనాంశములెన్నో యిమిడివున్నవి. ఈ రామాయణాన్ని 'జమీన్‌రైతు' పాఠకులు ప్రతివారం చదువగలరు.

—సం. జ. సం,

ఒకనాడు ప్రాతఃకాలమున నారద మహర్షి వాల్మీకి ఆశ్రమమున కేతెంచెను. వాల్మీకి యథావిధి సత్కరించి వానింగాంచి, "సర్వజ్ఞుడవైన ఓ నారదా! ఎవడు ఈ ప్రపంచములోని వీరులలో సద్గుణ శీలుడు, ప్రజ్ఞావంతుడో తెలుప వేడుచున్నాను". అని ప్రశ్నించెను.

తన దివ్యజ్ఞానము వలన వాల్మీకి ప్రశ్నలోని భావమును గ్రహించి నారదుడు "నీవు అడిగిన వీరుడు రాముడు. సూర్యవంశమున జన్మించినవాడు. ప్రస్తుతము అతడు అయోధ్యను పాలించుచున్నాడు." అని ప్రత్యుత్తరమిచ్చెను. మరియు నారద మహర్షి శ్రీరాముని చరితము సంగ్రహముగా వాల్మీకికి తెలిపెను. రాముని చరిత మత్యంతము తన హృదయమును ఆకర్షించుటచే నారదుడు నిష్క్రమించి దీర్ఘకాలమైనను వాల్మీకి యా కథను గూర్చిన చింతను మనస్సులో పల్లే నిలిచిపోయెను.

అది ప్రాతఃకాలసంధ్యావందన వేళయగుటచే మహాముని గంగా నదీస్నానమునకు వాల్మీకి బయలుదేరెను. నది యొడ్డున పెద్ద చుండగా అతడచ్చటి సరికొత్త చెట్టుపై క్రౌంచపక్షుల జంటను ప్రేమతో ఉల్లాసముగా చూచుచు, వాడు యుండుట గాంచెను. ఆకస్మికముగా మగపిట్ట వేటగాని బాణముతగిలి క్రిందబడెను. ఆడుపిట్ట తన ప్రియుడు నేలపైబడి విలవిల తన్నుకొనుట చూచి మిక్కిలి దీనాలాపములతో శోకించుచుండెను.

వాల్మీకి ఈ విషాదమును గాంచి ఉగ్రుడై వేటకానిం గాంచి "ఓరీ! ఎంత పాపకార్యమును నొడిగట్టుకొంటివి. ప్రేమాతిశయపూరితమైయున్న యీ పక్షి దంపతులలో నొకదానిని చంపుటవలన నీవు జీవించునంత వరకు ఇల్లు వాకిలిలేక దేశసంచారివై పోదువుగాక." యని శపించెను.

కాని మరుక్షణములో వాల్మీకి తెప్పరిల్లి తా నెందులకు కోపమునకు లోనైపోయెనా యని యాలోచించి, "వాని వేటకాని శపించుటకు ఏమి హక్కు గలదు? నే నెందులకు ఉద్రేక పూరితుడనై మోసపోతిని." అని చింతించెను. తన శాపవాక్యములను ఉపసంహరించుకొనుచు తాను పలికిన లయపూరితమైన వాక్యములకు మహర్షి ఆశ్చర్యపడెను. తన విచారభావములు చక్కని శ్లోకముగా తయారగుట గమనించెను. అతడు ఇదంతయు భగవంతుని నిగూఢమైన లీలయని తలంచి ధ్యానపరుడయ్యెను.

చతుర్ముఖుడైన బ్రహ్మ వాల్మీకి ధ్యానములో ప్రత్యక్షమై, "నీవు చింతింపనలదు. నీవు శ్రీరాముని చరితము నారంభించుటకు ఈ సంఘటన నాంది గా జరిగెను. ఆ శోకము ఛందోబద్ధమైన శ్లోకముగా పరిణమించినది. ఇట్టి శ్లోకములతోనే నీవు రామకథ చెప్పగలవు. నా ఆశీర్వచనముల వలన నీవు ప్రపంచోద్ధరణకు దానిని వ్రాసి విరచింప గలవు." అని దీవించి అదృశ్యుడయ్యెను.

తరువాత వాల్మీకి యతని శిష్యగణము ఆ శ్లోకమును పలుమారు కథనము చేసి, దాని పదక్రమమును చక్కగా గ్రహించి తమ మనః ఫలకమున చిత్రించుకొనిరి. వాల్మీకి తరువాత రామాయణమును అట్టి పద్యములలో గూర్చి తన శిష్యచయమునకు బోధించెను.

ఆ విధముగా పవిత్రమైన వాల్మీకి రామాయణ గ్రంథము రచింపబడెను. భగవంతుడు, అతని సహధర్మచారిణి మానవత్వమును పొంది, మానవజీవితములోని దుఃఖములను స్వయముగా అనుభవించి, పవిత్రమైన ధర్మమును నెలకొల్పినకథను మహర్షి నిరుపమాన శ్లోకములుగా గానముచేసెను. పర్వతములునిలుచునంతవరకు, నదీప్రవాహములు పారుచున్నంతవరకు రామాయణము చిరస్థాయిగా నిలిచి మానవులను పాపములనుండి రక్షించునని బ్రహ్మ వాక్యములు యథార్థములయ్యెను.

గంగానది కుత్తరదిశయందు కోసల దేశము ప్రసిద్ధమైన రాజ్యముగా నుండెను. అది ధనధాన్యాదులచే మిక్కిలి సంపన్నమై విలసిల్లుచుండెను. దాని రాజధాని అయోధ్యానగరము. దానిని సూర్యవంశజుడైన మనుచక్రవర్తి నిర్మించెను. వాల్మీకిమహర్షి వర్ణనవలన కోసలదేశము దాని రాజధాని అగు అయోధ్యానగరము, అధునిక నగరములతో నెంచుకొనియుండిన పౌర సౌలభ్యములు కలిగియున్నను. ప్రాచీనభారతీయ నాగరికత యెంత్యున్నతదశ నొందియుండెనో తెలియజేయుచున్నది.

దశరథమహారాజు అయోధ్యానగరమునుండి రాజ్యమును పరిపాలించుచుండెను. అతడు దేవతలతో యుద్ధముచేయుటవలన అతనికీర్తి ముల్లోకములందును వ్యాపించెను. అతడు ఇంద్రుడు, కుబేరునితో సరిసమానమైనవాడు. కోసలదేశములోని ప్రజలు సంతుష్టులై, సంతృప్తులై, నీతిమంతులైయుండిరి. బలాఢ్యమగు సైన్యముచేత ఆ నగరము రక్షింపబడుచుండెను. అందుచే శత్రువులు దెందుగాని చొరబడుటకు సాధ్యము కాకుండెను.

రాజధానిచుట్టును కోటలు, అగడ్తలు ఆవరించియుండెను; సంరక్షణ సాధనములనేకములు నిర్మింపబడుటచే, శత్రువులకు అభేద్యమై 'అయోధ్య' అను పేరును సార్థకము చేసికొనెను. ['అయోధ్య' అనగా యుద్ధము వలన భేదించుటకు వీలుకానిదగునది]

దశరథునకు ఎల్లప్పుడు "సలహా" యిచ్చుటకు, రాజ్యములను నెలకొల్పుటకు మిక్కిలి సమర్థులైన మంత్రులు [illegible] మహర్షులైన వసిష్ఠుడు వామదేవుల వంటివారు, మరియు బ్రాహ్మణముఖ్యులు మహారాజునకు ధర్మము బోధించుచుండిరి. [illegible] [illegible] సమర్థవంతమగు ధర్మ పురంధరులచేతను పరివృతుడైన దశరథమహారాజు పాలించుచున్న సూర్యునివలె ప్రకాశించుచుండెను.

అనేక సంవత్సరములు శాంతముగా గడచిపోయెను. దశరథునకు దుఃఖకారణ మొండు గలదు. అతడు పుత్రవిహీనుడు. వంశాభివృద్ధి ప్రారంభమున శోకమాపదలేదు. సంతానము కొఱకు అశ్వమేధయాగము చేయవలెనని తలంచెను. తన మతగురువులతో సంప్రదించి వారి అభిప్రాయము మేరకు ఋష్యశృంగ మహర్షిని యజ్ఞము జరిపించుటకు రావించెను. యజ్ఞకార్యము వైభవమైనది. అప్పటి రాజులతో పలువురు ఆహ్వానింపబడిరి.

యాగములు జరిపించుట సామాన్యమైన పనికాదు. యజ్ఞము జరుపబడు ప్రదేశము, బలిపీఠ నిర్మాణము శాస్త్రప్రకారము సర్వ నిబంధనలకు లోబడియుండెడిది. శాస్త్రబద్ధమగు నిర్మాణమొనర్చుటలో దోషమున్న అనుభవజ్ఞులు పెక్కుమంది గలరు. ఈ యాగములకు నూతనశిబిర నిర్మాణము, వేలకొలది వచ్చు ప్రజలకు వసతిసౌఖ్యములు, రాజపుత్రులు, మహర్షులు లోనగు వాహ్వానితులకు నాతిథ్య వినోదములు నావశ్యకాంగములు.

పూర్వ కాలమందలి యజ్ఞములు ప్రస్తుతము ప్రభుత్వమువారు సాహాటము జేర్పునవు పథిలు పరిదర్శనముల వలె నుండెడివి.

యజ్ఞక్రతువులన్నియు శాస్త్రములలో చెప్పబడినట్లు పొల్లుపోక సర్వనిబంధనలతో ఏర్పాటు చేయబడుచుండెను.

అయోధ్యలో యాగము జరుగుచున్న కాలమునకే దేవలోకమున దేవతలు సభచేసిరి. దేవతలు బ్రహ్మదేవునితో "రాక్షసరాజైన రావణునకు నీవు ప్రసాదించిన వరశక్తిచే మనిందరి మాకు చెప్పనలవికాని బాధను, కష్టమును కలిగించుచుండె" నని మొరపెట్టుకొనిరి. మరియు "రావణుని జయించుటకాని సంహరించుటకాని మా శక్తి కతీతమైయున్నది. వరదానమువలన రక్షితుడగుటచే నతడు క్రూరుడై, స్త్రీలపై సహితము దౌర్జన్యము చేయుచు పెచ్చుపెరిగియున్నాడు. ఇంద్రుని పదభ్రష్టునిగా జేయుట యతని వాంఛ. కావున మీరు రావణుని సంహరించుటకు వాని గర్వాతిశయ్యమును దుదముట్టించుటకు యుక్తి మార్గమును కల్పింపగలందులకు మీపై దృఢ విశ్వాసముతో భారము వేయుచున్నాము," అని విన్నవించుకొనిరి.

బ్రహ్మ యాలోచించి యొక మార్గమును కనిపెట్టెను. రావణుడు దేవతల వలనగాని, అసురుల వలనగాని, గంధర్వాదుల వలనగాని మృత్యువు పొందకుండునట్లు తాను వాగ్దత్తము చేసియుండుట జ్ఞప్తికివచ్చెను. గర్వపూరితుడైన రావణుడు మానవులను మఱచిపోయెను. తన రావణుడు మానవులను స్వీయప్రజ్ఞకు తక్కువవారని యెంచెను గాబోలు! అందుచే మానవులచేతులలో చావుకలుగునట్లు వరమునడుగుట అవసరమని తలంపలేదు. బ్రహ్మ ఇట్లు వరమందుండు లోపమును చెప్పుటవలన దేవతలు ఉత్సాహపూరితులై విష్ణుమూర్తిని దర్శించిరి. వారందఱు సంపూర్ణముగా మొరలిడి దాసోహమై రావణుని, అతని దుర్మార్గములను తుదముట్టించుటకుగా మానవుడై జన్మింపమని యాచించిరి.

శ్రీమన్నారాయణుడు వెంటనే దేవతల కోరికను మన్నించి, భూలోకమున సంతానము కొఱకు యాగము జరుపుచున్న దశరథునకు నలుగురు పుత్రులుగా జన్మించెదనని అభయమిచ్చెను.


దశరథమహారాజు యాగము జరుగుచుండెను. యజ్ఞ గుండములో నేయి ప్రస్ఫురింపగానే అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లెను. ఆ జ్వాలలనుండి ప్రచండమార్తాండునివలె తేజస్సుతో నొక మహత్తరమైన యాకృతి బంగారుకలశమును చేతబూని బయల్వెడలెను.

ఆ యాకృతి దశరథుని పిలిచి, "దేవతలు నిన్ను అనుగ్రహించి నీ ప్రార్థనలను మన్నించిరి. దేవతలు పంపిన పాయస మిదిగో — నీ పత్నులు ఈ అమృతతుల్యమైన పాయసమును సేవించిన నీకు పుత్రులు ప్రసాదింపబడుదురు". అని వాక్రుచ్చెను.

అంతులేని సంతోషముతో దశరథుడు బిడ్డను పొందినట్లుగానే ఆ పాత్రను గైకొని యందలి పాయసమును తన ముగ్గురు భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పంచిపెట్టెను. కౌసల్య పాయసములోని యర్ధభాగము త్రాగిన తరువాత దశరథుడు మిగిలిన సగములో నర్ధభాగము సుమిత్ర కొసంగెను, ఆ మిగిలిన యర్ధభాగములోని సగము కైకేయి త్రాగిన తరువాత ఇంకను మిగిలియున్న దానిని మరల సుమిత్ర కొసంగెను.

భిక్షుకుడు పూర్ణభాండము దొరికినట్లు ధనినిగాంచి ఆనందపరవశులైనట్లు దశరథుని భార్యలు సంతుష్టులయిరి. కొలది కాలమునకు వారందఱు గర్భవతులైరి. (సశేషము.)

మా భోక్తలందరికి ఉగాది అభినందనలు



KOMALA VILAS
(Boarding & Lodging)

★

రుచికరమైన గృహవంటకాలు -
పరిశుభ్రమైన వాతావరణం -
చక్కని వడ్డన, మంచి ఆదరణ.
మా ప్రత్యేకతలు

కోమలవిలాస్
(భోజన హోటల్)
ట్రంకురోడ్డు—నెల్లూరు.

★

ప్రొప్రైటరు . వి. యస్. వెంకటాచలం
టెలిఫోను : 105.

ఆఫ్‌సెట్ బ్లాకులు,
లైన్ బ్లాకులు, త్రివర్ణబ్లాకులు,
రబ్బరు స్టాంపులు.
*
మున్నగునవన్ని
తృప్తికరంగా చేసి యిస్తాము



న్యూటన్ & కంపెనీ
(High Class Block Makers)
80, వాలాజారోడ్డు — మౌంటురోడ్డు,
మద్రాసు - 2.

పెరుమాళ్
ఫ్యాన్సీస్టోర్సు
★
పిల్లలకు - పెద్దలకు
ఆడవారికి - మగవారికి
అందరికీ కావలసిన
ఫ్యాన్సీ సామానులన్నీ
వున్నవి.
పిల్లలకు మంచి ట్రయిసికిల్సున్నవి
* * *
విహారయాత్ర సినిమా ఎదుట
ట్రంకురోడ్డు — నెల్లూరు

గురజాల డి॥ ము॥ కోర్టులో
S. C. 670 of 54. E. P. 418 of 56.
బొప్పూడి రామయ్య —వాది.
కొక్కెర యల్లమంద —ప్రతివాది.

గుంటూరు డిస్ట్రిక్టు వినుకొండ తాలూకు కొండ్రముట్ల గ్రామంలో ప్రతివాది తా॥ జప్తుఅయి వేలము కావలసిన స్థిరాస్థి డి॥ నెం 345/18-A రు రూ. 2-4-0 లు శిస్తుగల య 2-97 ట్లలో 1-వ ప్రతివాది జాయింటు సగం హక్కు య 1-48½ ట్లు శేకి మెరక. సర్కారుపాట రూ. 500/- లు. వేలము వాయిదా 15-4-1957 తేది.

—బి. వి. అప్పారావు-వాదిఅడ్వకేటు.

యడ్లపల్లి గోవిందుశెట్టి
నెం. 278, స్టోన్‌హౌస్‌పేట,
నెల్లూరు.

1. వ్యవసాయ సంబంధమైన పారలు, కత్తులు, గడ్డపారలు, బకెట్లు.
2. సూపర్ ఫాస్ఫేటు 16 · 18% N. Parrys 224 lbs.
   ,, ,, అల్వాయి 224 T.C.
3 కాకినాడ జ్యూపిటర్సువారి బోన్‌మీల్ 224 lbs.
4. కాకినాడ జ్యూపిటర్సువారి ప్యాడిమిక్చర్ కామధేనువు మార్కు 224 lbs.
5. Gri, Crushed Bon's jelley sinews.
6. అమ్మోనియా మిక్చర్‌పా. 160-26 % N.
7. యూరియా 46 % N. 112 పా.
8. ఆముదపు పిండి 160 పా. వేపపిండి, శనగపిండి, వగైరాలు.
9. ప్రశస్తమైన గైగీ కంపెనీవారి పురుగులు, ముడతలు, వగైరాలకు మందులు.

ఆస్‌బెస్టాస్ శిమెంటురేకులు
టింబరు
మావద్ద అన్నిసైజులలోను శ్రేష్ఠమైనవి, మిక్కిలిగట్టిదనమైనవి లభింపగలవు
— స్టాకిస్టు —
వాకిచర్ల పిరయ్య శెట్టి
సంతపేట ఫోను నెం. 143 నెల్లూరు

ఈస్టరన్ ఎలక్ట్రిక్ స్టూడియో, ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఇచ్చట సరసమైన ధరలకు చక్కని పనితనముతో మీరు కోరినవిధముగా ఎన్‌లార్జిమెంట్లు, ఫోటోలు సకాలమునకు అందముగా తయారుచేసి ఇవ్వబడును. మరియు నెగటివ్ కెమేరాలు, రోలుఫిల్ములు, పేపర్సు వగయిరా ఇచ్చట దొరకును. గెజెట్టు ఫోటోడీలర్సు.

—ప్రొప్రయిటరు:- కె. సుందరాచార్యులు.

కంట్రాక్టరు

*****

రచయిత : శ్రీ సోమారెడ్డి

*

ఏమయ్యా! ఎవరవునీవు
ఏంపనిమీద యిటువచ్చావ్?

ఏముందండి, ఏంలేదండి
ఏదోపనివుండొచ్చానండి.

త్వరగా చెప్పపోవాలయ్యా!
దొరగారొస్తా రిపుడే.

* * *

సప్లయి చేసేవాళ్లను దూరిన (ఫ్యాక్)

సార్!

సిప్లయిఎందుకు పోపదవా.

* * *

ఏమయ్యా "చుప్‌చాప్" గవుంటే
ఎట్లా ఏమిటో చెప్పయ్యా.

ఏంలేదండి. ఇరుగుపొరుగున,
ఈ వారంలో, ఈ పక్షంలో
మరణించే వారున్నారేమో
మాట్లాడ్దామని వచ్చానండి.
పాడికొయ్యలు, ప్రమిదలు, తైలం,
పిడకలు కట్టెలు, చేనిశ్రాద్ధం,
శవవాహకులను సప్లయిచేస్తా.
నామి కేషనల్ వర్కులంటే అది
నాకు "సిఫారస్" చేయించండి.

నీవెవడవురా? ఉన్మత్తుడవా?
నీ తలపండు పగుల!
నడువడుముందు గేటవతలకు
నడుమువిరగ తన్నిస్తా.

ఏమిటిస్వామీ! తన్నదమేమిటి
ఎందుకంత ఆగ్రహము.
చావక ఎవ్వడు ప్రపంచమందు
శాశ్వతముగ ఉంటాడు?
చచ్చినపిదప దేవుణ్ణయినా
క్షణంనిల్చుకొన బోరుగదా?
స్మశానానికి తీసుకపోను
సామగ్రులన్ని జరపాలా?
తప్పకుండ మరి ఖర్చుపెట్టక
ధనముకొంత బడ్జెట్‌లో.
ఎప్పుడేమవను, డేటాగట్టి
చేస్తారుగదా! ముందుగస్వామీ.
అటువంటిది ఏదైనావుందని
అడుగుట తప్పాస్వామీ.

అయ్యా! అయితే ఇదిగోయిటురా
ఆ దర్శిలో కూర్చో.
వినయ విధేయత చేసంజాస్తే
విద్యావంతుడవలె నున్నావే,
అయిసూర్లయినా పాయిసూర్లయినా
అండెవరైన నీవున్నారా!
తిరుపతికొండ వెంకయ్యయినా
లేకు తర్కం చేస్తాడా!
ముందుపుమాటలో వస్తేనే
మెడవంచి నెత్తినెక్కిస్తాడు.
ప్రజాస్వామ్యమున రూకమూటల
బలముంటేనే పనివుంటది.
కృపానిధిగ లాభించేమ
వచ్చినదారిన పోవయ్యా.

—

వెలుగులోని వ్యక్తులు

(12 వ పేజీ తరువాయి)

మిసరో, తొక్కిన అన్నిటా నూటికి నూరుపాళ్లు కాంగ్రెసీయుడు, సామాన్యప్రజా సేవాభిమాని, ఉదారుడు, పమిడిశెట్టి పిచ్చయ్య నాయుడు.

రాఘవయ్య

పార్లమెంటు ఆ ధ్యక్షత్వం పోయి, కాంగ్రెస్ పునరుజ్జీవనానికి తన 'థీసిస్' (సిద్ధాంతం) చెరనిచెట్టినారుతేరనే చెంగతో త్రికాదిగా మారిన వ్యగ్రోత్సాహి, పత్రికా కంగారి మాజీ శిష్యుడు, మాజీ పార్లమెంటరీ కార్యదర్శి వెన్నెలకంటి రాఘవయ్య

ఆనం సంజీవి

ఏ. సి. గూర్పు నేపథ్య రాజకీయ సైన్యాధ్యక్షుడు వుత్సాహి, సామదాన భేద దండోపాయాలతో వ్యతిరేకులను గెల్వాలనుకొనే చతురుడు, ఆనం సంజీవరెడ్డి.

కావిరెడ్డి వెంకయ్య

వేడివేడి, ఉడుకుడుకు, చురచురా, చిరిబిరి, గరంగరం తాజారాజకీయవార్తలకు, నిమ్నోన్నతస్థాయి చర్చలకు, బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రమైన ట్రంకురోడ్డులో, నవజాతీయ వార్తా ప్రసారణయంత్రంగా అయాచితంగా వుపకరించేవ్యక్తి, మసాలశిల్లి కామిరెడ్డి వెంకయ్య.

దివి కొండయ్య

ప్రజాపార్టీనుండి మంచిసమయంలో విముక్తినొంది, అధికారలబ్ధితో ప్రజాసేవ చేసే షిస్తున్న ఆశ్వర్దదళపన్ని ధుడు దివి కొండయ్య.

హనుమంతరావు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోడు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యత్వంకలిగి, ప్రింటరు అసోసియేషన్ వుపాధ్యక్షపదవినిగూడా పోయులేక వదలలేక బాధపడే నిర్వికారుడు, ట్రంకురోడ్డు అటు ఇటు పచార్ పాత కాంగ్రెస్‌వాది మన్నేపల్లి హనుమంతరావు

మొహిబుల్లా

నిండుకుండ, అధికార దర్ప రహితుడు, అద్వైతవ్య పరిపాలకుడు, కలెక్టరు మొహిబుల్లా.

నారాయణరావు

రాత్రింపవళ్లు కలెక్టరాఫీసు మస్థిరనివాసి, అధికార కార్య నిమగ్నుడు, మాటల చమత్కృతిలో ఎవ్వరికీ దొరకని పాదరసం, కార్యభారంలో కవిత్వసారాన్ని మేళవించి, "తప్పించుక తిరుగువాడు ధన్యుడుసుమతి" పద్యానికి అర్థతాత్పర్యాలు విశదీకరిస్తున్న హుజూరుశిరస్తదారు కొలకుల నారాయణరావు బి.ఎ.,బి.యల్., ఎఫ్. ఆర్. ఇ. యస్. (లండన్)

సేత్

అధికార కార్య కలాపాలకంటే, సభా సంగీత నృత్యకళా కార్యకలాపాలన్న వుత్సాహపడే చురుకైన యువఅధికారి, వచ్చీరాని తెలుగులో అనర్గళంగా వుపన్యసించే ధైర్యంగలిగిన ఉత్తరప్రదేశీయుడు, త్వరలో కలెక్టరుపదవికి వరింపబడనున్న గూడూరు సబ్‌కలెక్టరు ఎ. కె. సేత్.

సుబ్బారావు

మెతక మనిషి, దేనినైనా సంకల్పమున్నా చేయలేని మృదుత్వం, అధికార నీతిలో నిప్పులాంటి కీలంగల నెల్లూరు తాసిల్దారు, ఏ. సి. సుబ్బారావు

—

ఎన్నికలు:సమీక్ష

కాంగ్రెస్ బలం; ప్రతిపక్షాల స్థితి

మన దేశానికి స్వాతంత్ర్యం సమకూరిన పిమ్మట రాజ్యాంగచట్టంలో నిర్దేశించిన ప్రకారం రెండవదఫా జనరల్ ఎన్నికలు జరిగిపోయినవి. భారతీయులు స్వాతంత్ర్యాన్ని పొందిన పిమ్మట, దానిని వారు స్థిరపరచుకొని అవాంతరాలు లేకుండా నిర్వహించుకొంటూ స్వపరిపాలనకు అర్హులనిపించుకోగలరా అని సందేహాలు వెలిబుచ్చినవారు లేకపోలేదు. ఈ సందేహాలకు ఆ రోజుల్లో కనపించినవి రెండు కారణాలు.-1. దేశవిభజన ఫలితంగా చెలరేగిన మతోన్మాదం. 2. సంస్థానాధీశ్వరుల సమస్య. మనం యీ రెండు విషమ పరిస్థితులను ఎదుర్కొని, నిలబడి, విజయం సంపాదించడమే గాకుండా, ప్రజాస్వామిక పద్ధతుల్లో వ్యవహరించుటకుకూడా కృతనిశ్చయులమై వున్నట్లు రెండు జనరల్ ఎన్నికల ద్వారా రుజువు చేశాము.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రకారం వయోజన ఓటింగ్ పద్ధతి ప్రవేశ పెట్టడమును ఆక్షేపించిన వారుకూడా వున్నారు. నూటికి 20 మందికన్నా అక్షరాస్యులు లేని భారత దేశంలో యీ పద్ధతి ఎంతవరకూ జయప్రదమౌతుంది అని కొందరు భయాందోళనలు వెలిబుచ్చగా అట్టి ప్రమాదకర పరిస్థితులు యేర్పడుటకు అవకాశం లేదనికూడా యీ రెండు ఎన్నికలు నిరూపించినవి. కాని అంతటితో ప్రజల బాధ్యత తీరిపోలేదు. వారు మున్ముందు యెక్కువ మెలకువతో వ్యవహ-

శ్రీ

గండికోట వెంకటేశ్వర్లు

రించవలసిన రోజులు రానున్నవి. దేశ స్వాతంత్ర్యమునకు స్థిరత్వం సమకూరినట్లు చెప్పవచ్చు కాని అంతరంగిక రాజకీయముల్లో నేను దేశం సంధికాలంలో ఉన్నది. అనగా దేశ పరిపాలనా బాధ్యత ఏ పార్టీకి అప్పగించాలి, ప్రత్యామ్నాయ ప్రభుత్వమునకు అర్హులుగా యే పార్టీని ఎంచుకోవాలి- అన్నది మనలను ముందు ముందు ఎదుర్కొనబోవు ప్రశ్న. దీనిని గూర్చి కాంగ్రెస్ హైకమాండు ప్రతినిధి ఒకరు నొక్కి చెప్పినట్లుకూడా న్యాయశీల్తి వార్త. ఆ ప్రతినిధి అభిప్రాయం ప్రకారం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు గూర్చిమేగాక, ఇండియాలోని ప్రజాస్వామిక విధానం తీరు తెన్నులు కూడా రాబోవు ఐదేండ్లలో నిగ్గయించబడగలవు. ఈ సమస్యను గూర్చి పాలకపక్షమైన కాంగ్రెసుతో బాటు, ఇతర ప్రజాస్వామిక పార్టీలుకూడా తీవ్రంగా ఆలోచించి, ప్రజల్లో తదనుగుణమైన విజ్ఞానమును, చైతన్యమును రేకెత్తించుట అత్యవసరము.

స్థూలదృష్టిలో కాంగ్రెస్ పార్టీని యీ రెండవ సాధారణ ఎన్నికల్లోకూడా తిరిగి అధికారములోకి పంపినట్టు పేర్కొనవచ్చు. కాని దానిపట్ల ప్రజల్లోగల అభిప్రాయం ఏమిటి? అను ప్రశ్నను గూర్చి కూడా ఆలోచించవలసి ఉన్నది. ఉదాహరణకు ఒక నియోజక వర్గంలో గెలిచినపార్టీ అభ్యర్థి, ప్రత్యర్థులందరి ఓట్లకన్నా ఎక్కువ ఓట్లతో గెలిచినప్పుడే అత్యధిక ప్రజలు ఆపార్టీకి అండగా ఉన్నట్లు లెక్కించవలసి ఉంటుంది. ఈ దృష్టితో చూచినపుడు కాంగ్రెస్ పార్టీకి లోగడ ఎన్నికల్లోకాని, యీ ఎన్నికల్లోకాని యితర పార్టీలన్నిటికి కలిసివచ్చిన ఓట్లకన్నా ఎక్కువ ఓట్లు రాలేదు. మొదటి జనరల్ ఎన్నికల్లో దేశమంతటా పోలైన ఓట్లలో కాంగ్రెసుకు నూటికి 43. 685 ఓట్లు మాత్రమే వచ్చినవి. నేటి ఎన్నికల ఓటింగు వివరములు పూర్తిగా తెలియలేదు కాని, పరిస్థితిలో అభివృద్ధి సూచనలు కనుపించుటలేదు: దీనికి తోడుగా కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ కేరిట పోలయిన ఓట్లకన్నా కాంగ్రెసుకు హెచ్చు ఓట్లు లభించినప్పటికీ, ప్రభుత్వం నెలకొల్పుటకు అవసరమైన సీట్లుసంపాదించలేక పోయింది. ఒరిస్సాలో అత్యధిక స్థానాలు లభించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెలకొల్పుటకు అవసరమైన బలం సమకూరలేదు. పై రెండు రాష్ట్రాల్లోను కాంగ్రెస్ వ్యతిరేక ప్రభుత్వాలు యేర్పడనున్నవి. మొదటి జనరల్ ఎన్నికల తర్వాత కేరళంలో యేర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 2 సం॥ల తర్వాత ఓడిపోవడం, తిరిగి ఎన్నికలు జరిగిన మీదట ప్రజా సోషలిస్టుపార్టీ ప్రభుత్వం ఏర్పడ్డం, అది ఓడింపబడిన పిమ్మట మరలా కాంగ్రెస్ పార్టీ అధికారానికి రావడం, దాదాపు సంవత్సరం క్రిందట అదికూడా ఓడిపోయినందున ఆ రాష్ట్రం ప్రెసిడెంటు పరిపాలన క్రింద ఉండి పోవడం జరిగింది. ఆదేవిధంగా రాజస్థాన్‌లో కూడా కొన్నాళ్ల పాటు కాంగ్రెసేతర ప్రభుత్వం జరిగింది. మిగతా రాష్ట్రాలన్నిలోను కాంగ్రెస్ యథేచ్ఛగా పరిపాలన సాగిస్తూవచ్చింది.

నేటి ఎన్నిల పర్యవసానంగా కేంద్రంలోను, కేరళ ఒరిస్సారాష్ట్రాలు మినహా 11 యితర రాష్ట్రాల్లోను కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారం చేపట్టగలవు. కాని లోగడవలె గాక అనేక ముఖ్యరాష్ట్రాల్లో ప్రతిపక్షముల బలంకూడా పెరగడం యీ ఎన్నికల్లో గమనించతగిన విషయం. ఉదాహరణకు భారత యూనియన్ రాష్ట్రాలలోకల్లా పెద్దదైన ఉత్తర ప్రదేశ్ శాసన అసెంబ్లీలోని 431 సీట్లలో కాంగ్రెసుకు 383 సీట్లు, ప్రతిపక్షాలన్నింటికి కలిసి 48 సీట్లుమాత్రమే ఉండేవి. నేడు ఆ అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 286 స్థానాలు కాగా ప్రతిపక్షముల బలం 144 స్థానాలకు పెరిగింది.

రెండవ పెద్దరాష్ట్రంగా పరిగణించతగిన బొంబయి ద్విభాషా రాష్ట్రంలోకూడా కాంగ్రెస్ బలం 391 నుండి 232 కు తగ్గింది. ప్రతిపక్షాలబలం 74 నుండి 160 కి హెచ్చింది.

మూడో స్థానం ఆక్రమించే బీహారులో సయితం పాలకపక్షమైన కాంగ్రెస్ పార్టీ సీట్లు 233 నుండి 204 కు తగ్గిపోగా ప్రతిపక్షాల సీట్లు 85 నుండి 102 కు పెరిగినవి.

ఈ విధంగానే అస్సాం, మైసూరు, పంజాబు, పశ్చిమబెంగాలు రాష్ట్రాల్లో ప్రతిపక్షాల బలం పెరిగింది.

దేశంమొత్తంమీద గల 13 రాష్ట్రాల్లోను

—కొరవ 23 పేజీలో

కర్నూలు నియోజకవర్గంనుండి లోకసభకు ఎన్నికైన

హాజీ ఉస్మాన్ అలీఖాన్



ఇంజనీరింగు పట్టా పొంది, చిన్న వయస్సులోనే మక్కా యాత్ర చేసి హాజీ అయ్యారు. మద్రాసు సిటీ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, అనేక ప్రజాసంస్థలలో పనిచేస్తున్న వ్యక్తి. ఈన లేబర్ కార్మికులపట్ల ఎంతో వుదారంగా వ్యవహరిస్తూ, వారి అభిమానాన్ని చూరగొన్న యజమాని. ఇదేగాక ప్రతినెలా బీద విద్యార్థులకు కుల మత భేదాలు లేక రూ 500/-ల స్కాలర్ షిప్పులు ఇస్తున్న విద్యాభిమాని. వీటన్నిటికీ మించి మతాతీత దృక్పథంగల ముస్లిము కావడం చెప్పుకోదగిన విషయం. వీరిలోక్ సభ సభ్యత్వం కర్నూలుకే గాక, నెల్లూరు మండలీయులకుకూడా వుపకరిస్తుందని ఆశిస్తాం. ఆంధ్రజిల్లాలనుండి ఏకైక ముస్లిముగా ఎన్నికైన వీరికి మా అభినందనలు.

ఉగాదినాడు
మా ఖాతాదారులకు
అభివందనములు.
* * *
శ్రీ వాణీ బుక్ డిపో
పబ్లిషర్సు, బుక్ సెల్లర్సు & స్టేషనర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్
(స్థాపితము : 1923)
ప్రధానకార్యాలయం-మచిలీపట్టణము
సేవింగ్సు డిపాజిట్లు
మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీల యందును సేవింగ్సుడిపాజిట్లు 31-8-57 తో గుజస్తు యగునట్లు, యీ దిగువ నుదహరించిన వడ్డీరేట్లకు 3 నుండి 4 మాసముల పరిమితికి తీసుకొనబడును.
(1) రు. 1000/-లు, ఆపై మొత్తములకు నూటికి సం॥కు రు 3/-ల చొ॥
(2) రు. 5000/-లు ఆపై మొత్తములకు నూటికి సం॥కు రు 3-4-0 ల చొ॥
(3) రు. 10,000 లు, ఆపై మొత్తములకు నూటికి సం॥కు రు 3-8-0 ల చొ॥
(4) రు. 25,000 లు, ఆపై మొత్తములకు నూటికి సం॥కు రు 3-12-0 ల చొ॥
(5) రు. 50,000 లు, ఆపై మొత్తములకు నూటికి సం॥కు రు 4/-ల చొ॥
—పెలెశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., బి. ఏ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.

నూటికి నూరుపాళ్లు సంతృప్తి!

గోల్డ్ ఫ్లేక్
ప్లేయర్సు
విల్సు
సిజర్సు
క్యాప్‌స్టన్
బర్కిలీ
ప్యాసింగ్ షో
స్టార్
గినీగోల్డు

★

ఇంపీరియల్ టొబేకో కంపెని వారి ఏ సిగరెట్టు పీల్చినా మీకు నూటికి నూరుపాళ్ళు తృప్తి అని మేము చెప్పనవసరము లేదనుకుంటాము.

★

పై సిగరెట్లు పీల్చువారందరూ "హేవిళంబి" సంవత్సరం అంతయు ఆనందసాగరములో నుందురుగాక !

నేషనల్ ట్రేడింగు కార్పొరేషన్
పెద్దబజారు — నెల్లూరు
హెడ్డాఫీసు : భారత్ బిల్డింగ్సు - మౌంట్‌రోడ్డు-మద్రాస్

*** వివేకోదయం ***

*** నిర్మల ***

ఆ కాలంలో అక్కడక్కడ కనిపించే నక్షత్రాలుకూడా అదృశ్యమైనవి. మబ్బులు ఒక్కొక్కటే అల్లుకు పోతున్నాయి. సీతాపతి మేడమీదనే పచార్లు చేస్తున్నాడు. అతని హృదయంలో మధురమైన భావాలు ఉదయిస్తున్నాయి. మనస్సులో తియ్యని ఊహాలు కోటలు కడుతున్నాయి. విశాలమైన తన భవనం చుట్టూ గర్వంగా నిలబడ్డ ప్రాకారం వైపు చూశాడు. అవతలకోట గోడవరకు చీకటిని చీల్చుకొంటూ కన్పిస్తోంది.

ఒక్క సంవత్సరం నుండి సీతాపతికి వివాహ ప్రయత్నం జరుగుతోంది. ఆ ప్రాంతంలో సీతాపతి కోక జమీందారని అనొచ్చు. ఎనిమిది వందల ఎకరాల పొలం ఉంది. ఫలవృక్షాలు ప్రత్యేకం గాఉన్నాయి. పట్టణంలో ఉన్న నాలుగు పెద్దమేడలు, స్వగ్రామంలో ఉన్న బ్రహ్మాండమైన భవనమున్న స్వంత ఆస్తులు.

ఉన్న చెల్లెలికి లక్షరూపాయలు కట్నం ఇచ్చి అట్టహాసంగా పెళ్ళిచేశాడు. తన పెళ్ళికి కనీసం ఆ లక్షరూపాయలైనా కట్నంగా వచ్చితీరుతాయని అతనికి తెలుసు.

సీతాపతి ఆలోచించాడు. ఎంత త్వరగా పెళ్ళిచేసుకొంటే అంత మంచిదని అతనికి తోచింది. పట్టణంలోఉన్న నాలుగు మేడల్లోనూ మూడే అద్దెలకిచ్చబడినవి. నాల్గోమేడ తాను వెళ్ళినప్పుడు బసచేయడానికట్టే ఉంచాడు.

సీతాపతికి గొప్ప గొప్ప ఆలోచనలున్నవి. అతడు అర్థశాస్త్ర విద్యార్థికనుక తానూ తన కుటుంబం బాగుపడడానికి చక్కని ప్రణాళికను తయారు చేసుకొన్నాడు.

తన ప్రణాళిక ప్రకారం తనకింకా పదేను భవనాలు కావాలి. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, హైదరాబాదు, శ్రీనగర్ వంటి ముఖ్య నగరాలలో ఆ భవనాలుండాలి. ఒక్కొక్క పట్టణంలోనూ అద్దెలకిచ్చినవి పోగా తాను వెళ్ళినప్పుడు బసచేయడానికి ప్రత్యేకంగా మేడలుండాలి. పెద్ద పెద్ద సంస్థానాధీశులంతా అలాగే ప్రత్యేకమైన బంగళాలుంచుకొంటూ ఉంటారు. తానూ ఆ స్టేటస్‌కు వచ్చినప్పుడే గౌరవం పెరుగుతుంది అనుకొన్నాడు.

తన ఫేమిలీ రాయల్ ఫామిలీలాగా సంఘానికి కన్పించాలి. పెళ్ళి అయిన వెనుక తన స్వంతభవనాలలోని పాత ఫర్నిచరంతా మార్చి క్రొత్తవి తెప్పించాలి. స్వగ్రామంలోని భవనాన్ని మాత్రం దేవేంద్ర భవనంగా మార్చివేయాలి. మేడమీద రెండు తూగుటుయ్యెలలను పెట్టించాలి. పడక గదిలో ఇప్పుడున్న మంచాలను మార్చివేయాలి. ప్రతి గదిలోనూ నిలువెత్తు అద్దాలను పెట్టాలి. డ్రస్సింగ్ రూము వైశాల్యాన్ని మరికొంచం పెంచాలి. చెప్పులుంచుకోవడానికి ఇప్పుడుండే స్టాండు చాలదు. ఎంత మంచిదైనా కారుతోపాటుగా ఒక చిన్న జీపు, ఒక మోటారు సైకిలూ ఉండితీరాలి.

పొలాలవెంట తిరగడానికి గుఱ్ఱం ఉంటే మంచిది. వ్యవసాయానికి సంబంధించిన వ్యవహారానికంతా మరో కొట్టు కట్టించాలి. అలాంటి కొట్టు పొలంలో ఉండాలి. కానీ ఆ బర్రెలు పెయ్యలు న్యూసెన్సంతా స్వంత భవనంలో ఉండ కూడదు. ఒక శ్రైబ్రరీ రూము, రెండు డ్రాయింగ్ రూములు, నాలుగు గెస్టు రూములు, ఒక స్టడీరూము, ఒక స్టోర్ రూము, తప్పని సరిగా ఉండాలి. డైనింగ్ హాలు అమోఘంగా ఉండాలి. కిచెన్ రూము ఉన్నచోటు తెలియరాదు సరికదా పొగే కన్పించరాదు.

సీతాపతి ఆలోచనలు విస్తృత మౌతూనే ఉన్నాయి. ఉత్తర దిక్కుకేసి దృష్టిని సారించాడు. గోడ క్రిందుగా ఏదో వెలుతురు కన్పించింది. రాత్రి పన్నెండు గంటల సమయంలో గోడప్రక్కన అగ్గిపుల్ల వెల్గించేదెవరై ఉంటారు? ఎవరూ కన్నం వేయడం లేదుగదా? ఏమో కాలాన్ని నమ్మడం కష్టం. కలిమిగల వారిని అకారణంగానే ద్వేషిస్తున్నది లోకం. దాచిపెట్టబడిన సొమ్మును దోచుకోవడంలో తప్పు లేదంటున్నారు ధర్మాత్ములు. తన భోషాణంలో ఎంత లేదన్నా మూడు లక్షలు మూలుగుతున్నాయి. నగానట్రా పాత చిరుమానం నాలుగేల పదనుకైనా ఉంటాయి.

సీతాపతి గబగబా మేడమీంది క్రిందికి దిగాడు. మేజాసొరుగులోని పిస్టల్ చేతికందుకున్నాడు. టార్చిఫోకస్ చేసుకుంటూ గబగబా గేటుదాటుకొని ఉత్తరంవైపు ప్రాకారం గోడప్రక్కకు వెళ్ళాడు. ఆ టార్చి వెలుగులో అతడు ఇద్దరిని చూచాడు.

ఒక స్త్రీ.

ఒక పురుషుడు.

ఆమెవయస్సు పద్దెనిమిది వుండవచ్చు.

అతనివయస్సు పాతిక కావచ్చు.

ఆ ఇద్దరూ లేచి నిలబడ్డారు.

సీతాపతినిచూచి తలలువంచుకున్నారు.

"నీవటరా బుచ్చిగా" అన్నాడు సీతాపతి.

"నిత్తండొరా" అన్నాడు బుచ్చిగాడు.

"ఎవరీపిల్ల?"

"నా పెళ్లాం దేవరా!"

"తప్పచెలుగా వెందుకూ? గడిపా."

"సలం కొరా!"

"నన్నే ఉడాయిస్తావ్? నీపెళ్ళామైతే ఇల్లిడిచిపెట్టి ఇక్కడేమిటోయ్ పనిపాటు?"

బుచ్చిగాడు మాట్లాడలేదు. ఆ పిల్లకూడా నోరెత్తలేదు.

"దొంగ రాస్కెల్స్ నడవండి" అన్నాడు పళ్ళు కొరుకుతూ సీతాపతి.

"మే మేమీ దొంగతనం చేయ లేదు, కొంచెం మర్యాదగా మాట్లాడండి" ముఖం చిట్లిస్తూ అన్నదా పిల్ల.

"రండు శేర్చింది బొంకడానికి బయలుదేరింది. నాన్సెన్స్" అన్నాడు సీతాపతి.

"ఏంటండి బాబూ ఏందేందో మాట్లాడుతున్నారు. మాయ్యన్నిపాపిష్టిగా పుట్టించిన ఈ మొగాదేవయ్య పామి" అన్నది అమాయకంగా ఆపిల్ల.

సీతాపతికి గుండె ఝల్లుమన్నది. ఇంతలో ఓ ముసలాడు కర్రను పొడుచుకొంటూ అక్కడకి వచ్చాడు. సీతాపతిని చూచి "దండం బాబా! ఏంటి మిటి యిద్యాళ కాడ మేల్కొనేమో" అన్నాడు.

"తాతయ్యా! అదిరి కోడలేమిట్రా?" అన్నాడా పిల్లను చూపుతూ సీతాపతి.

"ఏందంటా బాబూ ఏమీ నచ్చు లేదు బాబా! పెళ్ళయి నాలుగు నెల్లాయిందినా" అని ఆపిల్ల వైపు తిరిగి ఎక్కడికి నుంచో..." అని కోడలు వంక తీక్షణంగా చూశాడు. బుచ్చిగాడు వెనుకుతూ వెనుకుతూ వెళ్ళిపోయాడు.

"రండి దొరగారింటికి" అన్నాడు గంగడు.

"ఏమిట్రా ఆపలు కథ అర్థంకాలేం" అన్నాడు సీతాపతి.

"క్నారగోలు ఏమీ అనుకోకుంటే నాగుడిసె కాడికి వస్తారూ" అన్నాడు చేతులు జోడించి గంగడు.

సీతాపతి మౌనంగా ముసలాడ్ని అనుసరించాడు. గంగడు గుడిసె దగ్గరకువెళ్ళి తడికను తొలగించి లోపలున్న వారినంతా బయటకు రమ్మన్నాడు. ఇరు మంది బిడ్డలు బయటకు వచ్చారు. కుక్కి మంచముమీద మూలుగుతున్న ముసలిది పాకుతూ వచ్చింది. "ఆ దీపాన్ని లోపలికితేసి చూడండి" అన్నాడు గంగడు.

సీతాపతి టార్చిని లోపలికి ఫోకస్ చేశాడు. ఇద్దరు వంటి బిడ్డలింకా నిద్రలో ఉన్నారు, ఇరవై పదమూరు పై వారెం గల ఆ గుడిసె గోడ పొడుగు పద్దెనిమిది అంగుళాలు, అలాపలే చట్లు, కుండలు, బొంతలు, ఒక కుక్కి మంచమూ, ఇంకా ఏవో గుడ్డ పట్ట పీలుకాని వస్తువులు.

"నాకు ముగ్గురు కొడుకులు. ఇద్దరుకోడలు లక్షా తలో నలుగురు పిల్లలు. మూడోవాడు ఇందాక సీకు కన్పించాడు. వాడికిపెళ్ళయి నాలుగుమాసాలైనాయి. మా కందరికీ ఇదొక్కటే గుడిసె. ప్రాద్దుపోతే ముగ్గురు కొడుకులూ, ముగ్గురుకోడళ్లూ నాకు కన్పించరు. ఆ యాదంగులుమాత్రం ఎప్పుడో వచ్చి ఎక్కడో మూలబడిగి వుంటారు.

మరికొత్తగా పెళ్ళిచేసుకొన్నాడుగా మా బుడుతోడు. వాడికుంటకూడా అలాంటిదే. ఇద్దరూ తెల్లారేదాకా కన్పించరుదొరా!" అన్నాడు ముసలాడు.

సీతాపతి టార్చిని గుడిసెకు ఉత్తరంగా ఫోకస్‌చేశాడు. అలాంటి గుడిసెలే వలరై దాకా చిందరవందరగా కన్పించాయి.

మనుషులు......మనుషులు...ఏదో మనస్సులో మెదులుతుంది. హృదయంలో ఎవరో చేయికొన్నారు, ఏదో ధ్వనిస్తోంది.

"గంగా" అన్నాడు గట్టిగా,

"ఏం దొరా" అన్నాడు అదురుతూ గంగడు.

"కొత్త కనిపించు... నీ ముగ్గురు కొడుకులకూ... కాదు కాదు ... ఈ గుడిసెల్లో వారికందరికీ... నా పొలంలో మరో కొత్తిల్లు వార్చిని యిస్తాను" అంటూ గబగబా గేటువైపు నడిచాడు సీతాపతి.

గంగడు నోరు తెరిచి పిచ్చివాడైపోయాడు. ఆకాశంలో మబ్బులు విడిపోయాయి. నక్షత్రాలు ప్రకాశించడం ప్రారంభించినవి.

ప్రతి ఉగాదికి

మా ప్రత్యేకతను గమనించండి!



మా అభిమానులగు మీకందరకు నూతనవత్సర సందర్భమున అభివందనము లర్పించుచున్నాము.

★

రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు

(EXPERTS IN SILKS)

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

కుష్టు - బొల్లి

సర్వమేహ పొడలకు

గ్యారంటీ చికిత్స

రెడ్డి & కో

(శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)

హెడ్ ఆఫీసు:	బ్రాంచి:
గోపాలపురం	కాపువీధి,
తూర్పు గోదావరిజిల్లా	నెల్లూరు

సౌందర్యోపాసన

— శ్రీ సంజీవదేవ్ —

మానవుని ప్రాథమిక అవసరం ఆకలి తీరటమే. అన్నం లేందే మానవుడు జీవించలేడు. అదే మాదిరి మానవుడు అన్నంతో మాత్రమే జీవించలేడు. ఆకలి తీరేవరకే అన్నం యొక్క అవసరం. తరువాత అన్నంతోనే సంతృప్తిపడి వుండలేడు. కారణం, మానవుడంటే కేవలం శరీరం మాత్రమే కాదు గనుక; మనసు కూడా కలిగిన మానవుడు. అన్నంతో శరీరంలోని ఆకలి అంతరిస్తుంది. దీనితో మనసులోని ఆకలి తలెత్తసాగుతుంది. అప్పుడు మానవుడు అన్నానికంటే మరికొంత ఉన్నతమైన పదార్థాన్ని కోరతాడు. ఆ మరొక ఉన్నతమైన పదార్థమే సంస్కృతి. ఆకలి తీరనంతవరకూ సంస్కృతి సందేశం ఎవరికీ వినిపించదు.

సంస్కృతి అంటే విశిష్టమైన సకల విజ్ఞానాలూ, సమస్త కళలూ. జ్ఞానపిపాస కలవారంతా విజ్ఞానం (Science) వైపుకు పయనం సాగిస్తే, రసపిపాసులంతా పయనాన్ని సాగిస్తారు కళల వైపుకు. వీరిదే సౌందర్యోపాసన. వీరి సౌందర్యోపాసనకు సాధనాలు కవిత కావచ్చు, సంగీతం కావచ్చు, చిత్రరచన కావచ్చు, నాట్యం కావచ్చు, ఇంకేదైనా కావచ్చు. సౌందర్యం వ్యక్తిగతం కాని, వస్తుగతం కాదు. కనుకనే ఒకరి దృష్టిలో సుందరమైంది ఇంకొకరి దృష్టిలో కురూపం కావచ్చు. ఒకరికి వర్షాకాలపు కారుమేఘాలు, వర్షధారలూ నచ్చితే మరొకరికి శరత్కాలపు తెల్లని మాదిమబ్బులూ, వెల్లువలూ నచ్చుతవి. ప్రకృతిలో ప్రతివస్తువూ సౌందర్యాన్నే కలిగి వుంటుంది, కాని దాన్ని గ్రహించే సౌందర్య చేతన మనలో వుండాలి. మన హృదయంలో సౌందర్యం మేల్కొననంతవరకు బాహ్య ప్రకృతిలోని సౌందర్యం మనకు దర్శనమే ఇవ్వదు. కనుకనే కళాకారుడు అతిసామాన్య వస్తువులో కూడ అనంత సౌందర్యాన్ని దర్శించి దానికి రూపమిస్తాడు తన అభిమానమైన మాధ్యమికం (Medium) లో. కవి అయితే శబ్దాల్లో, సంగీతజ్ఞుడైతే నాదంలో, చిత్రకారుడైతే రేఖల్లో రంగుల్లో, నాట్యకారుడైతే కదలికలో.

హృదయంలో సౌందర్యం మేల్కొనసాగినప్పుడు ప్రకృతంతా మనకొక లీలానికేతనంగా గోచరిస్తుంది. ఎంత అప్రధానమైన వస్తువైనా మనకొక ఆహ్లాదకర రూపంలో గోచరిస్తుంది. దీని అర్థం మనలోని సౌందర్య తృష్ణ యొక్క ధార మనంచూచే బాహ్య వస్తువుమీద పడి మనకు ఎంతో సుందరంగా తడతవి. కనుకనే సౌందర్యం వస్తుగతం కాదనీ వ్యక్తిగతమనీ అనాలనిపిస్తుంది. కాని లోతుకు దిగి ఆలోచిస్తే సౌందర్యం సర్వత్రా వ్యక్తిగతం కాదనీ, వస్తుగతం కూడాననీ తేలుతుంది. కొందరకు సుందరంగా తట్టిన వస్తువులు మరి కొందరికి సుందరంగా తట్టవనేది సత్యమే. కాని అందరికీ సామాన్యంగానూ, సహజంగానూ సుందరంగా తట్టేవస్తువులు కొన్ని లేకపోలేదు. పుష్పాలూ, నదులూ, పర్వతాలూ, చంద్రుడూ, రంగురంగుల పిట్టలూ, మానవుల యొక్క జంతువులయొక్క అమాయిక శిశువులూ మొదలైనవెన్నో సామాన్యంగా ప్రతివారికీ సుందర వస్తువులుగానే గోచరిస్తవి. కాబట్టి సౌందర్యం ఆ మేరకు వ్యక్తిగతానికి తోడు వస్తుగతంకూడ అయివున్నది.

జీవితంలో ఉపయోగకరమైన వస్తువులు అవసరమే. కాని వీటితోడు సౌందర్యం గల వస్తువులు లోపిస్తే జీవితం ఆనందదాయకం కాజాలదు. ఉపయోగకరమైన వస్తువులు సుందరమైనవిగానూ, సుందరమైన వస్తువులు ఉపయోగకరంగానూ వుంటే ఇంకా చెప్పేదేమున్నది, మానవ జీవితం ఒక మధురరాగంగా మారుతుంది. ప్రపంచం అంతా కేవలం ప్రయోజన దృష్టితోనే నిండి వుంటే మానవులు జీవించే అధికారాన్నే కోల్పోయి పశువులుగా మారతారు; పాశ్చాత్యంలో తలెత్తుతవి ద్వేషాలూ, విరోధాలూ, వీటితో యుద్ధాలూ. కనుకనే మానవ జీవితానికి అన్నం ప్రధానమైనప్పటికీ అన్నంతో మాత్రమే మానవుడు జీవించలేడనేది. చీనా ప్రజల్లో ఒక సామెత వ్యాప్తమైవుంది "నీవు రెండు రొట్టె ముక్కలను కలిగివుంటే, ఒక దాన్ని అమ్మి ఒక తామరపువ్వును కొనుక్కో" అని.

మన చుట్టూవున్న సౌందర్యాన్ని మనం ఎప్పుడు ఆనందించ కలుగుతామంటే మన హృదయాల్లో సౌందర్య చేతన మేల్కొని వున్నప్పుడే. సౌందర్యోపాసన యొక్క వత్తి వెలగందే మన చుట్టూవున్న సౌందర్యం మనకు కురూపపు చీకటిగా గోచరిస్తుంది. ఏ జాతిలో ఈ సౌందర్య తృష్ణ నిద్రితమై వుంటుందో ఆ జాతి రాజకీయాల్లో కాని, ఆర్థికాల్లో కాని, సాంఘికాల్లో కాని, సాంస్కృతికాల్లో కాని ప్రగతి గాంచలేదు. మానవజాతికి మిగతా విషయాలతోపాటు సౌందర్యోపాసనకూడ వున్నప్పుడే అది మిగతా అన్నివిషయాల్లో కూడ పురోగమించగలదు. కారణం, సౌందర్యోపాసన మానసిక బలాన్ని వృద్ధి చేస్తుంది. చిత్తవృత్తులను సక్రమ పరుస్తుంది, జీవికి సజీవత్వాన్ని ప్రసాదిస్తుంది. బలమగు మనసూ, సక్రమ చిత్తవృత్తులూ, సజీవమయిన జీవులూ లేని ఏ జాతి ఉన్నత స్థానంలో పయనించగలదు?

నెల్లూరు సబుజడ్జి కోర్టులో

E. P. No. 255 of 56 in O. S. 87 of 52.

కొండూరు కృష్ణవేణమ్మ —పిటీషనరు

కొమ్మి చన్నమ్మ - కొమ్మి లక్ష్మయ్య ... —రెస్పాండెంట్లు.

రెస్పాండెంట్ల తాలూకు ఈ క్రింది నెంబర్ను డిక్రీ బాకీగా 15-4-1957 తేదిన పై కోర్టువద్ద వేలం వేయబడును. అరంభపాట. O. S. 42 of 55 న్ను డిక్రీబాకీన్ని, మున్సిపల్ పన్ను బాకీన్ని లోబడి రూ. 3500/-లు

ఇంటి వివరము:- నెల్లూరు జవహర్‌లాల్ రోడ్డులోని 16-వ వార్డు, డోరు నెం 347 నః [తూ] జవహర్‌లాల్ రోడ్డు [ద] జమ్మల కొండమ్మ యిల్లు [ప] రామకృష్ణయ్య యిల్లు [ఉ] ప్రతివాదులయిల్లు. ఈ హద్దులలోని 19 అంకణములు మిద్దె, 8 అంకణముల మైమిద్దె, 3 అంకణముల పెంకుటిందూ, 12 అంకణముల ఖాళీస్థలం, కొంత రాయిబావిగల యిల్లు.

—వేలంగూరు అనంతరామారెడ్డి, పిటీషనరు అడ్వకేట్.

40 సం. అనుభవము

టి.వి.రెడ్డి & కో. (రిజిష్టర్డు)

బొల్లి, మేహ, పొడ — గోపాలపురం

మూలవ్యాధి - లూటీలకు సాటిలేని చికిత్స

* * *

మూలవ్యాధి, లూటీ, వ్రణములు ఆపరేషను లేకుండా మందుతో స్వల్పకాలములో నెమ్మది చేయబడును.

డా॥ ధనంజయనాయుడు
128, శిఖరంవారివీధి,
నెల్లూరు

కర్నూలు డి॥ ము॥ కోర్టులో

S. C. 669 of 55. E. P. 710 of 56.

అంకిరెడ్డి పుల్లారెడ్డి —వాది.

(1) బి. తిక్కస్వామన్న (2) బి. యేసయ్య, (3) వి. చిన్నజంబులయ్య (4) ఆర్. నాగన్న. సాకీన్ - నందికొట్కూరు —ప్రతివాదులు.

ఈ నెంబరులోని 2, 4 ప్రతివాదుల తాలూకా స్థిరాస్తులను పై డిక్రీక్రింద 15-4-57 తేది పై కోర్టులో పగలు 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు యాలం వేయబడును. కావలసినవారు పవాలు చేయవచ్చును. ఆస్తి వివరములు వాది అడ్వకేటు గారి ఆఫీసులో విచారించవలెను.

—యస్. వజీర్ అహమ్మద్ —వాది అడ్వకేటు.

యిల్లు అమ్మకం

నెల్లూరు రంగనాయకులపేట 8-వ వార్డు ట్రంకురోడ్డు (తూర్పు) యిల్లు - ఖాళీ స్థలము మొత్తం 70 అంకణములు. వివరములు: డాక్టరు కే. సంపత్కుమారు, స్టోన్‌హౌస్‌పేట వద్ద తెలిసికొనవచ్చును.

—కే. సంపత్కుమార్.



చక్కని అవకాశం! మించిన దొరకదు!!

మంచి ఇల్లు—అంగడి అమ్మకం

నెల్లూరు చిన్నబజారు గిడ్డంగివీధి 12/463 నెంబరుగల ఇల్లు, మంచినీటిబావి, గాలి, వెలుతురు, లైట్లు వగైరాలతో అతిసౌకర్యమైన యిల్లున్నూ - మరియు నా వ్యాపారమునకు సంబంధించిన చక్కపాడిమిషన్లు, సీసాలు, గ్లాసులు ట్రేడ్ మార్కు కంపెనీ గుడ్‌విల్‌తో సహా యావత్తు విక్రయించదలచాను. విడిగా ఏసామాను కావలసిన నా సేతులోవచ్చి మాట్లాడుకోవచ్చును.

ది సాకరియా పెర్‌ఫ్యూమరిడిపో
12/463 గిడ్డంగివీధి
చిన్నబజారు, నెల్లూరు.

ఆస్బెస్టాసు శిమెంటురేకులు

* * * *

మా వద్ద అన్ని సైజులలోను - శ్రేష్ఠమైనవి - మిక్కిలి గట్టిదనమైనవి లభింపగలవు.

—: స్టాకిస్టులు :—

మారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

సంతపేట — నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు

19, వకీలుమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 లు.

బ్రాంచి:- 7. సారంగపాణికోవెల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణ డిపో

మా "భువనకేసరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, దుర్బలం, వాతం, నొప్పి, తిమ్మిర్లను త్వరలో నివారిస్తాయి. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధము మాత్రమే వాడండి - యింతకు మించిన ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

"భువనకేసరి" - "వైద్యవిశారద" "వి.రా." కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, శాస్త్రివారివీధి - నెల్లూరు.

★ భాసుడు ★

(10 పేజీ తరువాయి)

వసువాడు జరుగనున్న ఇంద్రోత్సవమునకు ఆటంకము కలిగించునేమో యని ఆ శిశు రక్షణమును గోరి యమునాతీరమునకు ఆ నడి రేయియే వచ్చును. వసుదేవుడు నందునికాంది తెనబిడ్డ నాతనికిచ్చి, రక్షింపుమని చెప్పి అతనిని పంపివేసెను.

నందుడు తెచ్చి యమున యొడ్డున విడచి పోయిన శిశువును కనుబుట గమనించి, ఇది దేవీ మహాత్మ్యమున్నదని గ్రహించి, కంసుని కర్మేంద్రియములకా బాలికను గొంపోయి, వసుదేవుడు దేవకి కిచ్చును. ఇది ప్రథమాంకము.

కంసునకు ఆరాత్రియంతయు దుస్వప్నములు కలుగును. రాజభవన ముత్తాలలు అన్నియు కూలినట్లును, ప్రపంచమే డోలాయమానమైనట్లును; నీటిలోని నావ వాయువుచే కొట్టుకొన్నట్లును, దుర్ముఖ స్త్రీలు తన్ను వలచినట్లును కంసుడు కలలుకని భయోద్రిక్తుడగును. ఈ రంగమున భాసుడు, కంసుని హృదయాంతరాళమున గడ్డకట్టిన భయమే వెలికివచ్చి, కంసుని ధిక్కరించి, భయకంపితుని చేసినట్లు 'భయము' భూమిక నొకదాని సృష్టించెను. భాసుడీ మానసిక ప్రవర్తనమును, నాటకాంతరమున ప్రవేశింపజేసి, షేక్స్పియరు, మున్నగు నాటకకర్తలకు 400 B. C. లోనే మార్గదర్శకుడయ్యెను.

స్వప్నానంతరము వసుదేవుని శిశువును దప్పించుకొని ఆ బాలికను చంపయత్నింప, ఆ శిశువు, శక్తియై కంసుని శపించి, ఆకాశము జొచ్చును. ఇది ద్వితీయాంకము.

ఆవలి విష్కంభములో శ్రీకృష్ణుని బాల్యక్రీడల చే గోకులమంతయు సంపూర్ణసమృద్ధి నొందుట మొదలగు విషయములు శ్రవణయోగ్యములగును.

తృతీయాంకమున, గోపికావృతుడైన శ్రీకృష్ణుని నాట్యము ప్రవర్తిల్లును.

అప్పటికి, శ్రీకృష్ణుని చంప అరిష్టవృషభము వచ్చి, ఆ బాలకునితో:-

అ. వృ: బాలకా నీకు భయములేదా?

శ్రీకృష్ణ: మానవ హృదయములనుండి భయమును బాపుటకే నేనున్నాను. మృగమా, నన్నే భయమావరించునా?

అ. వృ: అట్లైన అస్త్రశస్త్రముల తెచ్చుకొని నాతో యుద్ధమునకు సిద్ధముగమ్ము.

శ్రీకృష్ణ: వేరు అస్త్రములక్కరలేదు. నా హస్తములే నిన్ను వధించుటకు చాలును. ఒంటికాలిపై నిలిచి, నిన్ను నిరోధించగలను.

తరువాత అరిష్ట వృషభము బాలకునిచే జచ్చును. అంత చెంతనున్న మడుగునందలి కాళియునిచే బాధలొందు గోపకులు రాగా, వారితో, ఆ కాళియుని చంపుటకు పోవును. ఇది తృతీయాంక సమాప్తి.

వ్రజ వనితలందరు శ్రీకృష్ణుని కాళియ హ్రదములోనికి పోవలదని ప్రార్థింప, వారిమాటలు సరకుగొనక, శ్రీకృష్ణుడు మడుగుకొచ్చి కాళీయుని జంపి, ఆశ్చర్యచకితులు, విషాద విపన్నులగానున్న గోప గోపికా సంతోషముల గలసికొనును. అప్పుడే కంసుడు మథురలో గావింపనున్న ధనుర్యజ్ఞమునకు శ్రీకృష్ణునికి ఆహ్వానము వచ్చును. ఇది చతుర్థాంకము.

కంసుని దర్బారునకు పోవుటకు పూర్వమే బలరామ సహితుడు వ్యాయామమున శ్రీకృష్ణుడు చంపుటయు జరుగును. రాజసభ ప్రవేశింప భటుడు:

"వాసుగో మహారాజులని చెప్పను. శ్రీకృష్ణుడు: 'మహాదేవికి అజ్ఞానమునకా?' అని యడుగును. శ్రీకృష్ణుడు మల్ల యుద్ధమున కంసుని గడతేర్చును. అతని యుద్ధభటులు శ్రీకృష్ణునిపై రాగా, వసుదేవుడు వారి నివారించును. పుష్పవర్షము, లోకకల్యాణమును నూదింప నారదమౌని అవతరణము జరిగి నాటకము పరిపూర్తి యగును.

పూర్ణ భయోద్రిక్తుని, 'ఆ భయమే దహించు' నను మానసిక తత్త్వమును ప్రతి నాయకుడగు కంసునియందు నిలిపి భాసుడు, ఆధునిక పాశ్చాత్య నాటక కర్తలకు దారిచూపిన మేటి దృశ్య ప్రబంధ చక్రవర్తి. ఆ మహామహుని భాస భట్టారకుడనుటయే న్యాయము. నాటక సాహిత్య అంబరమున వెలుగు ధ్రువ మండలము ఈ భాసనాటక గుచ్ఛము.

లోకమునకు తెలిసిన వస్తువును స్వీకరించి, నాటక రచనమందు, తన ప్రతిభనుచూపి, రసవత్తరముగ రూపకనిర్మాణము చేయుటలో అగ్రగణ్యుడు. ఇంతయుగాక, ఎంతటి సుదీర్ఘ గాథనైనను, రసవంతమగు అరంకములకు ఇమిడ్చి చని నాటకముగ ఇమడ్చగల కళాకౌశల్య యుతుడు.

భాసుని రచనాపద్ధతియందలి విశిష్టతయేమన, భూమికల, సంభాషణలయందు సూక్ష్మాతిసూక్ష్మశీల. ప్రవృత్తులఛాయామాత్రముగ స్ఫురణ ప్రేరణగ వెదజల్లగల్గుటయే. చతురతగలశిల్పి వలె పాత్రలను విచిత్రముగ, వివిధ ప్రవృత్తులతో ఈతడు సృష్టింపగలడు. ధీరుడై సంవిధానముల గల్పించి ప్రతిభతో, వైవిధ్యముతో కథానావను సుగమముగా నిర్వహణ తేవుకు నడపింపగల మేటికర్ణధారి. భూమికల ధీరోదాత్త నాయకులనుండి, వనవాసినులగు బాలకులవరకు-సృష్టించి, అందరిని కథా రాజ్యమున పరిపాలింపకల్గిన దృశ్యప్రబంధ చక్రవర్తి.

ఇట్లే వ్యాసుని భారత కథనుండి వస్తువు గొని రూపక షట్కమును, భాసుడు రచించినాడు. అవి:-

1. దూతవాక్యము: శ్రీకృష్ణ రాయబార వృత్తాంతము: ఏకాంకి, అద్భుత, వీర రసవత్తరము.
2. కర్ణభారము: కర్ణుని దాన వీరత్వము నిరూపించు, కరుణ వీరములుగల ఏకాంకి.
3. మధ్యమ వ్యాయోగము: ఇందు విచిత్ర సంవిధానమున హిడింబా ఘటోత్కచులను భీమసేనుడు కలసికొను, వీర, అద్భుత, హాస్యరసముల వెదజల్లు ఏకాంకి.
4. పంచరాత్రము: ఉత్తర గోగ్రహణ వృత్తాంతమును, అభిమన్యు ఉత్తరుల వివాహముతో నిర్వహణము జరపి, వీర, హాస్య, వత్సల రసపోషితమైన త్ర్యంక నాటిక.
5. దూత ఘటోత్కచము: భారత యుద్ధమందలి కథాఖండము. ఏకాంకిగా వీరరసమున వ్రాయబడినది.
6. ఊరుభంగము: దుర్యోధనుని పతనము. కరుణ, వీర, రౌద్ర, శాంత రసయుతము. ఏకాంకమై, పాశ్చాత్య విషాదాంత నాటకముల సూచించును.

ఇతిశమ్

నాగార్జున సాగర్

(9 పేజీ తరువాయి)

ఏర్పడుతుంది. ఈ మహాపర్వతాలలో నిలవ వుండేనీరు, 93 లక్షల ఎకరాల భూమిని గాడ అడుగులోతున నీరు నింపగలదు (93 లక్షల ఎకరపు అడుగులు). ఇది దాదాపు మన తుంగభద్ర రిజర్వాయరులో వున్న నీటికి మూడున్నర రెట్లు. నాగార్జునసాగర్ దేశంలోకెల్లా పెద్దరిజర్వాయరు. మనదేశానికంతటికీ గొప్పదిగా మన్ననలు పొందే భాక్రా రిజర్వాయరు ప్రమాణం 80 లక్షల ఎకరపు అడుగులన్న తక్కువే.

కాలవలు

ఈ ఆనకట్టకు రెండుప్రక్కలనుంచీ చెరి ఒక కాలవా తవ్వుతారు. నదికి కుడివైపున బయలుదేరేకాలవ, గుంటూరు, కర్నూలు, నెల్లూరుజిల్లాలలోనుంచి 276 మైళ్లు ప్రవహించి, పెన్నానదిలో కలుస్తుంది. ఈ కుడికాలవను సెకండులో 21,000 ఘనపుటడుగుల (రెండులక్షల గ్యాలన్లకన్నకూడా ఎక్కువనీరు) నీటిని ప్రవహించేందుకు తగినవెడల్పు, లోతు పెట్టితవ్వుతారు. ఇంతపెద్ద కాలవ ఇంతవరకు ఏదేశంలోనూలేదట! ఈ కాలవ క్రింద దాదాపు 19 లక్షల ఎకరాలభూమి సాగు అవుతుంది. దీనిలో గుంటూరుజిల్లాలోని పలనాడు, వినుకొండ, నర్సరావుపేట, సత్తెనపల్లి, ఒంగోలు, గుంటూరు; కర్నూలులోని మార్కాపురంతాలూకా; నెల్లూరులోని దర్శి, పొదిలి, కావలి, కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు తాలూకాలలోని ప్రాంతాలువుంటాయి. కాని ప్రాజెక్టుమొదటి దశలో ఈ కాలవ సుమారు సగంపొడుగు మాత్రమే (140 మైళ్లు) త్రవ్వుతారు. అంటే నెల్లూరుజిల్లాలోని ముసీనదిదాకా ఈకాలవ వస్తుంది. సగం వరకే పూర్తయ్యేకాలువవల్ల నెల్లూరు జిల్లాలో ఒక్క దర్శితాలూకాకే ఉపయోగంవుంటుంది.

నదికి ఎడమవైపునుంచి త్రవ్వే కాలువ నల్గొండ, ఖమ్మం, కృష్ణజిల్లాలలోనించి వెళుతుంది. దీనిమొత్తం పొడవు 140 మైళ్లు. దీంట్లో వెళ్ళే నీరు కూడా కుడికాల్వలో సుమారు సగం. ఈ కాల్వక్రింద నల్గొండలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, నందిగుండం; ఖమ్మంజిల్లాలోని ఖమ్మం, మధిర; కృష్ణాజిల్లాలోని తిరువూరు, జగ్గయ్యపేట, గన్నవరం, నూజివీడు తాలూకాలకు చెందిన భూములకు లాభంకలుగుతుంది. ప్రస్తుతం ఇది 108 మైళ్ళ పొడుగు వరకు మాత్రమే అనుమతింపబడింది. కాలవ పూర్తిగా త్రవ్వినట్లయితే 15½ లక్షల ఎకరాల నేలకు నీటి వసతి వ్యవసాయం సాధ్యపడుతుంది.

ఇప్పుడు మొదలుపెట్టబడ్డ ప్లానుప్రకారం (మొదటిదశ) నదికి రెండువైపులా కలసి దాదాపు 24 లక్షల ఎకరాలకు నీటిపారుదల వ్యవసాయపు సౌకర్యం వస్తుంది. ఈప్రాంతం అంతా ఇప్పుడు వర్షాధారంతో వ్యవసాయం జరుగుతోంది. ఈ మొదటి దశ నిర్మాణానికి 75 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. ఈ దశలో ఆనకట్టఎత్తు 302 అడుగులే వుంటుంది. నాగార్జునసాగరు పూర్తి ప్లానును అనుమతించిన తర్వాత, ఆనకట్టను 65 అడుగుల ఎత్తుపెంచి, రెండుకాలువలనూ పూర్తిగాత్రవ్వి, మరో పదిలక్షల యకరాలకు కాలవనీటి వసతి కలుగజేస్తారు. ఈ పూర్తిప్లానుకు 122 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని ఇంజనీయర్లు లెక్కవేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిగా కట్టుకుంటే 34 లక్షల ఎకరాలభూమికి కాలవల ద్వారా నీరు సప్లయి అవుతుంది. ఇంతేకాకుండా ఇప్పుడు కృష్ణా, పెన్న ఆనకట్టలక్రింద సాగవుతున్న 10½ లక్షల ఎకరాలకు తరువాతికి నీటిని అందజేసేందుకు వీలు కూడా ఎక్కువ అవుతుంది.

నవీన దేవళం

పైన వివరించిన దానినిబట్టి, నాగార్జున సాగర్ పూర్తయితే, మనరాష్ట్రంలో కృష్ణ లోయలో వ్యవసాయం చేసేవారికి ఇంచుమించు ఒక నూతనశకం మొదలు కాబోతున్నట్లు కన్పిస్తుంది. పరిశ్రాంతంగా ఎంతో మార్పును, అభివృద్ధిని తీసుకు రాబోతున్నది ఈ ప్రాజెక్టు.

ఇంజనీరింగు దృష్ట్యాకూడా ఈ ఆనకట్టకు ఎంతో ప్రత్యేకతవున్నది. నాగార్జునసాగర్ కుడికాలవ అంత విశాలమైన కాలవ మరే దేశంలోనూ లేదు. ఆనకట్ట దక్షిణ భారతంలోకల్లా ఎత్తైనది. ఇంతఆనకట్టనూ, రాతితో కట్టబోతున్నారు. మన దేశంలోని రాతి ఆనకట్టలలో ఇంత ఎత్తుగావున్నది మరొకటిలేదు. దేశంలోకల్లా పెద్దది కాబోయే భాక్రా 'డాం'ను 'కాంక్రీటు'తో కడుతున్నారు కాని రాతితో కట్టడంలేదు. నాగార్జున సాగర్‌లో నిల్వవుండే అంతనీరు మరి ఏ ఇతర డాంలో ఏర్పడే జలాశయాలలోనూ వుండదు.

ఇన్ని విషయాల్లో 'ఫస్టు'గావున్న ఈ ప్రాజెక్టు మనకెంతో సౌకర్యాన్ని, సంతోషాన్ని కలుగచేస్తుంది. కాని ఆంధ్ర దేశంలో ఒకప్పుడు బౌద్ధ సంస్కృతికి ఇప్పుడు శిల్ప సంపదకు ప్రతిష్ఠ గడించుకున్న నాగార్జునకొండ ఇక మనకు మిగలదు. 30 ఏళ్ళుగా, మా ప్రత్యేక శిల్పం, ఇక్ష్వాకులు నివసించినచోటు, విదేశీయులకు విజ్ఞానాన్ని వెదజల్లిన పవిత్రస్థలం అని ఆంధ్రులం చెప్పుకొంటూ వచ్చిన శ్రీగిరి పర్వత ప్రాంత మంతటినీ నాగార్జున సాగరం శాశ్వతంగా తన కడుపులో దాచుకొంటుంది. అయినా దీనికి చింతపడవలసింది లేదు. త్వరత్వరగా అక్కడ తవ్వకాలు సాగించి శిల్ప సంపదనంతటినీ బయటకుతీసి జాగ్రత్తపరిచే ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నాయి. కృష్ణా తీరవాసులంతా పూజింపబోయే యాత్రాస్థానం, ఇంజనీర్ల నిర్మాణ దక్షతకు ప్రశంసలు పొందబోయేది, ప్రజలకు సుభిక్షాన్ని ప్రసాదించేదీ ఈమహానిర్మాణం. ఇటువంటిదే ఆధునిక దేవాలయం.

లక్ష్మీ ఆప్టికల్ వర్క్సు

ట్రంకురోడ్డు : నెల్లూరు

*

డాక్టర్లు నిర్ణయించిన ప్రకారము అన్ని రకముల గ్యారంటీ, మేలైన కంటిఅద్దములు, చట్టములు సరసమైన ధరలకు దొరకును.

1957 లో కొన్ని వింత దృశ్యములు

(6 పేజీ తరువాయి)

గానీయుండి, గాంధీ నిధి గానీయుండి, లేక ఇంటింటా వున్న ఖజానాలలో నుంచి వసూలయిన పైకం గానీయుండి, ఇదంతా సంచిత నిధియే. శ్రామికులు శ్రమించి సంపాదించి పెట్టిన లాభమే ఈ రూపంలో చేరివున్నది. శ్రమ ప్రతిష్ఠను పెంచే ఉద్దేశ్యంగల మనం ఇట్టి సంచితనిధిని ఆశ్రయించి పోవలసిందేనా? ఆ విధంగా అయితే, మనం తలపెట్టిన ఈ క్రాంతి ముక్కలై పోతుంది. మన మంతా బలహీనులం; భీష్మ, ద్రోణాదుల వంటి సంకల్ప నిష్ఠగలవారము కాము. భీష్మ ద్రోణులు ఆ మరణాంతం పాండవులపట్ల సానుభూతి గలిగివుండి కూడా, దుర్యోధనుని ఆశ్రయించివున్న కారణంచేత కురుక్షేత్రంలో కౌరవ పక్షంగానే వారు పోరాడవలసి వచ్చింది. అటువంటప్పుడు, మన బొంట్లము పెట్టుబడిని ఆశ్రయించిన జీవనం గడుపుతూ, శ్రమ ప్రతిష్ఠను పెంపుచేసే భావంగల వారమైనప్పటికీ, శ్రమకు పెట్టుబడికీ కురుక్షేత్ర సంగ్రామం జరిగితే అందులో శ్రమ పక్షాన మనం నిల్వగలమా? అందువల్ల ఈ ఉద్యమంలో దిగిన ఖాదీగ్రామ్ కార్యకర్తలం ఈ యాత్రలో శ్రమ ఆధారంగా గల మార్గాన్ని అనుసరించ వలెనని సంకల్పించినాము."

అంతట ఖాదీగ్రామ్ వాసులను వోట్లిమ్మనికూడా ధీరేన్ భాయ్ అడిగెను. ఈయన వోట్లతో ఏమి పని? ధీరేన్ భాయ్ కే తెలియవలెను. ఆయన ఇట్లనెను: "మీరు మన కుటుంబంలోనివారే. మాయందు మీకు ప్రేమ అధికంగనక పంటకువచ్చిన పైరును. కోయడానికి మమ్ములను నియోగించండి. మా వెంబడి కృషిచేసి శ్రమదానం చేయండి. ఈ సాయమే మీరు మాకిచ్చే వోటు! మాది రాజకీయ పక్షంగాదు. జనసేవక పక్షం. రాజ్యంతో మాకు పనిలేదు. ప్రజలతో, జనంతో మాకుపని. పోటీలేకుండా నిర్ణీనాము ఎన్నికలకు. మామూలు ఎన్నికలలో పోటీ లేనివారిని ఎవ్వరు ముట్టరు. ఆ ఎన్నికలై పోవచ్చినవి. మా ఎన్నికలకు ఆరంభం. మాకు పోటీలేకున్నా, ఈ ఎన్నికలలో జనం వోట్లిస్తారు. మీవోట్లు మాకియ్యండి. ప్రతిసంవత్సరం కోతలసమయంలో మమ్ములనే పిలిచి పని చెప్పండి. అంతట, మావెంట మీరుండి, శ్రమదానం చేయండి. మూడురోజుల శ్రమదానం మాకొక వోటుక్రింద లెక్క."

ఈ శ్రమశక్తిత్వాన్ని ధీరేన్ భాయ్ ఇంకా ఇట్లు వివరించెను: "శ్రమదానంద్వారా ఈ ఖాదీగ్రామ విశ్వవిద్యాలయాన్ని నడిపిస్తామంటే, అనేకమంది మిత్రులు మమ్ములను వెర్రివాళ్లనుకుంటున్నారు. గాంధీనిధి లేక సర్కార్ సాయం పొందక శ్రమశక్తి ఆధారమటా, ఎంతటి బుద్ధిశాలురండీ వీరు? అని హేళనచేస్తున్నారు. కాని, నిజం ఆలోచిస్తే, గాంధీనిధి, సర్కార్ సొమ్ము అనగా ఏమిటవి? శ్రామికుల శ్రమ శక్తివలన కలిగినలాభం కొందరి పెట్టెలలోకి వస్తుంది. వాటిలోనుంచి కొన్ని తునకలు సర్కార్ సొమ్ముగానూ, గాంధీ నిధిగానూ మారినవి. ఈ తునకల సంపత్తిలో శక్తివున్నదిగాని సంపత్తికంతటికు మూలమైన శ్రమ స్రోతమునకు శక్తిలేదు అనేవారు వెర్రివారా లేక మేమా మీరే ఆలోచించండి. వెనకటికి, నదిలో స్నానం చేస్తానని ఒకవ్యక్తి పోతూవుంటే, అయ్యా, నదిలోనీళ్లు చాలవు స్నానానికి, మాయింట్లో చక్కని కలవడంపు తొట్టెనిండా నీళ్లున్నవి, రండి" అని ఇంకొకవ్యక్తి అత్యాదరంతో పిల్చినాడట; ఈ ఖాదీగ్రామంలో వుండే జిల్లాలోని ప్రతిఓటరుకు నా విజ్ఞప్తియిది. సంవత్సరానికి మూడురోజులు కోతలలో పాల్గొని శ్రమదానం చేయండి. మామూలు (రాజకీయ పక్షాలకు) వోటర్లకంటె మా వోటర్లసంఖ్య చాల అధికం. 21 ఏండ్ల వయసుదాటిన మీదటనే అక్కడ ఒకవ్యక్తి వోటరుకావచ్చును. కాని, ఆబాలగోపాలం మావద్ద వోటర్లుకాగలరు. ఏడేండ్లమొదలు 60 ఏండ్లవయసువరకు అంతా ఇందులో పాల్గొనవచ్చును. ఈ జిల్లాలో 28 లక్షలమంది జనం వున్నారు. అందులో 20 లక్షలమంది మా ఓటర్లు. వీరంతా మాకు మూడురోజుల సమయమిస్తే, ఒకఖాదీ గ్రామమేనా, 27 శాఖాలలో 27 ఖాదీ గ్రామాలను శ్రమ భారతీకేంద్రాలుగా నడపవచ్చును.

వలే, ధీరేన్ భాయికి పోలింగ్ ఏజంట్లెవరు? ఆ సంగతిని ఆయన ఇట్లు వివరించెను: "శ్రమ భారతి పరివారం ఊరూరు తిరిగి, ఇంటింటా వోట్ల భిక్షకు పూనుకొంటుంది. ఈ జిల్లాలోని 3,000 (మూడు వేల) గ్రామాలలో సంచారం జరుగుతుంది. ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక పోలింగ్ ఏజంట్ కావలెను. గ్రామంలో మాయందు ప్రేమ గలిగిన సోదరీ సోదరులు ప్రోగుచేసిన వోట్లను చేర్చి పెట్టడానికి ఒక వ్యక్తి గావలెను. అతడే మా పోలింగ్ ఏజంటు. ఈ విధంగా మా పోలింగ్ ఏజంట్లు కాగోరువారు తమ పేర్లను మాకు పంపించ ప్రార్థన."

అట్లయితే, సంపత్తిదానం వీరిక అడగనే అడగరా? ఎందుకడగరూ? లక్షణంగా అడుగుతాము. ఎవరికోసం ఈ అడగడం? దీనిని వివరిస్తూ ధీరేన్ భాయ్ ఇట్లనెను: "భూమిదానం పొందిన వ్యవసాయ శ్రమజీవులకు సాధన దానం చేయడానికి ఇతరులవద్ద వసూలైన సంపత్తిదానం వినియోగమవుతుంది. ఈ ఉద్యమంలో కార్యకర్తలమైన మాకు దానితో పనిలేదు. యుగయుగములుగా, మనం శ్రామికుల శక్తిపై జీవిస్తున్నాము. కోట్లకొలది రూపాయలను ఈ విధంగా మనం లాగివేసి భోగించినాము. అందులో కొంత భాగమైనా వెంటనే వారికి వాపసు (తిరిగి) యివ్వడానికి సంపత్తిదానయజ్ఞం ప్రయత్నిస్తుంది. ఇక ఈ క్రాంతి యాత్రను మీరంతా ఆశీర్వదించి మమ్ములను సాగనంపండి." (ఫిబ్రవరి 24 న, బీహార్ రాష్ట్రంలో, ముంగేర్ జిల్లాలో ఖరియార్ పూర్ గ్రామంలో, ఖాదీగ్రామ వార్షికోత్సవ సందర్భాన ధీరేన్ భాయ్ చేసిన ప్రసంగం, హిందీ 'భూదానయజ్ఞ' (9-3-57) సంచికలో ముద్రితం).

ఆర్థిక క్రాంతి

స్వరాజ్యంకోసం గాంధీజీ ఆరంభించిన ఉద్యమంవలెనే ఆర్థిక క్రాంతికోసం 1957లో ఉద్యమం ఆరంభమైనదనీ, దేశంలో కలకలం బయలుదేరిందనీ గోరా గారి హెచ్చరిక. వ్యక్తిగతస్వామిత్వ విసర్జన — గ్రామరాజ్యస్థాపన, ఈ ఆశయద్వయంకోసం పోరాటం ఆరంభమైనదని వారి విశ్వాసం. ఇంతవరకు భూదానోద్యమంపేరిట జరిగినది చాలవరకు సంస్కరణగాని క్రాంతి గాదని వీరివాదం. ఇప్పుడిక క్రాంతిమార్గం తొక్కింపగనుక. ఏ దేశము అశ్రద్ధ చేయరాదని వీరు తెలియజేస్తున్నారు.

సమ్యక్ దృష్టి

భారతదేశంలో ఇంకా పని, [illegible] భారీపరిశ్రమలను నెలకొల్పవలసినదే; అవి దేశం సజీవంగా నిల్వడానికి అవసరం. అంతమాత్రాన కుటీరపరిశ్రమలకు, వాటికీ వైరుధ్యంగలదని ఊహించరాదు. పరిస్థితిని గమనించి, మనకు అనుకూలమైన మార్గానపోతూ, అన్నిరంగాలలోనూ అభివృద్ధి మనం అభివృద్ధిని పొందవలెను. మార్చి 17 తేదిన (1957) ఢిల్లీలో జరిగిన అఖిలభారత ఖాదీ, గ్రామోద్యోగమండలి సభలో ప్రసంగిస్తూ, భారతప్రధాని నెహ్రూగారు పైవాక్యాలను నుడివెను. అంబర్ చర్ఖా ముమ్ముందు గొప్ప ఫలితములను చేకూర్చదగిన ప్రయోగంగా కన్పిస్తున్నదనికూడా ఆయన తెలియజేసెను.

ఉపసంహారం

ఈ మార్గాలన్నీ, శ్రమభారతి, గ్రామరాజ్యస్థాపన, కుటీరపరిశ్రమలకు ప్రాధాన్యం, ఇవన్నీ నిష్కంటకమైన మార్గాలు. మనకు ఇవి రాజమార్గములు.

ఎన్ని ఆటంకములు గలిగినా, దీక్షతో ఈ మార్గాలను అనుసరించేశక్తి జనానికి కలిగితే, దేశం తప్పక గట్టెక్కినట్లే భావించవచ్చును.

కాని, ఇట్టి ఉద్యమాలను ప్రశంసించడం ఎక్కువగా కన్పిస్తున్నది; అప్పుడప్పుడు వీటిపట్ల తృణీకారభావాన్ని చూపేవారి నిరసనలు విన్పిస్తున్నవి; కాని వీటిని చక్కగా పరిశీలనచేసి, జనసామాన్యం వీటిని అర్థంచేసుకొని అనుసరించగల పద్ధతుల వెంట వీటిని ప్రచారం చేయుటం ఎక్కువగా కన్పించదు.

అల్పసంఖ్యాకులైన భావుకుల, సాధకుల శక్తిసామర్థ్యాలను పరీక్షించే ఉద్యమాలుగాగాక, అత్యధిక సంఖ్యాకులైన జనం పాల్గొనగల రీతిని వీటిని నడిపించబూనడం కర్తవ్యం.

శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
క్షీరబల
పక్షవాతము - రక్తవాతము
కీళ్ళ నొప్పులు - మున్నగు
వాతవ్యాధులకు
*
మహాత్రిఫలాది తైలం
రక్తపోటు - నిద్రాభంగం
శిరోభ్రమ - మనో
దౌర్బల్యములకు
* * * *
డాక్టర్
సి. రామయ్యంగారు
కల్యాణాశ్రమము
నెల్లూరు

హస్త సాముద్రికము
మీ హస్తమును ముద్రవేసి పంపిన మీ జీవితము వ్రాసి పంపబడును. షుమారు వయస్సు తెలుపవలయును. M.O ద్వారా రూ. 5/-లు పంపవలెను. మీ హస్త ముద్ర కాటుకతో వేయవలెను.
కరేటి సుందరరామిరెడ్డి,
యల్లాయపాళెం (P.O) నెల్లూరుజిల్లా.

అందమంతా ఇందులోనే ఇమిడివున్నది
ఎవరమ్మా తయారు చేసింది?

గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
బంగారు - వెండి నగల వర్తకులు
చిన్నబజారు : : : నెల్లూరు

సిమెంటు కాంక్రీటు స్పన్ పైపులు
మేము అన్ని సైజులలోను సిమెంటుపైపులు మిషను మీద తయారుచేయుచున్నాము.
[illegible]
శ్రీ పినాకిని R. C. C. స్పన్ పైప్ ఇంజనీయరింగువర్క్సు.
కవకాపురం — నెల్లూరు.

కేరళ ఫలితం : కాంగ్రెస్‌వారి కర్తవ్యం

(7 పేజీ తరువాయి)

రం వరకు బెంగాలు గవర్నరుగా పనిచేసిన ముఖర్జీ చేసినట్లు, మంత్రుల జీతాలను రు. 500 గరిష్ట పరిమితిలోకి వెంటనే తెస్తారు. మంత్రులు తాము మామూలుగా లోగడ జీవించినట్టే చిన్నచిన్న ఇండ్లలోనే నివసిస్తారు. గుంగిరీడ్లవలె విందులు వినోదాలు కోటీశ్వరుల కొంపల్లో ఆరగించడం మానివేస్తారు. మతి తప్పినవారివలె అవసరం ఉన్నా లేకున్నా హోటళ్ళు ప్రారంభించడానికి, క్రొత్తదేశాలు సృష్టించుకున్న పాత సినిమాలకు ప్రారంభోత్సవాలు జరపడానికి, పాదుదల కాలువల వంతెనల ప్రారంభోత్సవానికి వందలకొలది మైళ్ల ప్రయాణాలు చీటికిమాటికి చేయరు. కొన్ని కార్లను క్రొత్తవానికిగా పలుమార్లు మార్చరు. పల్లెపట్టణాలలో తమపక్షంవారిని గౌరవ మర్యాదలతో సత్కరించి వారి సలహాలను శ్రద్ధగావింటూ ప్రజల్లో కలిసి మెలిసి సామాన్యులవలె తిరుగుతూ పార్టీని ఏవిధంగా బలపరచవలెనా యని యోచిస్తుంటారు. మద్య నిషేధాన్ని శ్రద్ధగా అమలుజరిపిస్తారు. పోలీసులను ఉన్నతోద్యోగులను పట్టిచూస్తారు. P. W. D. శాఖను ఒకకంట కనిపెడుతారు. కూలీలకు కోటీశ్వరులకు సమాన ప్రతిపత్తి చూపిస్తారు. నిరాడంబరంగా ఉంటారు. వింటారు. ఉంటారు. ఊరూర తమపార్టీని బలపరుస్తారు.

అంతటితో ఆగరు. శాసనసభలో తమ్ము గెలిపించిన పేదసాదలకు ఉపయోగించే తీర్మానాలు చేయిస్తారు. వాటిని గవర్నరుగాని కేంద్రప్రభుత్వంగాని అడ్డగిస్తే కాంగ్రెసును తూర్పారబడతారు. ధనవంతులపైన పన్నులు హెచ్చించి పేదలపైన తగ్గిస్తారు. ఖర్చులను మట్టగిస్తారు, కావలసినన్ని ఋణాలను కేంద్రాన్ని అడుగుతారు. ఇయ్యకుంటే కాంగ్రెసును తిట్టిపోస్తారు. ఇప్పటి న్యాయశాస్త్రానికి, ఇండియా-చట్టానికి విరుద్ధమైనప్పటికి ప్రజలకు సంతోషకరంగా ఉండేచట్టాలు చేస్తారు. కోర్టులుగాని, ఇండియా ప్రసిడెంటుగాని ఆక్షేపించి రద్దుచేస్తే "ధనికతొత్తు కాంగ్రెసు ప్రభుత్వ ప్రజాద్రోహపు చర్యలని వాటిని గర్హించుతారు.

ఈ పనులనే ఆంధ్ర, తమిళ దేశాలలో చేస్తే అనుకున్నంత చక్కగా కలిసిరాదు. కాని కేరళలో విద్యావంతుల సంఖ్య నూటికి 70 పాళ్ళను మించుతుంది. అందువల్ల అటువంటి ప్రజలు పార్టీ ఉన్మత్తతలో తమ పార్టీ పంథాను తగిన ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తూ ఉండగలరు.

కొన్ని సందర్భాలలో మాసిపోయిన గాంధిగారి సూత్రాలనే తాము అమలుపరుస్తున్నామని నమ్మిస్తారు. కొన్ని సన్నివేశాలలో సామాన్యప్రజల కోర్కెలనే మన్నిస్తూ అమలు జరుపుతున్నామని మనలను మండలిస్తారు. అవసరమైనపుడు నెహ్రూను కృష్ణమీనన్‌తో కలిపి పొగడుతారు. లేనపుడు విదేశీ మన నాయకుల్ని హేళనచేసి తిట్టిపోస్తారు. ధరలు తగ్గకుంటే కంట్రోల్సు పెడతారు. కఠినతరంగా వాటిని అమలు జరుపుతారు. తమకు తెలియనిచోట ఎర్ర రష్యా, ఎర్రచీనా నాయకులవద్దకు పోతూవస్తూ సలహాపడుతూ ఉంటారు.

కాంగ్రెసు మాజీ మంత్రులు చేసిన పాపాల్లను, తప్పులను దాఖలా రూపకంగా బహిర్గతపరచి అవమానపరుస్తారు. పెద్ద పెద్ద ప్రజా క్షేమకరమైన ప్రణాళికలను ప్రకటించి కోట్ల కొలది అప్పులను మంజూరు చేయవలెనని ఢిల్లీని కోరుతారు. ఇస్తే తమ మహిమ అంటారు. నిరాకరిస్తే "వాండ్లు ఇయ్యలేదు ఏమి చేయమంటారు?" అని చక్కగా సమాధానము చెప్పుతుంటారు.

ఇంతకూ వారు ఏమిచెప్పినా, యెట్లు చెప్పినా వినేపార్టీ, విని నమ్మేపార్టీ, వారిని గ్రుడ్డిగా అనుసరించే ప్రజలు వారికి అండగా ఉన్నారు. మనం ఎన్నికోట్లు ఖర్చుపెట్టినా, ఎన్ని మహత్తరమైన మంచిపనులు చేసినా, ఎందరు వివేక పరిపాలకులు పొగడినా, నమ్మని ప్రజలు, పార్టీ మనకున్నారు. ఇదే ఉండే తేడా. అంతే!

ఈసారి ఎన్నికలు కాంగ్రెసువారి కండ్లను తెరవలేకపోతే ఇక మనరైలు పాయింటు దాటి కూతవేసినట్లే. మనవంటి దేశభక్తులైన మన వలెనే ఎర్ర రావుటాకు ప్రజల విరోధులైన ఆనాటి కాంగ్రెసు నాయకులైన కృపలానీ, జయప్రకాశ్, కుమారప్ప, రాజగోపాలాచారి, ప్రఫుల్లఘోష్, లోహియా, నబకృష్ణ చౌదరి ఇటువంటి కాంగ్రెసు దిగ్గజాలను పూజ్యులైన వినోబాగారిని మరల మన పోరాటములోని ప్రథమ శ్రేణిలోకి బ్రతిమాలి నైనా పిలుచుకొనిరావలెను. రషియాతోటి ఇచ్చకాలను తగ్గించుకోవలెను. ఇతర దేశాలను బాగు చేయుటకు పూనుకొనేముందు మన దేశాన్ని మరామత్తు చేసుకోవలెను.

డెమాక్రసీ పేరిట జరుగుచుండే పార్టీ నాయక ఎన్నికల హడావుడిని తుద ముట్టించవలెను. గుడిని గోపురాన్ని ఆక్రమించే మహా నాయకులను కొంచెం వెనక్కు పంపించవలెను. మంత్రులపైన ప్రస్తుతం ఉన్న మోజును చాలవరకు తగ్గించవలెను. పార్టీ నాయకులకు సరిసమానమైన గౌరవ మర్యాదలను కలిగించవలెను. శాసనసభ్యులకు, మంత్రులకు కాంగ్రెసు సంఘాలలో ప్రాతినిధ్యాన్ని నిరాకరించవలెను.

అంతేకాదు, బూజుపట్టుతున్న కాంగ్రెసు మందిరాలను, ఆశయాలను, ప్రణాళికలను పులకాపుచేసి, పాతఅర్చకులను వెతికి పిలుచుకొనివచ్చి, కాంగ్రెసు ఆనాటి మర్యాదను పునః ప్రతిష్ఠించవలెను. బోటనవ్రేలి ముద్రల సభ్యత్వాలను ఖండితముగా రద్దు పరచవలెను. కార్యకర్తల జాబితాలను పరిశోధించవలెను. పార్టీకి వెతికి ద్రోహముచేసిన నాయకులను నిర్మొహమాటముగా ఇంటికి పంపించవలెను. కాంగ్రెసు కార్యదర్శులు, అధ్యక్షులు త్యాగశీలురుగా ఉండవలెను. సాధ్యమైనంత వరకు పార్టీని ప్రభుత్వానికి నిచ్చెనగా ఉండకుండునట్లు చేయవలెను. ఒకతడవ మంత్రి అయిన వ్యక్తిని జీవితాంతమువరకు ఆదే పదవులకు బలపరచే పద్ధతిని మాన్పి అధికార వ్యామోహాన్ని తగ్గించవలెను.

ఎవరేమన్నా సరే మాసిపోతున్న గాంధిగారి అడుగుజాడలను శ్రద్ధగా పరిశీలించి వానిలో నడువవలెను. స్వరాజ్యాన్ని సంపాదించిన మహనీయుని ప్రజ్ఞ దాన్ని నిలుపుకొడానికి ఉపకరింపక పోదు. పుస్తకాల్లోకి ఎక్కిన మద్యనిషేధం మొదలైన చట్టాలను చక్కగా అమలుజరుపవలెను. ఈ శక్తి కలిగేటంతవరకు కొత్తవానిని చేయడం తగ్గించుకోవలెను.

కనీస మానవ హక్కులచట్టం చాలవరకు మన కొంపదీసింది. వెంటనే దీన్ని కాలానుగుణ్యంగా సవరించవలెను. ఇకపైన నియోజక వర్గాల విస్తీర్ణాలను తగ్గించవలెను. పార్లమెంటుకు చాయగా ఎన్నుకొనే పద్ధతిని విసర్జించవలెను. ఇద్దరు ముగ్గురు సభ్యులను ఎన్నుకొనే బ్రహ్మాండమైన నియోజకవర్గాలను ఏక సభ్యవర్గాలుగా మార్చవలెను. కాంగ్రెసు పార్టీకి కావలసినంత ఫండు వసూలుచేసి సేవ చేసినవిస్పష్టమైన పేద కాంగ్రెసువారిని గెలిపించవలెను. పరిగ పేటల పట్టు పంచల "[illegible]" ప్రసన్నలకు ఉపవిత స్థానాలకు పంపించవలెను. పోషకజాన్ని స్థాపించు [illegible] ఎన్నిక సంబంధాన్ని కలిగించవలెను.

ఇప్పటికైనా కాంగ్రెసువారు కమ్యూనిస్టుల యుద్ధకాలను వదలుకోవలెను. కమ్యూనిస్టు సంఘసేవకులవారు కాంగ్రెసులో కలవరు. కలిసినా ప్రాతిపదర్శకులు వదలరు. వదలినా చిరకాలము కనిపెట్టుకొనివుండరు. కాంగ్రెసు మహోన్నతి, కాంగ్రెసునుపెంచి, కాంగ్రెసు కొరకు సర్వస్వము ధారపోసిన భక్తులను తుంగలో త్రొక్కి క్రొత్తభిక్షుగాండ్లకు కాంగ్రెసు దేవాలయాలను అప్పగించడం మరవరాని విద్రోహము. భరింపరాని అరిష్టము.

మహానాయకులైన నెహ్రూజీగారు చెప్పకొంటేగాని ప్రతిపక్షములోని స్వైరాక్యము మన బలహీనతకు, లోపభూయిష్టమైన మన ప్రవర్తనకు ప్రబలమైననిదర్శనము. పనికిమాలిన, అవినీతిపరులైన పార్టీవిద్రోహులైన, ఆత్మవంచకులైన శిష్యగణము వేలు లక్షలుగా జయజయ ధ్వానాలు చేసినా నెహ్రూవంటి నాయకమణి మటుకు ఏమి చేయగలడు?

కమ్యూనిజము, పుట్టింటిలో పడిపోతున్నా మెట్టినయింట్లో విజృంభించడాన్ని పులకరింతలతో తిలకిస్తూ కమ్యూనిస్టు నాయకుడు ప్రేరేపించుతూవుండడు. ఇది ఇండియా కమ్యూనిస్టులకు యుగసంధవంటిది. ఇక పైన వారి చరిత్ర, చర్య, చహరా పూర్తిగామారిపోగలవు.

కాంగ్రెసు ఇండియాకు ఇది ప్లాసీయుద్ధము వంటిది. నిదానించి యోచిస్తే కేరళ పరాజయము కాశ్మీరయుద్ధానికన్న మించిన గడ్డు సమస్య. దీన్ని గ్రహించేనాయకులు, ప్రజలు మనకులేకపోవడమే మనయిప్పటిదురదృష్టము. కాంగ్రెసు ధ్వజస్తంభాలైన బీహారు, ఉత్తర, మధ్యప్రదేశాలలోను, బొంబాయి రాష్ట్రంలోను కాంగ్రెసు గాయపడటం, కేరళలో అగర్భవిరోధులకులొంగిపోవడం, ఒరిస్సాలో గెలువలేకపోవడం మన కాంగ్రెసు పార్టీ యొక్క అపమర్థతకు, దూరదృష్టి నశింపునకు, ప్రజాహృదయాన్ని గ్రహించలేకపోయినందుకు నిదర్శనము. ఆయారాష్ట్ర కాంగ్రెసు సంఘాలు ఈ నిందనుమోయకతప్పదు. క్రింది పరిస్థితులను పరిశీలించే అవకాశంలేకపోవడం, అధికారనిచ్చెనలను అహోరాత్రాలు ఎగప్రాకడే తప్ప మరోయోచనలేని కాంగ్రెసు కార్యకర్తలపైన ఆధారపడటం పైవారిలోపము. తమకు పట్టనివారివలె సినిమాల్లోని ప్రేక్షకులు చూస్తున్నట్లు దేశస్వాతంత్ర్యాన్ని తారుమారు చేసే ఈ విలయతాటకాన్ని వీక్షిస్తూ ఊరకుండడం ప్రజలతప్పు.

ఈ నెలాఖరులో ఢిల్లీలో సమావేశం కానున్న రాష్ట్రకాంగ్రెసు నాయకుల సమావేశంలో ఈ సమస్యలన్నిచర్చకు రాగలవు. దేవునివంటి నిష్కామకర్మ, నెహ్రూవంటి ప్రపంచ ప్రతిష్ఠకల ప్రజానాయకుడు మనకు చుక్కానులుగావున్నపుడు సాగిపోలేక పెనుగాలిలో చిక్కుకొన్న చిన్నపడవకు గత్యంతరం ఒక్కటే —

భారతదేశ చరిత్రను ఎన్నోపర్యాయములు తారుమారుచేసిన ఆయువుపట్టులు పశ్చిమోత్తర సరిహద్దు; దక్షిణహిందూస్థానము. రెండు వైపులనుండి విరోధవర్గాలు ఒక్కమారు విజృంభింప సమకట్టడం మనకున్న ఉపద్రవము, ఇరువురి ఏకకాల విరోధము అపాయకరమని కొందరి అభిప్రాయము. ఏ ఒక్కరి స్నేహమైనా ఉపద్రవాన్ని నివారించుటకు, లేకపోతే నిదానింపజేయుటకు మార్గాంతరమని మరికొందరి అభిప్రాయము. ఒకటి పరాయి దేశము అంటు. మరొకటి ప్రక్కలోనిబల్లెము. ఏ మార్గము వరించ తగదన్నదో మన నాయకులు కొలదికాలములోనే నిర్ణయించగలరు.

హైద్రాబాద్ ఆల్విన్ కంపెనీవారి స్టీలుసామాన్లు



మంచి బలముకలిగిన ఇనుప పెట్టెలు,
అందంగా, గట్టిగానుండు స్టీలుబీరువాలు,
స్టీలు ఫైలింగ్ కేబినెట్లు, స్టీలు ర్యాకులు,
కుర్చీలు — ఒకటనేమిటి
అన్ని స్టీలుసామానులు



మరియు ప్రఖ్యాతిగన్న మ్యాటెక్స్ కంపెనీవారి
ఫర్నిచర్ మెంట్లు — రాయల్ వైపు మిషన్లు
మద్రాసు ధరలకే యిచ్చట లభించును.

దయచేసి ఒకసారి విచ్చేసిచూడండి

సి. యం. ఆర్ అండ్ కంపెనీ,
(గాంధివిగ్రహంవద్ద)
ట్రంకురోడ్డు — నెల్లూరు
బ్రాంచి : కొత్తపేట - చిత్తూరు.

పంచాంగం

(6వ పేజీ తరువాత)

వారం రాత్రి మూడో జామున మీనలగ్నంలో రవి ఆర్ద్రా ప్రవేశం. తిథిఫలం కలహ ప్రదం — వారఫలంశుభమ్, నక్షత్రఫలం సువృష్టి, యోగఫలం శుభమ్, కరణఫలం దుర్భిక్షమ్‌ంలగ్న ఫలం సస్యవృద్ధి, కాలఫలం సువృష్టి, సస్యసమృద్ధి.

మకరసంక్రాంతి ఫలమ్

14–1–1958 తేదీ పుష్యబహుళ నవమి మంగళవారం సూర్యోదయాత్పూర్వం ప్రాత స్సంధ్యాసమయే రవేర్మకర ప్రవేశః. అస్య పురుషస్య లక్షణమ్. 3 తలలు, 2 ముఖములు, 5 నోరులు, 3 కళ్లు, పెదల్పు చెవ్వు, యుగ్మిదంతం, పొడుగుముక్కు, 8 చేతులు, 2 కాళ్లు, వికృతాకారం, వల్లనిదాయ, 6 ఆమడ పెడల్పు 100 ఆమడపొడవు, స్త్రీపురుష రూపం, నీలవస్త్రధారణ ఫలం ప్రజాక్షయమ్. క్షీరాహారఫలం క్షామం. కోదండాయుధ ఫలం. రోగం. గజవాహనఫలం. యుద్ధం తిథిఫలం ప్రళయం. వారఫలం చోరభయం. నక్షత్రఫలం శుభం. యోగ ఫలం సస్య నాశః, కరణఫలం సువృష్టి. లగ్నఫలం విప్రానారిష్టం. కాలఫలం గోపాలకానాం నష్టం.

కర్తరి

1957 మేనెల 7 తేదీమొదలు 28 తేదీ వరకు డొల్లు కర్తరి.

గురుశుక్ర మౌఢ్యములు

1957 సెప్టెంబరు 18 తేదీ మొదలు అక్టోబరు 18 తేదీవరకు గురుమౌఢ్యము.

1957 మేనెల 19 తేదీవరకు ప్రాక్ శుక్ర మౌఢ్యము.

కృష్ణా పుష్కరము

జూన్ 25 తేదీ కృష్ణానదీ పుష్కర ప్రవేశః

చంద్రగ్రహణములు

18–5–1957 తేదీ రాత్రి 3 జామున చంద్రగ్రహణమ్, 7–11–1957 తేదీ రాత్రి 1 జామున చంద్రగ్రహణమ్.

ధరలు

1–4–1957 తేదీ హేవిళంబి నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి సోమవారం రేవతీ నక్షత్రము కన్యతిథి విషఘటికలు లేవు. యీ తిథిన మానవ జీవితావసర వస్తురాసు లన్నియు వెలలు సరసముగాయుండువచ్చును.

—తరువాత 20వ పేజీలో

క్రొత్త నాణెములు... 1957 ఏప్రిల్ 1, నుండి



మారకపు పట్టీ

(ఇటీవల మార్పుచేయబడిన (1906 సం॥పు) భారతీయ నాణెముల చట్టము సెక్షన్ 14(2) ప్రకారము భిన్నాలు లేకుండా దగ్గర నయాపైసాకు సరిచూడబడిన) నయాపైసాల విలువలను క్రింది పట్టీ సూచించు చున్నది. అణాలు, కానులు నాణెముల విలువను నయాపైసాలలో దగ్గర నయాపైసాకు మార్చవలెను. 1/2 లేక అంతకన్న తక్కువగానున్న భిన్నపు నయాపైసాలను వదిలి, 1/2 వంతుకన్న ఎక్కువగానున్నచో 1 నయాపైసాగను చూచుకొనవలెను.

ప్రస్తుతము చలామణిలో ఉన్న నాణెముల విలువ

10 నయా పైసాలు — (1 రూ॥లో 1/10వ వంతు) — 1 అణా 7.2 పై
5 నయా పైసాలు — (1 రూ॥లో 1/20వ వంతు) — 9.6 పై
2 నయా పైసాలు — (1 రూ॥లో 1/50వ వంతు) — 3.84 పై
1 నయా పైసా — (1 రూ॥లో 1/100వ వంతు) — 1.92 పై

పైన చూపబడిన కొత్త నాణెములతోబాటు 1 కాని లేక 1/4 వంతు అణా, 2 కానులు లేక 1/2 అణా, ఒక అణా, 2 అణాలు (బేడ), 4 అణాలు (పావలా) మరియు 8 అణాలు (అర్ధ రూపాయి) — పాత నాణెములు కూడా చలామణిలో ఉండును. పావలా, అర్ధ రూపాయి నాణెములు వరుసగా 25 నయాపైసాలు, 50 నయాపైసాలు. వీటిని ఈ విధంగానే వాడ వచ్చును. క్రొత్త నాణెములు పాత నాణెములు కూడా ఒకేసారిగా ఇచ్చుటకుగాని, మధ్య మధ్య ఇచ్చుటకుగాని న్యాయ సమ్మతమైనవి.

మార్చుకొనుటకు సౌకర్యములు :

రిజర్వు బ్యాంకు ఆఫీసుల లోను, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, ఇతర ఏజెన్సీ బ్యాంకులు, ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను మార్చుకొనుటకు సౌకర్యములు ఏర్పాటు చేయబడును.

ప్రస్తుతము చలామణిలో ఉన్న 4 అణాలు (పావలా) కాని గుణజములైన 8 అణాలు (అర్ధ రూపాయి), 12 అణాలు (ముప్పావలా), 1 రూపాయి విలువగల నాణెములను మాత్రమే కొత్త నాణెములుగా మార్చుకొనవచ్చును.

మారకపు పట్టీ

ఒక పర్యాయము అణాలు, దమ్మిళ్లలో ఇవ్వవలసిన విలువకు సరియగు నయాపైసాల విలువ.

ప్రస్తుత నాణెము అణా	పై	కొత్త నాణెము నయాపైసాలు	ప్రస్తుత నాణెము అణా	పై	కొత్త నాణెము నయాపైసాలు	ప్రస్తుత నాణెము అణా	పై	కొత్త నాణెము నయాపైసాలు	ప్రస్తుత నాణెము అణా	పై	కొత్త నాణెము నయాపైసాలు
0	3	2	4	3	27	8	3	52	12	3	77
0	6	3	4	6	28	8	6	53	12	6	78
0	9	5	4	9	30	8	9	55	12	9	80
1 అణా		6	5 అణాలు		31	9 అణాలు		56	13 అణాలు		81
1	3	8	5	3	33	9	3	58	13	3	83
1	6	9	5	6	34	9	6	59	13	6	84
1	9	11	5	9	36	9	9	61	13	9	86
2 అణాలు		12	6 అణాలు		37	10 అణాలు		62	14 అణాలు		87
2	3	14	6	3	39	10	3	64	14	3	89
2	6	16	6	6	41	10	6	66	14	6	91
2	9	17	6	9	42	10	9	67	14	9	92
3 అణాలు		19	7 అణాలు		44	11 అణాలు		69	15 అణాలు		94
3	3	20	7	3	45	11	3	70	15	3	95
3	6	22	7	6	47	11	6	72	15	6	97
3	9	23	7	9	48	11	9	73	15	9	98
4 అణాలు		25	8 అణాలు		50	12 అణాలు		75	16 అణాలు		100

పై పట్టీలో చూపిన విధముగా దగ్గర నయాపైసాకు సరిచూడబడడము ఒక వ్యవహారము పొంతమైన ఏమ్మట అణాలు, దమ్మిళ్లలో ఇవ్వవలసిన ఏ మొత్తమైనను నయాపైసాలకు మార్చవలెను. కొత్త నాణెములలోగాని, పాత నాణెములలోగాని లేక రెండు చేర్చిగాని మీ అనుకూలమునుబట్టి మీరు ఇవ్వవలసిన దబ్బును ఈయవచ్చును.

కాబట్టి క్రింద చెప్పబడ్డ ఉదాహరణల ప్రకారం పూర్తిగా వ్యవహారము అయిన పిమ్మట మాత్రమే దబ్బు ఇవ్వవలసి వచ్చినప్పుడూ, చిల్లర తీసుకొనవలసి వచ్చినప్పుడూ ఈ పట్టీని ఉపయోగించుకొన వచ్చును.

అణా దమ్మిడీలలోనున్న ఒక వస్తువుయొక్క శేల్లు లేక యూనిట్ ధరలను నయాపైసాలకు మార్చరాదు. ఇవ్వవలసిన మొత్తం దబ్బుకే సమాన నయాపైసాలు లెక్కపెట్టాలి.

ఉదాహరణలు :

ఒక్కొక్కటి 3 అణాల చొప్పున 50 వస్తువులను కొనినచో, మొదట రూపాయిలు, అణాలలో మొత్తమును కట్టండి. మీరు అవిధంగా 9 రూ. 6 అణాలు ఇవ్వవలసి ఉంటుంది.

మీదగ్గర అన్ని నయాపైసాలే ఉన్నాయనుకొండి, 6 అణాలు 37 నయాపైసాలకు సమానమని మీరు గమనించగలరు. కాబట్టి మీరు వెంటనే 9 రూపాయలు, 37 నయాపైసాలు ఇచ్చేస్తారు.

నయాపైసాలలో ఇదీదు లెక్కనా సమానమే. 3 అణాలు 18¾ నయాపైసాలకు సమానము. దీనిని 50 చేత హెచ్చవేయవచ్చును. కాని 3 అణాలకు భిన్నం లేకుండా పూర్ణాంకంగా చూప బడ్డ నయాపైసాలు (19 నయాపైసాలు) తీసుకొని 50చే హెచ్చించడము తప్పు.

ఇదే విధంగా మీరు ఒక వర్తకునివద్ద ఒకేసారి వివిధ వస్తువులు, అణాలు, దమ్మిడీలలో చెప్పినచో మొదట మొత్తమును రూపాయి, అణా దమ్మిళ్లలో వేరని కట్టండి. కొత్త నాణెములలో మొత్తమును ఇవ్వదలచుకొన్నచో, వేరని మొత్తమునకు అణా దమ్మిళ్లలో మారకపు పట్టీని ఉపయోగించడం.

ఈ క్రిందివాటిని జ్ఞాపకముంచుకుంటే మారకములను సులభపరచుకోవచ్చు.

4 అణాలు ...... 25 నయాపైసాలు
8 అణాలు ...... 50 నయాపైసాలు
12 అణాలు ...... 75 నయాపైసాలు
1 రూపాయి...... 100 నయాపైసాలు

ఉదాహరణలు :

(1) మీరు 10¾ అణాలు ఇవ్వవలసినచోట మొదట 8 అణాలు లేక 50 నయాపైసాలు ఇవ్వు. మిగిలిన 2¾ అణాలకు 16 నయాపైసాలు ఇవ్వాలి.

(2) నయాపైసాలు 38 ఇవ్వవలసి వచ్చినప్పుడు మొదట 4 అణాలు లేక 25 నయాపైసాలు, తరువాత మిగిలిన 13 నయా పైసాలకు ఒక అణా తొమ్మిది దమ్మిళ్లు లెక్క కట్టుకొని ఇవ్వ వచ్చు.

ఉదాహరణలు : (ఇవ్వవలసిన మొత్తము అణాలు దమ్మిడీలలో ఉన్నప్పుడు)

ఒక్కొక్క వస్తువు 1¾ అణా చొప్పున 12 వస్తువులకు ఇవ్వవలసిన మొత్తము 1 రూ॥ 5 అణాలు. కొనకుపవారుడు పూర్తి మొత్తమును పాత నాణెములలో ఇవ్వవచ్చును.

లేదా

1 రూపాయి 13 నయాపైసాలు (పట్టీలో సూచించిన ప్రకారము 5 అణాలు 13 నయాపైసాలకు సమానము) ఇవ్వవచ్చును.

పై ఉదాహరణలో కొనబడినాయను పూర్తిగా పాత నాణెములు 2 రూపాయిల మొత్తమును ఇచ్చి మిగతా చిల్లర అడగవచ్చు. చిల్లర రావలసిన మొత్తము 11 అణాలు. అది పూర్తిగా పాత నాణెములలోగాని కొత్త నాణెములలోగాని ఇయ్యవచ్చు. లేదా కొంత పాత నాణెములలోను కొంత కొత్త నాణెములలోను ఈయవచ్చు. ఎనిమిది అణాలు పాత నాణెములలోను మిగిలిన 6 అణాలు క్రొత్త నాణెములలోను ఇవ్వబడవచ్చును. పైన చూపిన పట్టీని ఉపయోగించి 6 అణాలకు సరియగు 37 నయాపైసాలను లెక్కగొనుడు.

ఉదాహరణలు : (ఇవ్వవలసిన మొత్తము నయాపైసాలలో ఉన్నప్పుడు)

ఒక వస్తువు వెల 11 నయాపైసాలు అయినప్పుడు దాని విలువ పూర్తిగా కొత్త నాణెములలో గాని లేక పాత నాణెములలో 1 అణా 9 దమ్మిడీలుగా గాని (పట్టీ ప్రకారము 1 అణా 9 దమ్మిడీలు 11 నయాపైసలకు సమానము) ఇయ్యవచ్చు.

ఒక వ్యాపారస్తుడు 11 నయాపైసాలు ఇవ్వవలసినప్పుడు 20 నయాపైసాలు ఇచ్చినచో అతనికి రావలసిన చిల్లర 9 నయాపైసాలు లేక పాత నాణెములలో దానికి సరియగు 1 అణా 6 దమ్మిడీలు.

కొనుగోలుదారు 11 నయాపైసాలు ఇవ్వవలసినప్పుడు పావలా నాణెము ఇచ్చి మిగతా చిల్లరను అడగవచ్చు. పావలా సరిగా 25 నయాపైసాలు, తిరిగి ఇవ్వవలసిన చిల్లర 14 నయాపైసాలు. అది పూర్తిగా కొత్త నాణెములలోగాని పూర్తిగా పాత నాణెములలో, 2 అణాల 3 దమ్మిడీలకు సరియగు 14 నయాపైసా లలోగాని ఇయ్యవచ్చు. లేదా ఒక అణా (6 నయాపైసాలు) & 8 నయాపైసాలు కొత్త నాణెములలో కూడా ఈయవచ్చు.

DA 56/280-76

దీనిని దాచండి-ఇది మీకు ఉపయోగ పడుతుంది!

దేశదేశముల నిలబెట్టి ప్రపంచ
ప్రఖ్యాతి బడసిన
వెంకటగిరి
జరీచీరలు
సన్నకండువాలు
అంచుల చీరలు
శేసుల చీరలు
230 నెంబరు నున్నితమైన నూలుదారాల్లో
ఉతికే కొద్ది రంగులిచ్చే మనోహరమైన
వలువలు మొత్తంగాను—చిల్లరగాను
అందించగలము

మా సంస్థలో నేడు 400 మగ్గములు
పనిచేయుచున్నవని తెలుపుటకు
గర్వించుచున్నాము.

వెంకటగిరి
హేండ్‌లూమ్ వీవర్సు
కో-ఆపరేటివ్ సొసైటి, లిమిటెడ్
వెంకటగిరి టవున్

కాకినాడ ప్రిన్సిపల్ సబుకోర్టులో

O. S. 135 of 51. E. P. 688 of 54.

ముత్తా మంగరాజుగారు, సాకిన్ - కాకినాడ
... —వాదిగారు.

బిచ్చు చినవెంకటాద్రియ్యగారు వగైరా
... —ప్రతివాదులు.

పదరు నెంబరులో ప్రతివాద్లు తా॥ యీ దిగువ పెద్దాపురం దాఖలా కలపాక గ్రామం తాలూకు డిక్రీట్ రెంటు యీనాంపల్లం భూములు వివరం:- రీ సర్వే నెం 71/2 రు పూరా పల్లం య 1-14 ట్లు, నెం 80 రు పూరా య 2-59 ట్లు, నెం 242/4 రు య 0-80 ట్లు నెం 89 రు, య 23-12 ట్లు, నెం 136/4 రు, య 1-10 ట్లు, నెం 149/4 రు య 0-44 ట్లు నెం 155/2 రు య 1-82 ట్లు. మొత్తము: య 31—71 ట్లులోను ప్రతివాదులు తా॥ అనిర్దిష్టమైన క్కీ వంతువాటా ఇష్టిహారు వరకు లకులోబర్చి హైకోర్టువారిఎదుట రూ. 9000/- కిమ్మతునుండి 17-4-57 తేది పగలు 11 గం॥ లగాయతు వేలము వేయబడును. వివరములను వాదిఅడ్వకేటుగారిఆఫీసులో తెల్సుకోవలెను

—చక్కా సూర్యనారాయణ,
వాదిగారి అడ్వకేటు.

పద్మా కాఫీపొడి
టవునుహాలు ఎదుట
ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఇంపితమైన సువాసన
బుద్ధికి చురుకుదనము
మనసుకు హాయినిచ్చును.

ఎప్పటికప్పుడు పొడిచేసి
యివ్వబడును.

మార్గరెట్ కజిన్స్

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

డాక్టర్ అనిబిసెంటు, సోదరి నివేదిత, దీనబంధు ఆండ్రూస్, అరండేలు ప్రభృతులగు అన్య దేశీయులు భారతమాతకు అనుంగు పెంపుడుబిడ్డలై ధన్యమొందితిమని భావించిరి. ఆ శ్రేణికి చెందినవారే కజిన్సు దంపతులు.

భారతదేశము, రాజకీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక పునరుజ్జీవమునకై అనిబిసెంటు సతి నిర్వహించిన ఉద్యమము లన్నిటను కజిన్సు దంపతులు పాల్గొనిరి.

కజిన్సు సతి భారత మహిళా లోకమునకు చిరపరిచితురాలు. ఆమె జన్మచే ఐరిషు జాతికి చెందినను, భారత మహిళా అభ్యుదయము నందు భారత స్త్రీ లందరికంటె అధికముగ కృషిచేసినది.

మహిళా సేవా సమాజమును, శిశు స్వాగత కేంద్రమును స్థాపించినది ఆమెయే. 10, 17 ప్రప్రథమున అఖిలభారత మహిళా సభ సమావేశపరచిన గౌరవము ఆమెకే చెల్లును.

నేయేల భారత మహిళా లోకోద్ధరణము నకు కంకణము దాల్చినది మార్గరెట్ కజిన్సు.

భారత భూమికి అనిబిసెంటు ఆహ్వానము అందుకొని 14, 15 లో ఆ పుణ్య దంపతులు అరుదెంచిరి.

కజిన్సు, కవి, లలిత కళోపాసకుడు, గొప్ప చిత్రకళా విమర్శకుడు.

ఆయన అనుంగు అర్ధాంగి యగు మార్గరెట్ సంగీతమునందు సాటిలేని మేటి విదుషీమణి.

కజిన్సు సతి మన దేశమున, విద్యా వ్యాప కమునందును, స్త్రీజన హక్కుల పోరాటము లోను, స్వరాజ్య సమరమునందును అద్వితీయ ముగ కృషి యొనర్చినది.

ఆ దంపతులు మదనపల్లియందు దివ్యజ్ఞాన కళాశాలను అద్భుతమైన ఒకవిద్యాకేంద్రముగా ఒనర్చిరి. విద్యతో ఉత్తమ ఆదర్శములను గరపిరి. అందులో కజిన్సు సతి విద్యార్థులందు దేశాభిమానము, మతాభిమానము, చిత్రలేఖ నము, సంగీతము, ప్రకృతి సౌందర్యోపాసన ములందు అభిరుచి కలుగజేసెను.

జాతీయ విద్యావ్యాప్తికి వారధికముగ తోడ్పడిరి.

పూనా విశ్వవిద్యాలయమువారు కజిన్సు సతిని ఎన్నుకొనిరి.

ఢిల్లీలోని స్త్రీల ఇర్విన్ కళాశాల ఈమె ప్రోత్సాహమువనే స్థాపించబడెను.

ప్రస్తుతము వెంకటసుబ్బారావుగారి సతిచే పోషింపబడుతున్న సేవాసదనము ముప్పది ఏండ్ల క్రితము కజిన్సు సతిచే స్థాపింపబడినదే.

మంగుళూరునందు స్త్రీల కళాశాలకు ప్రిన్సుపాలుగా ఆమె కొంతకాల ముండెను.

మార్గరెట్ 1878 న నవంబరు 7 తారీఖున ఐర్లండు దేశములోని బాయిల్ (Boyle) పట్టణమున జననమొందెను, సంగీతవిద్య నభ్యసించి పట్టము గాంచినది.

ఆమె 1900 లో కజిన్సును పరిణయమాడెను. 1903లో మార్గరెట్ కజిన్సు దివ్యజ్ఞాన సమాజమునందు చేరెను.

దివ్యజ్ఞాన సమాజములో చేరిన-టినుండి ఆ దంపతులు శాకాహారులుగుటగా లోక కల్యాణమునకై సేవచేయుచుండిరి.

స్త్రీ స్వాతంత్ర్యము, స్త్రీలవోటింగు హక్కునకై బ్రహ్మాండమైన ఉద్యమమును ఆరంభించినపుడు అందులో ఆమె కడిభుజముగ కజిన్సుసతి కృషిచేసెను. ఇంగ్లండులోను, ఐర్లండులోను ఆమె అధికముగ కృషిచేసె కారాగారమున కరిగెను.

కజిన్సు సతి విశ్వంచుండున్నప్పుడే, హిందూ బౌద్ధ మహమ్మదీయ వేదాంతము లను పరిశీలించెను. భారతభూమియందు సంపూర్ణ సానుభూతితో, భారతమహిళా సేవకై స్వీయ జీవితమును అంకితమొనర్చవలె ననెడి ఆశయముల అరుదెంచి, కృతార్థత గాంచినది. —కౌరవ 22 పేజీలో

పంచాంగం
(19 పేజీలోరవ)

అరిష్టములు

యీ నూతన వత్సరమున గురు అతిచార రాశి త్రయ సంచారదోషమువలన ప్రపంచ మంతటను ప్రబలారిష్టములు పమరధీతి చోర రోగాగ్ని అతివృష్టి అనావృష్టి రాజకీయ సంస్థా పాలనలు తీవ్ర అలజడికి మార్గములు కలుగవచ్చునని చెప్పియున్నది—

శుభములు

హేవిళంబి నామసంవత్సర ఆరంభదిన మున రేవతి దేవగణ నక్షత్రము రవిచంద్ర బుధ శుక్రుల మీనమున సుఖుస్థాయుండి పరిస్థితి వీక్షణవలన బాలవృద్ధ దైవసేవ పాత్రిష్ఠ దానధర్మ పరోపకారములు చేయు వారికి క్షేమలాభవిజయములు తప్పక కలుగును.

ఆంధ్ర లలితకళా రంగములో ప్రస్తుతి కెక్కిన పారిజాతము ★

స్వర్గీయ మాధవపెద్ది

—శ్రీ దేపతా సుబ్బారావు బి. ఏ., బి. ఎల్.

ఆంధ్ర నాటకరంగ తారాపథమునుంచి ఒక తేజోవంతమగు నక్షత్రము రాలిపడిపోయి నది. భారతములోని దుర్యోధనునిపాత్రకే విశిష్ట తను చేకూర్చగలిగిన "రారాజు" యిక మనకు లేడు. బొబ్బిలివీరులను స్మరణకు తేజాలిన ధీరోదాత్త నాయకుడు "రంగారావు" యిక మనకు కనిపించడు. భారతజాతికి సమైక్యతను కలిగించి దాస్యశృంఖలాలను త్రెంపజాలిన ఆదర్శ జాతీయమహానాయకుడు, "ఛత్రపతి శివాజీ" కనుమరుగై పోయినాడు.

యిది మన కళారంగంలో అంతర్యారంలో పూరింపబడే లోటు కాదు. యీ లోటు పూరింపబడుతుంది అనే ఆశకూడా లేదు.

శ్రీ మాధవపెద్ది ఆంధ్రలో ఆబాలగోపా లమునకు పూజనీయుడు. ఎప్పుడూ రంగస్థ లముమీద చూడడంతప్ప 9-3-57 రాత్రి 7 గంటలవరకూ ఆయనను వేషములేకుండా యెప్పుడు నేనుచూడటం తటస్థపడలేదు. ఆంధ్రలోవున్న నటకులందరిలోకి కొద్దిగనో, గొప్పగనో, నాటపరిచయం వున్నదికాని ఈ యనొక్కరితోనే అది కలగలేదు.

కాలుచేతులు కదల్చలేని స్థితిలోవున్నా, నోటిమాట లేకపోయినా, కన్నులలోని ఆ రాజసత్వం., ఠీవియేమీ తగ్గలేదు ఆయనలో.

చాలామంది నటీనటులు సంగీతనైపుణ్యం వల్లనో, హావభావ విలాసాదుల చేతనో, ఆంగి కాభినయము కతననో, రాణింపుకు వస్తారు. మాధవపెద్దిని నటనలో యింత వున్నతిస్థా యికి తెచ్చినవి ఆయన ఆహార్యం, ఆయ నలో జీర్ణించివున్న స్వాభావికమైన రాజ సత్వము, కీవి ఆయన కండ్లలోవున్న నటనా ప్రతిభ. చాలామంది నటకులు చేతులుత్రిప్పి, పెదుగుడుకుడి రాగాలు అరగంటవరకు తీసి తమభావాల్ని ప్రకటనచేస్తారు. కాని యీయన కండ్లతో తన నటనా ప్రాగల్భ్యాన్ని ప్రదర్శించగలరు. అటువంటి Expressive eyes ఆయనకు భగవంతుడు ప్రసాదించినాడు. బళ్లారి రాఘవ కండ్లుగూడా యిట్లాంటివే.

ఏను చేసిన వేషాలు అన్ని రాణించినవి. శివాజీ, రంగారావు, దుర్యోధనుడు, కీచకుడు వీరి అభిమానపాత్రలు. ఆ హాస్యము విష యములో వీరుచూపినశ్రద్ధ అంతాయింతా కాదు. తానునటించే పాత్రను తనలో జీర్ణం చేసుకొని, ఆ పాత్రలకే విశిష్టతను చేకూర్చిన ప్రతిభా ప్రాగల్భ్యశాలి మాధవపెద్ది. ఆంధ్ర లలితకళారంగ నందనోద్యానంలో ప్రస్తుతికెక్కిన పారిజాతము మాధవపెద్ది.

పద్యాలు చదవడంలో వీరి ప్రత్యేకత. అలా పద్యాలు చదివేవారు ఆంధ్రనాటక రంగంలో యింకెవరూ లేరని దృఢంగా చెప్ప గలను. వీరిపద్ధతిలో సంగీతానికి ప్రాముఖ్యత లేనేలేదు. కాని యెన్నిసార్లు చదివినా యింకా వినాలనే అనిపించేది. పద్యములోని భావం ప్రేక్షకునికి వీరు కరతలామలకం చేసే వారు. అదివారి పూర్వజన్మ సంస్కార విశేష మేమో! "సమరస్థానిలి నొక్కచేయి తెగి యుండె" అని చదువుతూ శివాజీపాత్రలోను, "అభయ మొసంగినాడ" అనిచదువుతూ రంగారావు పాత్రలోను వీరు రంగస్థలముమీదకు వచ్చేదృశ్యాలు ఏనాటికీ మరువలేము.

తానునటించే పాత్రలను గురించి వీరు సాకల్యంగా గ్రంథపరిశీలన చేసేవారట. సంస్కృతిగలవ్యక్తి. లేకుంటే ఆయాపాత్ర లలో ఆట్టిరాణింపునకు అవకాశం వుండి వుండేదికాదు.

నిరంతరము సాము గారిడీల కాకలుతీరి, యే దుర్వ్యసనములేని యీతడు పక్షవాత ముతో అస్తమించడం చాలా శోచనీయము.

ఆ ప్రతిభావంతుడు మనకు కరవైపోయి నాడు. ఇంతలో అటువంటి ప్రజ్ఞాశాలిని మనం రంగస్థలముమీద చూడలేమని నా నమ్మకము. ఆతనిఆత్మకు పరిపూర్ణశాంతి కలుగ వలెనని ప్రార్థిస్తున్నాను. నటరాజు పాద పద్మములకడ తానూ "నటరాజు"గా పరిపూర్ణ శాంతిలభించునుగాక. రాజరాజు, శివాజీమహా రాజు, రంగరాయ భూపాలుడు తమపాత్రల లోని తాముమొదుగగ విన్యాసాలను క్షీరపథ మ్మండియే తెలుసుకుంటారు స్వర్గసీమలలో.

సోమశిల

—ముగిసిపోలేదు
★
—ముగిసిపోదు

పోమశిల ప్రాజెక్టు ప్రయత్నములు మొదలు పరకు సాగెనని ఇటీవల కొందరు ప్రశ్నించిరి. గతచిన జనవరి నెలలో నెల్లూరులో జరిగిన కాంగ్రెసు రాజకీయ మహాసభలో ఆంధ్రి ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారినుటలో ఆ ప్రాజెక్టు ముగిసివదనికే అదంత నిజము అని మరికొందరడిగిరి. ఈ ప్రశ్నలకు జవాబులప్పుడే చెప్పదగియున్నను కొంత కాల మాపితిని. కొన్ని వివరములను యిందు వివరింతును.

రెండవ పంచవర్ష ప్రణాళికలో 'సోమశిల' కాంక్షిత కావచ్చునని యూహించబడెను. అందుకొరకు ఆంధ్రి ప్రభుత్వము కొంత కృషి. యొనర్చుననిగూడ ఆశింపబడెను. వాగాద్రువ పాఠర్ (వంకికొండ) ప్రాజెక్టు, తుంగభద్రఎగువ కాలవ, వంశధార ప్రాజెక్టు,. ఈ మూడును కాంక్షిత అయినతర్వాత సోమశిలకై ప్రయత్నములు తీవ్రముగా ఆంధ్రిప్రభుత్వమువల్ల జరుగవచ్చును ఆశకు వాయిదాపడెను. కే 10-12-55 దిన వాగాద్రువ పాఠర్‌కు

శ్రీ బెజవాడ
రామచంద్రారెడ్డి

సహకారి ప్రధాని శంకుస్థాపన జేసెను. కే 2-10-56 దిన గవర్నరు త్రివేది తుంగభద్ర యెగువ కాల్వకు శంకుస్థాపనజేసెను. వంశధార ప్రాజెక్టునకు యింకను స్థలనిర్ణయము కావందున, యింతవరకు శంకుస్థాపన కాలేదు. మొదటి రెంటియందును పనులు మహోగ్రముగా జరుగుచున్నట్లే.

ఇంతలో సోమశిలకు వరదల స్కీములో (Flood Protection Schemes) దాని కల్పింతునని ఆంధ్రి ప్రభుత్వము ఆశలజూపిరి. ఆంధ్రిదేశములో వరదల స్కీములకు ఇంచుమించు రు. 22 కోట్లు మంజరుజూపిరి. తర్వాతే అది 12 కోట్లకు తగ్గించబడెను. అంత్యమున రెండు మూడు కోట్ల రూపాయలకు దించబడెను. ఆ మొత్తమునకు కృష్ణజిల్లా ముదమేరు వరదస్కీములకు పద్దుచాటు చేసికొనిరి. అందువలన కృష్ణపత్రమున సోమనివలె "సోమశిల" గూడ కథతప్పి అదృశ్యమాయెను.

ఆట్టి పరిస్థితిలో ఆంధ్రి ప్రభుత్వము సోమశిలను మరచిన తరుణములో, నెల్లూరు జిల్లానుండి ఆంధ్రి కాసనసభకు ప్రతినిధులుగా వెళ్ళినవారి కృషియు కనబడలేదు. నెల్లూరుజిల్లాలో పదిలక్షల యెకరాలకు నీటి సరఫరాకు ఉపయోగపడుచు, 15000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని జనింపజేయగల్గి, రు. 37 కోట్ల రూపాయల లాభదాయకమైన నిర్మాణము కాదగిన యీ సోమశిల స్కీమునకై రాష్ట్ర ప్రభుత్వము ఎంతవరకు ప్రయత్నించినదో తెలిసికొనవలసి యున్నది. కేంద్రమంత్రులో స్థవరపతిలేదు, రాష్ట్రీయులలో ఉత్సాహము లేదు అని, దుర్వ్యపదేశములవల్ల పలుమారు నిర్ణయించుకొనవలసి వచ్చినది.

పెద్ద ప్రాజెక్టులు చాలా ఆంధ్రమునకు యిప్పటికే యియ్యబడినవి, యిక ద్రోణి ప్రాజక్టులకు ధనమ్ము లేదు అని ప్లానింగ్ కమీషనుకు శేషము అయిన వి. టి. కృష్ణమాచారి గారు తీవ్రమగు సమాధాన మియ్యసాగిరి. పది కోట్లకు మించని ప్రాజక్టు అయిచో అందుకు ప్రయత్నించ వచ్చుననియు, ఆ దియు మూడవ పంచవర్ష ప్రణాళికలో ఆలోచించ వచ్చుననియును, ఇటీవలమా డిప్యూటీ మంత్రి జయ్ సుఖలాల్ హాతీ అభిప్రాయమును వెల్లడించిరి. ప్రాజక్టు స్థలములను, నెల్లూరులో నుండు పరిస్థితులను గమనించుటకు రమ్మని నేను అడిగిన కోర్కెకు వారు వమ్మతించిరి. కాని యింతవరకు వారు వచ్చుటకు వ్యవధి కలుగలేదు. ఆంధ్ర ప్రభుత్వము తగినంత ఉత్సాహముతో వారిని ఆహ్వానించి యుండ లేదు. ఎన్నికలు పూర్తి అయి, క్రొత్త మంత్రి వర్గము కేంద్రములో యేర్పడి, హాతీగారు మరల యిర్రిగేషన్ మంత్రి అయిచేసే యీ ప్రయత్నమును గూర్చి మరల జ్ఞప్తి చేసికొనవలసి యున్నది.

అయినే, యీ మధ్య కాలములో జరిగిన ప్రయత్నము కొంత తెల్పదగి యున్నది. ప్రస్తుతములో 10 కోట్లకు మించకుండా యెస్టిమేటు తయారుచేయుటకు యిర్రిగేషన్ కమీషన్ వారు వాపేడికోలుమీద ప్రయత్నపడిరి. ఈ ప్రయత్నమునకు ఆంధ్ర ప్రభుత్వము చేయూత నియ్యకపోయినను, ఆ డిపార్టుమెంటువారే ఇద్దరు యింజనీయర్లను ఫీల్డికి పిలిపించుకొని, యెస్టిమేట్లను, నిర్మాణ క్రమమును (designs) గడచిన సంవత్సరములో పరించిరి. ఈ పరిణామ ప్రకారము, విద్యుత్తును మానివేయుట, డ్యామును 60 అడుగుల ఎత్తు వరకే తగ్గించుట, అవసరమైనప్పుడు, వసతి యున్నప్పుడు అంతకంటే ఎక్కువ యెత్తు డ్యామును కట్టుటకు ప్రణాళిక వేయుట, 4½ లక్షల యెకరములకు పారుదల నిచ్చుట—యీ వివరములలో కొత్త ఎస్టిమేటు 8½ కోట్ల రూపాయలకు తయారైనది. సోమశిల వద్ద కొత్త బోరింగులు వేయుచున్నారు.

ఇక మీదట ప్రయత్నములు, ఆంధ్ర ప్రభుత్వము, నెల్లూరుజిల్లానుండి ఆంధ్రికాసన సభలకువరించబడిన సభ్యులకృషిమీద ఆధారపడియున్నది. ఇందునుగురించి యింతమాత్రము ఉదాసీనతయున్నయెడల నీరు పారదు. ప్రజలలో గూడ శ్రద్ధయున్నట్లు ఆందోళన జరుగవలయును. కాంగ్రెసు ప్రభుత్వమును బలపరచే ప్రతినిధులమీద యీ బాధ్యత మరింత యెక్కువగాగలదు. ఇంతవరకు 'సోమశిల' ముగిసిపోలేదు. ముగిసిపోవుటకును వీలులేదు. ఇకమీదటనైనను సోముడు శుక్లపక్షమున సంచరించుగాకయని ఆశించుచున్నాను.

పక్షవాతమునకు
PARALYSISCURE (Regd.)
(Trade Mark No. 154754)
మా మందు ఆమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ములను విముక్తి చేస్తుంది. దినములుపడవలదు. వాడండము 8-12-0
డా॥ టామ్మా జీవేంద్ర
(బొమ్మ వీధులు కుమారులు)
నెల్లూరు

~~ప్రింటింగ్ ఆహ్వానం~~

అర్యా!
స్వస్తి. శ్రీ దుర్ముఖినామ సంవత్సర మాఘ బహుళ నవమి
శుక్రవారం తే. 22-2-57 దిన

'పద్మ ప్రింటర్స్'

అను పేరనొక ముద్రణాలయమును స్థాపించితిని. కాన అభిమానులు తమతమ ముద్రణములను మా కొసంగి ప్రోత్సహించుదురని ప్రార్థించుచున్నాను.

218, దండువారివీధి, నెల్లూరు
ఇట్లు విధేయుడు, అనంతపద్మనాభరావు.

పెద్దఎత్తున లారీ ట్రాన్స్‌పోర్టు
కావలసినవారు

I. L. T. D. Co.,	మున్నగు
Imperial Tobbacco Co.,	పెద్ద పెద్ద
Burmah Shell,	కంపెనిల
Standard Vacume Oil Co.,	కాంట్రాక్టర్లు

చాకచక్యముగ రవాణా వ్యాపారము జరుపగలవారు వీరేనని గుర్తు ఉంచుకొనండి.

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (P) Ltd.,
జండాపీఠి — నెల్లూరు.

Head Office:
Bharat Buildings, Mount Road — MADRAS-2.

వసంతకుసుమాకరం

మధుమేహము (Diabetes)
అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
(రిజిస్టర్డు)
బ్రాంచి - ట్రంకురోడ్డు - నెల్లూరు

టెండరు నోటీసు

నెల్లూరుశాలూకా సైదాపురగ్రామంలో వేంచేసియుండు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి దేవాలయములో యీ క్రింద వివరించిన పనులకు టెండరులు:-

పనియొక్క పేరు:	ఎస్టిమేటు మొత్తం	కాంక్షితకాబడిన మొత్తం	డిపాజిట్టు కట్టవలసిన మొత్తం
(1) దేవాలయంకాంపౌండులో కడపరాయి పరచడము	6900/-	6100/-	600/-
(2) దేవాలయంలో పరివారమందపము కట్టుట	2300/-	2000/-	200/-

పై పేర్కొనబడిన పనులకు సీల్డుకవర్లలో 9-4-57 తేది పూర్వాహ్నం 11 గంటలలోగా దేవస్థానం ట్రస్టీగారికి చేరులాగున పంపుకొనవలసినది. టెండరులోగూడా పైకి కనబడిన డిపాజిట్టు రొక్కముగా కట్టవలెను. ఎస్టిమేటు, ఇతరనిబంధనలు మొదలగునవి దేవస్థానం ఆఫీసులో పనిచేయుకాలములో చూచుకొనవచ్చును. టెండర్లు ట్రస్టీగారివల్ల 11-4-57 తేది పూర్వాహ్నం 9 గంటలకు తెరువబడును.

—జి. రామచంద్రారెడ్డి, ట్రస్టీ.

మార్గరెట్ కజిన్స్

(20 పేజీ కొరవ)

ఆమె మహిళోద్యమమునకు మాత అను మహాబిరుదము పొందినది.

1917 లో భారత కార్యదర్శి మాంటేగు ప్రభువు భారత ప్రభుత్వములో మార్పులు చేయుటకు ఇచ్చటకువచ్చినపుడు, స్త్రీలకు వోటింగ్ హక్కు కావలసినదని స్త్రీల రాయబారమునకు నాయకత్వము వహించెను. ఈనాడు పెద్దూరు శాసనసభ్యురాండ్రు, మంత్రిణులు అగుటకు అవకాశము కలిగించినది ఆమెయే.

అఖిలభారత మహిళాసభను స్థాపించి, దానికి కార్యదర్శిగావుండి, అధికశ్రమతో దేశ సంచారంచేసి, భారత మహిళలలో, విశేషించి మద్రాసు మహిళాలోకములో, అధిక చైతన్యోత్సాహములను కలిగించినకీర్తి ఆమెకేదక్కును.

మహాత్మా గాంధిగారు ప్రారంభించి సత్యాగ్రహ సమరము మహిళోద్యమాభివృద్ధికి అధికముగ తోడ్పడినది.

ప్రథమములో 1923 లో భారతభూమిలో స్త్రీ మెజిస్ట్రేట్ పదవి అలంకరించిన గౌరవము ఆమెకే లభ్యమైనది.

కజిన్సుసతి భారత జాతీయోద్యమము నందుకూడ బాగుగకృషి చేసినది. ఆమె అనుదినము ఖద్దరు ధరించెడిది. ఒక్కొక్కపుడు భారతస్త్రీవలె ఖద్దరుచీరనే ధరించెడిది.

అసహాయోద్యమములో పాల్గొనినందుకు ప్రభుత్వమువారు 1932 సం॥న ఆమెను కారాగారమునకుపంపిరి. ఆమెకు ఒక సంవత్సరము శిక్ష విధించుచు న్యాయాధికారి, యూరోపియను స్త్రీలకు తగిన సదుపాయములను కలుగజేయగా, ఆమె తనకు భారతస్త్రీలకిచ్చెడి సౌకర్యములే కావాలనని, ప్రత్యేక సౌకర్యములను పరిత్యజించెను. ఆమె హృదయ వైశాల్యమునకు, భారతీయులతో తాను ఐక్యమైతినని చెప్పుటకు ఇది ప్రత్యక్ష నిదర్శనము.

ఆమె నాలుగు దశాబ్దములు భారతదేశ పునరుద్ధరణమునకై కృషిచేసి ఖ్యాతిగాంచెను.

అరవింద రవీంద్ర గాంధీమహాత్ములను త్రిమూర్తులుగను, సరోజినీ కమలాదేవులను అనుంగు సోదరీలుగను, శతసహస్ర విద్యార్థులను స్వీయసంతానముగను, భారతదేశ గౌరవము తన గౌరవముగను, భారతీయుల కష్టనష్టములను తనవిగాభావించి 1954–11–3 పరమపదవిగాంచెను.

ఆమెభర్తతోకలసి "మేమిద్దరము" (We both two) అను గ్రంథమునున్నూ, ఆమె ప్రత్యేకముగ పెక్కు గ్రంథములను రచించి ప్రఖ్యాతిగాంచెను.

కజిన్సుసతినామము భారత మహిళోద్యమ చరిత్రమున స్వర్ణాక్షరములతో వ్రాయతగినది.

కలంకారీ వస్త్రములు

(5 పేజీ కొరవ)

దుర్లభమని ప్రభుత్వం గ్రహించి, కుటీరపరిశ్రమలను ప్రోత్సహించడానికి నిశ్చయించింది. కుటీరపరిశ్రమలను అభివృద్ధిచేసే విషయమై యోచించడానికి ప్రొఫెసర్ కార్వే అధ్యక్షతక్రింద ఒక కమిటీని నియమించి, వారిని దేశములో నెలకొల్ప వలసిన కుటీర పరిశ్రమలనుగూర్చి, వానికివ్వవలసిన ఆర్థిక సహాయమునుగూర్చి పరిశీలింపవలసిందిగా కోరింది. వారు సమర్పించిన నివేదికలో, పూర్వంనుండి దేశంలోవున్న కుటీరపరిశ్రములను ప్రోత్సహించవలెనని, వానికి భారీపరిశ్రమలనుండి రక్షణ కల్పించవలెనని, మార్కెటు సదుపాయములు కల్పించవలెనని, పెట్టుబడి వసతులు కల్పించవలెనని, సహకార పద్ధతులపై అభివృద్ధిపరచవలెనని, రెండవ పంచవర్ష ప్రణాళికలో వీటినిగూర్చి ప్రత్యేకశ్రద్ధ చూపవలెనని, కుటీరపరిశ్రమలతోపాటు, చిన్న పరిశ్రమలనుకూడా యంత్రసహాయముతో నెలకొల్పవలెనని, కుటీరపరిశ్రమలకు ఆర్థికసహాయము కొరకు, 200 కోట్ల రూపాయలు ప్రత్యేకించవలయునని సిఫారసు చేశారు. ఆ సిఫారసు ననుసరించి ప్లానింగు కమీషనువారు 200కోట్ల రూపాయలను, కుటీరపరిశ్రమల అభివృద్ధి నిమిత్తం రెండవపంచవర్ష ప్రణాళికలో ప్రత్యేకించారు.

కుటీరపరిశ్రమల పర్యవేక్షణకు, అభివృద్ధికి, దోహదమిచ్చుటకు ఆలిండియా ఖాదీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్ బోర్డు, ఆలిండియా హేండ్‌లూంబోర్డు, ఆలిండియా హేండ్ క్రాఫ్ట్సుబోర్డు, సిల్కుబోర్డు, కాయిర్ యిండస్ట్రీస్ బోర్డు మొదలైన సంస్థలను ప్రభుత్వం నెలకొల్పింది. ఈ సంస్థల ద్వారా ఆర్థిక సహాయమిచ్చి, శిక్షణసౌకర్యాలు కల్పించి, విక్రయశాలలు ప్రదర్శనశాలలు నెలకొల్పి, ఆయా పరిశ్రమల అభివృద్ధికి కృషిచేస్తున్నవి.

అన్ని కుటీర పరిశ్రమలతోపాటు, కలంకారీ అద్దకం పరిశ్రమకు కూడా, ప్రోత్సాహమివ్వడానికి, అభివృద్ధిపరచడానికి, ప్రభుత్వం పూనుకొన్నది.

మన దేశంలో అద్దకం పరిశ్రమ, కలంకారీ అద్దకంతో ప్రారంభమైంది. దీనికి కలంకారీ అద్దకమనిపేరు రావడానికి కారణం కలంతో రకరకాలయిన బొమ్మలను వ్రాయడమే. ప్రపంచంలో రంగుల పరిశ్రమే లేనప్పుడు మొట్టమొదట భారత దేశములోనే, రంగులు కనుగొనబడి, రంగుల పరిశ్రమకు ప్రారంభం జరిగింది. చెట్ల పట్టలనుండి ఆకుల రసాల నుండి, కాయలనుండి, రంగులుతీసి, వాటిని అద్దకమునకుపయోగించెడివారు. ఈ విధంగా తయారయిన రంగులు, కంటి కింపుగానూ, ఆకర్షణీయముగానూ వుండి, ప్రజల మన్ననలకు పాత్రమైనవి.

కలంకారీ అద్దకం, ముఖ్యంగా ఆంధ్ర దేశములోనే, అందులోనూ మచిలీపట్టణంలోనే, ప్రధానంగా జరుగుతున్నది. ఇది కొన్ని కుటుంబాలలోనే, వంశ పారంపర్య వృత్తిగా వస్తున్నది. ఇప్పటికీ కూడా ఆ కుటుంబాల వారే, కలంకారీ పనిని వదలక, ఈ వృత్తిని పోషించుకొంటూ దానిపై జీవిస్తున్నారు.

మన దేశములో వస్త్ర పరిశ్రమ, అభివృద్ధిలో వుండి, విదేశాలకుకూడ మన వస్త్రాలు ఎగుమతి అయ్యే రోజులలో, కలంకారీ పరిశ్రమ చాల ఉచ్ఛదశలో వున్నది. కలంకారీ వస్త్రములు, విదేశములకు, ముఖ్యంగా ఫ్రాన్సు, బ్రిటను, ఈజిప్టు, ఇటలీ, ఆఫ్రికా దేశములకు విరివిగా ఎగుమతి ఔతుండేవి. ఆరోజులలో విదేశ స్త్రీలు, కలంకారీదుస్తులను వేసికొనడం ఘనతగా భావించేవారు. ఈ వస్త్రములకు బంగారము ఎత్తుకు ఎత్తు యిచ్చెడివారని ప్రతీతి. రాజ్య సభలలో కూడ స్త్రీలు, కలంకారీ వస్త్రములను ధరించి వెళ్ళెడివారని, రాజసన్మానము పొందెడివారని, చరిత్రవలన తెలియుచున్నది. ఢాకా మస్లినులకెంత ప్రశస్తి వుండెడిదో, కలంకారీ అద్దకం బట్టలకుకూడా ఆ కాలంలో అంత ప్రఖ్యాతి వుండెడిది. మొగలు కోర్టులలో కూడా కలంకారీ వస్త్రములకు చాల ప్రశస్తి వుండెడిది. కలంకారీ అద్దకంలో వుపయోగించే చిత్తరువులన్నీ, పర్షియన్ చిత్తరువులను పోలియుండుటకు కారణము, మొగలు పరిపాలకుల ప్రభావమే యని చెప్పవచ్చును. పర్షియన్ తివాసీల డిజైనులకు, కలంకారీ అద్దకం డిజైనులకు చాలా పోలికయున్నది.

కలంకారీ అద్దకంలో ముఖ్యంగా నీలిరంగు, ఎరుపురంగు, నలుపురంగు వాడబడుతున్నవి. కలంకారీ పారిశ్రామికులు, నీలిరంగును ఒక ప్రత్యేక విధానముతో చేస్తారు. ఇప్పటికీ ఆవిధానమును గుప్తముగా వుంచుతున్నారు. ఇటీవలనే బ్రిటిషు మ్యూజియం క్యురేటరు, నీలిరంగు అద్దకం విధానమునుగూర్చి తెలిసికొనుటకు, మనదేశమునుండి అనేక సంస్థలకు వ్రాసినారు.

పూర్వకాలంలో భారతదేశ వస్త్రములను విరివిగా ధరించుచున్నారన్న కారణంతో, బ్రిటనువంటి దేశాలలో, ఈ వస్త్రాల దిగుమతిని తగ్గించుటకు, అనేక శాసనములు చేయబడినవి. అప్పటికీ అచటి స్త్రీలు, భారతదేశ వస్త్రములనే ధరించుచుండుటవలన, వారిని వీధులలో అవమాన పరచుట, రాజ్యసభలలో అవమానపరచుట వంటి హేయమైన పద్ధతులను వారవలంభించారు. అప్పటికీకూడా భారతవస్త్రముల వుపయోగము తగ్గనందువలన, దిగుమతి సుంకములను హెచ్చుచేసి, దిగుమతులను తగ్గించారు. అద్దకం వస్త్రాలను పూర్తిగా నిషేధించారు. 19 వ శతాబ్దంలో వడుకు నూలు యంత్రం, మరమగ్గం కనిపెట్టబడి, విదేశాలలో వస్త్రోత్పత్తి అధికమయ్యేవరకు మనవస్త్రాలు ఆదేశాలకు ఎగుమతి ఔతూనే వుండేవి.

కలంకారీ అద్దకం పద్ధతితో రంగు చేసిన నూలుతో తయారయ్యే మద్రాసు హేండ్ కర్చిఫ్సు అను పేరిట వస్త్రాలు, ఈనాటికీ కూడా ఆఫ్రికాదేశములకు ఎగుమతి ఔతున్నవి. ఈ వస్త్రాలతో పోటీచేయడానికి జపాను దేశంవారు ఎంతో కృషి చేస్తున్నారు. కాని మనవస్త్రాల ప్రత్యేక ఆకర్షణ వాటిలో వుపయోగించే రంగుల ప్రత్యేకతవలన, జపాను దేశమువారు మన వస్త్రములతో పోటీ చేయలేక పోతున్నారు. జపానులో తయారయ్యే వస్త్రముల రంగులు మన వస్త్రముల రంగుల వలెగాక, ఒకటి రెండు వుతుకులలోనే పోతున్నవి.

మన వస్త్రాల నాజూకుదనము, ప్రత్యేకమైన వాసన, రుచి, జపాను వస్త్రాలకులేవు. ఆఫ్రికాదేశస్థులు, వస్త్రాలు కొనునప్పుడు, వాటిని వాసనచూచి, నోటిలో పెట్టుకొని రుచిచూచి కొంటారు. అందువలన కృత్రిమపు రంగులతో తయారయ్యే జపాను వస్త్రాలు

—కొరవ 23వ పేజీలో

మా ఖాతాదారులందరకూ

నూతన సంవత్సరాభినందనలు

* * * * * *



మావద్ద సరసమైన ధరలకు ఇనుప పెట్టెలు - బీరువాలువగైరా దొరకును

లల్లూరామ్

2/156 బ్రాడ్వే, జి. టి. మద్రాసు-1.

H. O: 9/236, Velagaletivari St., VIJAYAWADA.

తాజ్‌మహల్ ఒక విచిత్రవస్తువు!

అలాగే మీ కట్టడములన్నీ విచిత్రముగాను, దృఢముగాను, నాగరికముగను వుండవలెనంటే, మమ్ములను మరచిపోకండి. పెద్ద పెద్ద సంస్థలు, విద్యాలయాలు, ఆఫీసులు - ఆసేగాదు చిన్న చిన్న భవనములు, పెట్రోలుబంకులు మున్నగునవి యేవైనా కట్టవలసిన సమస్యవచ్చినప్పుడు మా సలహాతీసుకోండి. మా సహకారమును పొందండి.

.*. అరితేరిన ఇంజనీయర్లున్నారు .*.

నేషనల్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

భారత్ బిల్డింగ్స్, మౌంట్ రోడ్డు - మద్రాసు.

కాంగ్రెస్‌బలం: ప్రతిపక్షాలు

(13 పేజీ తరువాయి)

నాలుగు రాష్ట్రాల్లో మాత్రం కాంగ్రెస్ తన బలమును నిలుపుకోగా, మిగతా 9 రాష్ట్రాల్లోను ప్రతిపక్షాలదాటికి కొంత బలాన్ని కోల్పోయింది. ఉత్తర భారతదేశంలోని 8 రాష్ట్రాల్లోను ఏడింటిలో ప్రతిపక్షాలసీట్లు హెచ్చినవి. దక్షిణ భారతంలోని 5 రాష్ట్రముల్లో రెండింటిలో కాంగ్రెస్ ప్రభుత్వములకు అవకాశం లేకపోవుటేగాక, మైసూరు అసెంబ్లీలోని కాంగ్రెస్‌బలం 178 సీట్లనుండి 150 కి దిగివచ్చింది. అదే అసెంబ్లీలోని ప్రతిపక్షాల సీట్లు 32 నుండి 58 కి పెరిగినవి. ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాల్లో మాత్రం ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ఘనవిజయం సంపాదించింది.

మొత్తంమీద రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగిన తర్వాత వివిధ అసెంబ్లీలలోని మొత్తం 3189 సీట్లలో కాంగ్రెస్‌కు 2390 సీట్లు వుండేవి. ఈ ఎన్నికల్లో ఫలితాలు తెలిసిన 2898 సీట్లలో 1889 మాత్రం కాంగ్రెస్‌కు లభించాయి. అనగా లోగడ దేశం మొత్తంమీద అసెంబ్లీలలోని ప్రతిపక్షాల బలం 799 కాగా, యీదఫా మొత్తం సీట్ల సంఖ్య తగ్గినప్పటికి ప్రతి పక్షాల స్థానాలు 1009 కి పెరిగాయి.

ఇక యీ ఎన్నికల్లో ప్రతి పక్షముల లాభనష్టములను గూర్చి పరిశీలన చేయునపుడు, వాటిలో ముఖ్యమైన సోషలిస్టులకు (ప్రజా సోషలిస్టులు, డా. లోహియా సోషలిస్టుపార్టీ కలిసి) 240 సీట్లు రాగా, కమ్యూనిస్టులకు (ఫ.డి.యఫ్, కేరళలోని 5 గురు స్వతంత్రులతోసహా) 191 సీట్లు వచ్చినవి. అఖిల భారత ఎలక్షన్ కమీషన్ వారిచే గుర్తించబడిన జన సంఘమునకు కేవలం 46 సీట్లు, హిందూ మహాసభకు 8 సీట్లు, రామరాజ్య పరిషత్తుకు 22 సీట్లు లభించినవి. మత ప్రాధాన్యంతో కూడుకున్న యీ మూడు పార్టీలకు కలిసి మొత్తం 76 సీట్లు మాత్రమే లభించినవి.

లోగడ అసెంబ్లీలలోని సోషలిస్టుల సంఖ్య 175 కు గా నేడు వారి బలం 252 కు పెరిగింది; కమ్యూనిస్టులుకూడా తమ పూర్వపుబలం 143 నుండి 204 కు పెరిగింది. కాని కమ్యూనిస్టులకు లభించిన యీ ఎక్కువ బలంలో మూడింట రెండువంతులు ఒక్క కేరళలోనే లభించింది. ఆప్పుడు రద్దుచేయబడిన అసెంబ్లీలో కమ్యూనిస్టుపార్టీబలం 27 కాగా నేడు అది 65 కు (5 గురు స్వతంత్రులతోసహా) పెరిగింది. సోషలిస్టుల విషయంలో అట్లుగాక వారికి లభించిన హెచ్చుబలం వివిధ రాష్ట్రములకు సంబంధించి ఉన్నది. ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్ పాత అసెంబ్లీలో 23 గురు సోషలిస్టులు ఉండగా నేడు వారి సంఖ్య 68 కి పెరిగింది. బీహారులో 24 నుండి 33 కు, బొంబయిలో 14 నుండి 36 కు, మైసూరులో 10 నుండి 18 కి, పశ్చిమ బెంగాలులో 15 నుండి 21 కి పెరిగింది. కమ్యూనిస్టులకు కేరళ తర్వాత బొంబయిలో ఒక సీటునుండి 18 స్థానాలకు, పశ్చిమ బెంగాలులో 28 నుండి 43 కు చెప్పుకో తగిన విధంగా బలం పెరిగింది.

మొత్తంమీద నేడు ప్రజాసోషలిస్టుపార్టీకి 7 రాష్ట్ర అసెంబ్లీల్లో 10 మందికన్నా మించిన శాసనసభ్యులు ఉన్నారు. కమ్యూనిస్టులకు నాలుగు రాష్ట్రాల్లో మాత్రం ఉన్నారు. ఉభయులకూ ప్రాతినిధ్యం లేని రాష్ట్రంఅంటూ లేదు. కమ్యూనిస్టులు కొత్తగా బీహారులో 7 సీట్లు, మధ్యప్రదేశ్‌లో రెండు సీట్లు సంపాదించారు. కాని ఆంధ్రప్రదేశ్, మద్రాస్, పంజాబు రాష్ట్రాల్లో దెబ్బతిన్నారు. మైసూరు, రాజస్థానాల్లలో తమకు గల ప్రాతినిధ్యం (ఒక్కొక్కరు) నిలుపుకున్నారు.

సోషలిస్టులు కూడా ఆంధ్రప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థానాలలో దెబ్బతిని తమబలం కొంత కోల్పోయారు. పంజాబులోవున్న ఒక్క సీటు నిలుపుకున్నారు.

ప్రతిపక్షాలకు యీ ఎన్నికల్లో లభించిన 1009 సీట్లలోను కమ్యూనిస్టు, మతతత్వ పార్టీలకు కలిసి 281 సీట్లు మాత్రమే లభించాయి. ఇతరులకు 729 స్థానాలు లభ్యమైనవి.

దేశంలోని అన్నిరాష్ట్రాల్లోను కమ్యూనిస్టు పార్టీ పోటీ చేయగా, కాశ్మీర్‌లో మాత్రం తన అభ్యర్థులను పోటీ పెట్టకపోవడం గమనార్హమైన విషయం.

అసెంబ్లీలనుగూర్చిన పరిస్థితి ఇట్లుండగా పార్లమెంటులోని కాంగ్రెస్‌బలంమాత్రం లోగడకన్నా తగ్గేసూచనలు లేవు. లోకసభలోని 500 సీట్లలో యిప్పటికి 352 కాంగ్రెస్‌కు, ప్రతిపక్షాలకు 115 సీట్లు వచ్చాయి. ప్రధాన ప్రతిపక్షాలైన కమ్యూనిస్టు, సోషలిస్టు, జనసంఘం పార్టీల ప్రాతినిధ్యం కొద్దో గొప్పో పెరిగింది కాని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖులు అశోక మెహతా, హెచ్. వి. కామత్, సారంగధరదాస్, గురుపాదస్వామి, రాఘవాచారి మొదలగువారు ఓడిపోవడం జరిగింది. మొత్తంమీద రాష్ట్ర అసెంబ్లీలలో కొన్నింటివలె పార్లమెంటులో ప్రతిపక్షముల బలం తీవ్రంగా ఉండదు. దీనినిబట్టి కేంద్రప్రభుత్వ వ్యవహారాలనుగూర్చి ప్రతిపక్షాలు ప్రజల మనస్సులను తమ వైపుకు త్రిప్పలేక పోయాయని భావించవలసి యున్నది.

కలంకారీవస్త్రములు

(22 పేజీ తరువాయి)

మన వస్త్రాలతో పోటీచెయ్యలేకుండా వున్నవి.

మన దేశంలో అనుసృతంగా వస్తున్న రంగుల పరిశ్రమకూడా యిటీవల కని పెట్టబడిన, కృత్రిమపు రంగులపోటీకి తట్టుకొనలేక క్షీణించిపోతున్నది. విదేశములలో పెద్దపెద్ద పెట్టుబడులు పెట్టి రంగులు తయారుచేసే ఫ్యాక్టరీలను నెలకొల్పి, బొగ్గు మొదలగు పదార్థములనుండి రంగులు తయారుచేస్తున్నారు. ఈ రంగులు ప్రపంచమందంతట వ్యాపించినవి. చౌకగా అమ్మబడుతున్నవి. రంగులు వేయుటకు సులువైన పద్ధతులనుకని పెట్టి రంగులవృత్తిదారులు, తమరంగులను ప్రపంచములోనికి తెచ్చుచున్నారు. అందువలన మన దేశములో, చెట్ల వేరులనుండి, ఆకుల రసములనుండి, కాయలనుండి, తీసినరంగులు, వేయు పద్ధతులను ప్రజలు విడనాడి కృత్రిమపు రంగులతో రంగులు వేయటం నేర్చుకొన్నారు. అయినప్పటికిన్, కలంకారీ అద్దకముమాత్రము ఒక కళగా మన దేశములో నిలిచియున్నది.

ఇటీవల ఆలిండియా ఖాదీ విలేజ్ యిండస్ట్రీస్ బోర్డువారు కలంకారి అద్దకంపట్ల శ్రద్ధవహించి, దానిని అభివృద్ధిచేయుటకు కొంత కృషి చేస్తున్నారు. కలంకారీ అద్దకము పని ప్రధాన స్థావరమైన మచిలీపట్నంలో, కలంకారీ అద్దకమునకు ఒక సహకార సంఘమును ఏర్పాటుచేసి, అచటి పారిశ్రామికుల నందరిని ఆ సంఘములో సభ్యులుగా చేర్చి, పరిశ్రమ నిర్వహణకొరకు పెట్టుబడికొరకు ఈ సంస్థకు నదుపుటకు కావలసిన పెట్టుబడి, ఖర్చు, పరికరాలకొరకును కావలసిన డబ్బు, పెట్టుబడి యిస్తున్నారు. ఈ పరిశ్రమలో అనేక మందికి తమ యిచ్చుటకుకూడా వసతులు కల్పించి, పరిశ్రమాభివృద్ధికి తోడ్పడుచున్నారు.

కలంకారీఅద్దకము మామూలు కృత్రిమపు రంగుల అద్దకముకంటే ఖరీదైనది. అందువలన ప్రజలు, కలంకారీ అద్దకపుబట్టలు కొనడానికి వెనుకాడుచున్నారు. అయినప్పటికిని, ఖాదీ బోర్డువంటి సంస్థలు ఈ పరిశ్రమను ప్రోత్సహించుటకుగాను, ఖాదీవస్త్రములకు కలంకారీ అద్దకముచేయించి, తమ విక్రయశాలలలోను, ప్రదర్శనశాలలలోను, విక్రయించుటకేర్పాటు చేస్తున్నారు.

ఖాదీబోర్డువారేగాక, ఆంధ్రదేశ చేనేత సహకార సంఘమువారుకూడా, కలంకారీ అద్దకమునుగూర్చి, ప్రత్యేకశ్రద్ధవహించి వివిధ రకముల వస్త్రములను, కలంకారీ అద్దకము చేయించి, తమవిక్రయశాలలద్వారా అమ్ముట కేర్పాటుచేశారు.

కలంకారీ వస్త్రములకిటీవల అమెరికా దేశములో, చాలా హెచ్చుగిరాకీ ఏర్పడింది. అమెరికా దేశస్థులు మిల్లులపై తయారయ్యే వస్త్రములపట్ల, ముఖ్యంగా కృత్రిమ విధానములవల్ల తయారవుతున్న వస్త్రములపట్ల, విముఖతచూపుతున్నారు. ప్రాచ్యదేశాలలో తయారయ్యే వస్త్రములపట్ల, అచ్చటి డిజైనులపట్ల మక్కువచూపుతున్నారు. ప్రత్తి నూలుతో వంచిపట్టుతో, ఉన్నితో తయారయ్యే వస్త్రాలను అభిమానిస్తున్నారు. భారత దేశంలో తయారయ్యే సిల్కుచీరలు, ప్రత్తి నూలుచీరెలు, అద్దకముగుడ్డలు, మద్రాస్ హేండ్‌కర్చీఫ్స్, లుంగీడిజైనులగుడ్డలు, గడిగుడ్డలు మొదలగువానితో దుస్తులను తయారుచేసి, స్త్రీ పురుషులు ధరిస్తున్నారు. కలంకారీ వస్త్రములను వారు స్త్రీలకు షాపులుగాను, స్కర్టులుగానూ, టేబిల్ క్లాత్ గానూ, డోర్ కర్టన్స్‌గానూ, ఫర్నిషింగ్ ఫ్యాబ్రిక్స్‌గానూ వుపయోగిస్తున్నారు. ఈ రకాలు అమెరికావారికి కావలసినంతమేరకు, మనము సరఫరాచేయలేనిస్థితిలో వున్నాము. అందువలన కలంకారీ అద్దకమునుగూర్చి ప్రత్యేక శ్రద్ధచూపి ఈ పరిశ్రమను దేశవ్యాప్తముచేయవలసిన అవసరమెంతైనావున్నది.

కలంకారీ పరిశ్రమవంటి పరిశ్రమ యిండోనేషియా దేశములోకూడా వున్నది. అక్కడకూడా మనదేశములోవలెనే వృక్ష సంబంధమైన రంగులతో అద్దకముచేస్తున్నారు. వారు అద్దకముచేయు డిజైనులకు, మన డిజైనులకు చాలాపోలికయున్నది. మనవలెనే రామాయణ, భారతగాథలను వారుకూడా వస్త్రాలమీద చిత్రిస్తున్నారు. మనదేశీయులు, మన నాగరికతను విదేశాలకు, ముఖ్యంగా ప్రాచ్యమునకు అనగా బర్మా, సిలోన్, ఇండోనేషియా, సయాం, మలయా, సింగపూర్, ఫిలిప్పైన్స్ దీవులకు తీసికొని పోయినప్పుడు, ఆ దేశములలో కలంకారీ అద్దకముకూడా, ప్రవేశపెట్టినట్లు దీనివలన తెలుస్తున్నది.

అన్నికుటీర పరిశ్రమలవలెనే కలంకారీ అద్దకమునకుకూడా ప్రత్యేకరక్షణ లేనపుడు ఈ పరిశ్రమ అభివృద్ధిపొందే స్థితిలో లేదు. మిల్లుపరిశ్రమ పోటీకితట్టుకొని, కుటీర పరిశ్రమ అభివృద్ధి పొందవలెనంటే వాటికి ఆర్థిక సహాయము, మార్కెటు వసతులు మొదలైనవి కల్పించుటేకాక, కొన్ని ప్రత్యేక సౌకర్యములుకూడా చేయవలసియున్నది. చేతి అద్దకపు పరిశ్రమకు రక్షణ కల్పించవలెనను దృష్టితో మిల్లులలో అద్దకంగుడ్డల వుత్పత్తి పరిమితి చేయుటకు భారతప్రభుత్వము సూత్రప్రాయముగా అంగీకరించింది. మిల్లులలో అద్దకంగుడ్డల వుత్పత్తిని పూర్తిగా నిషేధించిన యెడల, చేతిఅద్దకం పరిశ్రమ, ముఖ్యంగా కలంకారీపరిశ్రమ, లక్షలాది ప్రజలకు పనిచూపగలుగుతుంది. దేశంలో నేడు వ్యాపించియున్న నిరుద్యోగాన్ని తగ్గించుటకు కలంకారీపరిశ్రమ ఎంతో తోడ్పడగలదు. ఖద్దరు, చేనేతవస్త్రములపై యిచ్చు రిబేటువలెనే కలంకారీవస్త్రములపైకూడ ప్రత్యేకమైన రిబేటివ్వడం, విదేశాల కెగుమతిఅయ్యే కలంకారీవస్త్రముల ధరలు తగ్గించుటకు సబ్సిడీ యివ్వడం అవసరం. ఆధునిక ప్రజల అభిరుచుల కనుగుణంగా డిజైనులను రూపొందించుటకు, కావలసిన శిక్షణ యిచ్చుటకుకూడా ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించవలసి యున్నది.

కలంకారీ పరిశ్రమ ఆంధ్రదేశంలోవున్న ఒక విశిష్టమైన పరిశ్రమ. ఆంధ్రప్రభుత్వమూ, ఆంధ్రప్రజలూ, ఈ పరిశ్రమపట్ల ప్రత్యేకాభిమానముచూపి పెంపొందించ వలసియున్నది.

మంచి మంచి

కోళ్లు

★

* వైట్ లెగ్‌హారన్సు
* రోడ్ అయిలాండ్సు
* బార్డ్ ప్లి మౌత్‌రాక్సు
* న్యూ హ్యాంపైర్సు
* బ్లాక్ మైనారోకాస్

★ ★ ★ ★

ఇంకా ఎన్నో విచిత్రరకాల కోళ్లు - ఇతర దేశాన్నుంచి దిగుమతి కాబడినవిగూడ వున్నవి

పెద్దవి - చిన్నవి - పిల్లలు - గుడ్లు ఏవికావాలన్నా తయారుగావున్నవి. తెగులు తగులకుండా అన్నిటికి సూదిమందుకూడా వేయబడివున్నది.

★ ★ ★ ★

మాడల్ పౌల్ట్రీ ఫారం

నవలక్‌గార్డన్సు

నెల్లూరు

శ్రీ సత్యనారాయణ

సా (రంపపుకోత) మిల్లు

★ ★ ★

ఇందు అన్ని విధములైన కొయ్యలు చక్కగా - శుభ్రముగా - న్యాయంటిగా, క్రమమయిన రేట్లతో కోసి యివ్వబడును

పల్లెలనుండి వచ్చు వేప, మున్నగు నాటు కొయ్యలుకూడ సైజువారిగా సరసమైన రేట్లతో కోసి యివ్వబడును.

★

శ్రీ సత్యనారాయణ సా మిల్లు

ట్రంకురోడ్డు - నెల్లూరు

సంపాదకీయం

(2 వ పేజీ తరువాయి)

జరిగిపోయినదేదో జరిగిపోయింది. ఈ నాడైనా, వ్యతిరేకవర్గం వారినికూడా ఆహ్వానించి, అందరితో కూడిన మంత్రివర్గాన్నేర్పరచే పద్ధతితో, సంజీవరెడ్డిగారినే నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అవసరం. మంత్రివర్గంలో అందరుభాగస్వాములై పనిచేసుకుపోయేటట్టు చేయడం మాత్రమే గాక, యీ ఐదేళ్లకూడా పరిపాలన సుస్థిరంగావుండి కాంగ్రెస్ బలపడి, ప్రతిపక్షాలకు స్థానం లేకుండా పోతుంది. సంజీవరెడ్డిగారు, తెరచాటు మంత్రాంగాలు చేసినవారైనా, అందరిని కలుపుకొని కాంగ్రెస్‌లో ఐక్యత సాధిస్తారో; లేక 1952 లో తాను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండగా రాష్ట్రాన్ని కమ్యూనిస్టులకు అప్పజెప్పినట్లు యీ సారికూడా అప్పగిస్తారో చూడవలసివుంది. ఈ దఫా తప్పు చేస్తే మాత్రం ప్రజలు క్షమించరు. ఈ ఐక్యతాకృషి బాధ్యత ఒక్క సంజీవరెడ్డిదే గాక, వారి వ్యతిరేకవర్గం వారి మీద కూడా వున్నది. భేదభావాలు వదలిపెట్టి అందరూ దగ్గరకు చేరుటకు కృషిచేసి, ఆంధ్ర నాయకులు ఆదర్శప్రాయులు కావలసివున్నది. ఆంధ్ర కాంగ్రెస్ నాయకులందరూ ఉగాది నాడు ఆచరణలో తెలుగు ప్రజల కివ్వవలసిన సందేశం యిదే!

హేమలంబ ఫలితములు

(3 పేజీ తరువాయి)

కొంత మంచిస్థితి యేర్పడును. పంచమ రాజ్యాధిపతులు (గురు, శుక్రులు) పరస్పర వీక్షణము వలన భూగత వస్తోత్పత్తి (ఖనిజసంపత్తి) విశేషంగా వృద్ధి యగును. రాజ్య ప్రణాళికలు నిరాఘాటముగ కొనసాగును. యంత్రనిర్మాణములందు కార్మిక వైమనస్యములచే మందగతి యేర్పడును.

రాజమంత్రుల (చంద్రుడు, శని) యొక్క మిత్రయోగ వక్రీకరణముల ననుసరించి మంత్రులు అనిశ్చిత పరిస్థితులను సర్దుకొని రాజ్యపాలనా రథమును బుజా మార్గమున నడిపింపగలరు.

గ్రహాధిపత్యమును పురస్కరించుకొని, కేరళ, కర్నాటక, ఒరిస్సా, ఆంధ్ర, పాంచాల, మహారాష్ట్ర, విదర్భాది దేశములందు మంత్రుల పరిస్థితులు అస్థిరితముగ నుండును. అయితే రాజ గ్రహములగు రవి కుజులు సమమిత్ర క్షేత్రములందు బలవంతులై యుండుటవలన ముఖ్య మంత్రుల బుద్ధి కుశలతచే కలహాలు నివారింపబడును.

కాశ్మీర్ వ్యవహారం

శని, రాహు, కేతువులు, సామాన్య బలవంతులై యుండుటవలన కాశ్మీరాది పశ్చిమ ప్రదేశములయందు కొంత పరరాజ్యముల అలజడి మాత్రమే సంభవించును గాని, కాశ్మీరానికి యేలాంటి హాని కలుగదు. యుద్ధభయమే గాని, యుద్ధప్రమాదం లేదు. కాశ్మీర్ ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం ఏమి చెడదు. పాకిస్తాన్ ఆసియా రాజ్యాల స్వతంత్రతకు కొంత భంగము కల్గవచ్చును. వారికి దుర్భిక్షాది విపత్తులు కలుగును.

భారతదేశ వైదేశిక నీతికి ఏమాత్రము భంగము రాదు. ప్రాక్ పశ్చిమ దేశాల్లో కొన్నిటయందు రాజకీయ సంక్షోభములు జరిగినను వెంటనే ఉపశమించును.

ఇవి జగల్లగ్న కుండలి వలన గోచరించిన సూచనలు.

ఆంధ్రమంత్రివర్గం

సంజీవరెడ్డిగారి మంత్రిత్వం నిలుస్తుంది గాని, నాయకత్వంలో చలనం వుంటుందా అని పిస్తున్నది. గోపాలరెడ్డిగారి జాతకంలో నాయకత్వమెట్లున్నా మంత్రిత్వంలో సుస్థిరత, సుముఖభావాలు గోచరిస్తున్నవి.

ఎవరి పరిస్థితి ఎట్లున్నా రాజయోగ జాతకుడు కళా వెంకట్రావుగారి భవిష్యత్తు అద్భుతంగా వున్నది. ఎవరు నాయకుడైనా కళా వారి మంత్రిత్వం సుస్థిరమే. కేతుదశ జరుగుచున్నది.

తక్కిన మంత్రులలో కొంత చలన ముంటుందని వూహించవలసి యున్నది. రంగారెడ్డిగారి స్థిరత్వం యింకా చెప్పలేము.

లక్ష్మన్న జాతకం బాగా కనుపిస్తున్నది.

చెన్నారెడ్డిగారి భవిష్యత్తు చూడవలసి వుంటుంది.

రంగాగారికి కేంద్రంలో అధికార పదవీ యోగం వుండవచ్చును.

కేరళ మంత్రిత్వం

మేష సంక్రమణము ననుసరించి జగల్లగ్నమునందలి గ్రహ దౌర్బల్యము వలన కమ్యూనిస్టు మంత్రి వర్గములో కలహము లేర్పడే సూచనలు కన్పిస్తున్నవి. ముమ్ముందు మార్పులు జరుగవచ్చును.

— స్వయంపాకుల శేషశాస్త్రి
దైవజ్ఞుడు.

పిల్లవాడు తప్పిపోయాడు

సుమారు 20 సం॥ల నా కుమారుడు రమణయ్య 6 నెలలక్రితం యింటినుండి వెళ్ళిపోయాడు. సుమారు 5½ అడుగు పొడవుగలిగి - సన్నగా - నల్లగా వుంటాడు. రెండుకళ్లలో నీరుముక్కులుంటవి. పద్దెలు పాడుకుంటూ వడం అలవాటు. పై గుర్తులుగల యీపిల్లవానిపోబడి తెలిపినవారికి బహుమానం ఇవ్వబడును.

— గద్దె లక్షుమయ్య,
విలుకానిపల్లి - పోట్లపూడిపోస్టు,
నెల్లూరుతాలూకా.

గుంటూరు 1-వ అ॥ డి॥ ము॥ కోర్టులో

S. C. No. 113 of 1957.

నాళం రంగయ్య - పాకపల్లి వెంకటసుబ్బారావు (ఫరంతరపు భాగస్తుడు) నాళం రంగయ్య ... —వాది.

(1) చాగంటి శీతారామయ్య (2) యీ సర్యనారాయణ (మైనరు గార్డియను) తండ్రి 1-వ ప్రతివాది ... —ప్రతివాదులు.

వాదితరఫున ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా:- యీ నెంబరులో వాది ప్రతివాద్లపైన ఖాతానుబట్టి దావా దాఖలు చేయగా ప్రతివాద్లకు దావానోటీసు నిమిత్తమున్నూ, 2-వ ప్రతివాదికి గార్డియను నోటీసు నిమిత్తమున్నూ 11-4-57 తేదీకి వాయిదా వేసినారు. గనుక మీకేమైన ఆక్షేపణలున్న యెడల పై కోర్టువారి యెదుట హాజరై పగలు 1 గం॥కు మనవి చేసుకోవలయును.

—యస్. పూర్ణచంద్రరావు—వాదిఅడ్వకేటు.

బిన్నీ, సూరత్, మెట్టూరు, బొంబే
షర్టింగులు, ధోవతులు, కోటింగులు,
సిల్కు - చేనేత - చీరెలు - జాకెట్లు

*

మీకు కావలసినవన్నీ వున్నవి

*

చేనేత షర్టింగులు కొత్తకొత్త రకాలు తక్కువధరల కిస్తున్నాము.

భారతీమార్టు (ప్రైవేట్) లిమిటెడ్

హైకోర్టుఎదుట * ట్రంకురోడ్డు
మద్రాసు. * నెల్లూరు.

ఉగాదికి చేనేత వస్త్రధారులందరికి
మా అభినందనలు!

* * *

చేనేత వస్త్రములలో

'కోప్ - ఫాబ్రిక్స్'

మిక్కిలి శ్రేష్టమైనవి.

*

ఈ ఉగాది మా వస్త్రధారణద్వారా అందరికీ శుభప్రదము కావలెనని ఆశించుచున్నాము.

*

ఆంధ్రదేశ చేనేతసహకార సంఘము లిమిటెడ్
విజయవాడ-2.

మంచి ఇటుక, సున్నం

* * * * * *

2½", 3" మందంగల మంచి ఇటుకరాయి,
సున్నము - యెంత కావలసినా
త్వరలో సప్లయిచేయగలం

పూనాటి మాలెకొండయ్య,
ఇటుగుంటరోడ్డు - స్టోనుహవుస్‌పేట,
నెల్లూరు.



గూడూరులోని మైకానైట్ ఫ్యాక్టరీ భవనం

అంతర్జాతీయ ప్రాముఖ్యంగల గూడూరు మైకానైట్ పరిశ్రమ

గూడూరును నెల్లూరుజిల్లా పారిశ్రామికనగరంగా పేర్కొనవచ్చు. ఇక్కడ మైకా పరిశ్రమేగాక, ప్రభుత్వ పింగాణీ, గ్లాను పరిశ్రమలుగూడా వున్నవి ఇదిగాక అంతర్జాతీయంగా ప్రాముఖ్యంగలిగి, విదేశీద్రవ్యాన్ని సంపాదించగలిగిన మైకానైట్ పరిశ్రమగూడా నెలకొల్పబడి యిప్పుడిప్పుడు అభివృద్ధిచెందుచున్నది. ప్రసిద్ధ మైకా వ్యాపారులు శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి, కోటారెడ్డి సోదరులు దీనికి మేనేజింగ్ డైరెక్టర్లుగా వుంటూ, యీ పరిశ్రమ అభివృద్ధిపరచుటకు ఏంతో కృషిచేస్తున్నారు. శ్రీ వీరరాఘవరెడ్డిగారు యీ క్రింది వ్యాసంలో గూడూరు ఫ్యాక్టరినిగూర్చి వివరిస్తున్నారు. - సం జ. రై.

ఈ పరిశ్రమ ప్రభుత్వ అనుమతి పొందిన తరువాత 1946 లో స్థాపించబడినది. కొద్దికాలములో డిస్పాచ్ అను ఆంగ్లేయుని సలహా ద్వారావిశ్వ ఏర్పాటు చేసికొని వారి సలహా సహాయమును కొంతపొందినాము. తరువాత 1949 లో కట్టడములు కట్టుట ప్రారంభించి, మైకా పొడి తయారుచేయు యంత్రములను దినమునకు చేసినాము.

1949 సంవత్సరము సెప్టెంబరు నెల 30 వ తేదీ ఈ కంపెనీని మైకాపొడిని తయారు చేయుటతో మాత్రమే ప్రారంభించినాము. ఈ పొడిని తయారుచేయు యంత్రమును దుర్గాపురమునుండి పిలిపించిన ఒక ఇంజనీయరు ఫలితాయముతో కంపెనీ మేనేజరయిన శ్రీ పట్టాభిరామ రెడ్డిగారు అమ్మినవారు, వీరుకూడ కొంత అనుభవపరులే, ఈ పరిశ్రమ చాలా అవసరమైనది. కాని ఇతర దేశములలో ఖర్చు కానందువలన కేవలం ఇండియాలోనే ఖర్చు చేయవలసి వచ్చినది, ఇతర దేశములలో Wet Ground Process (తడి కాండు పాక్షెస్)తో తయారు చేసిన పొడవైతేశే ఉపయోగపెట్టెదరు. ఈ యంత్రములకు సుమారు పదిలక్షల రూపాయల పెట్టుబడులు యంత్రములు కట్టడములు కావలెను. కనుక ప్రస్తుతము Dry ground powder శే తయారు చేయుచూ మన దేశంలోనే ఖర్చుపెట్టుచుండిరి. అవగా ముఖ్యముగా గూడూరులో తయారుచేయు మైకా రష్యాలో వేయుటకు, ఒకపంతోషమైన వార్త ఏమిటంటే, ప్రభుత్వ ఒత్తిడివలన రబ్బరు కంపెనీలు ఇప్పుడు తయారైన పొడరుశే కొనుచున్నారు. ఇక రంగులు తయారుచేయు కంపెనీలు కూడ ఉపయోగపెట్టు నూనెలకు పడుచున్నవి. ఈ పొర్రించి అత్యంత ఉపయోగకరముగా నుండవలెనంటే Wet ground Process ప్రారంభించడం అవసరము. ప్రభుత్వము రెండవ ప్రణాళికలోనైనా దీనిని చేర్చెదరని మా యాశ.



శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి



శ్రీ పొన్నలూరు కోటారెడ్డి

మేనేజింగ్ డైరెక్టర్లు

ఈ పరిశ్రమకు కావలసిన యంత్రములు, ముడిసరుకులు, ఇతర సామానులు అన్నియు ఇంగ్లాండు, అమెరికా, జర్మనీ దేశములనుండి దిగుమతి చేయబడినవి. ఇవి కాకుండా ఇక్కడ ఫ్యాక్టరీలో ఉపయోగించుటకు కావలసిన ఇనుప సామానులు, ఇత్తడి సామానులు, ఇనుప రేకులు, రాగి రేకులు, ఇత్తడి రేకులు, ఇనుప కడ్డీలు, ఇత్తడి కడ్డీలు, రాగి కడ్డీలు, ఇనుప తీగలు, ఇత్తడి తీగలు, రాగి తీగలు, ఇనుప పైపులు, ఇత్తడి పైపులు, రాగి పైపులు, ఇనుప ఎంగిల్సు, ఇత్తడి ఎంగిల్సు, రాగి ఎంగిల్సు, ఇనుప నట్లు, ఇత్తడి నట్లు, రాగి నట్లు, ఇనుప బోల్టులు, ఇత్తడి బోల్టులు, రాగి బోల్టులు, ఇనుప వాషర్లు, ఇత్తడి వాషర్లు, రాగి వాషర్లు, ఇనుప స్క్రూలు, ఇత్తడి స్క్రూలు, రాగి స్క్రూలు, ఇనుప రివెట్లు, ఇత్తడి రివెట్లు, రాగి రివెట్లు, ఇనుప పిన్నులు, ఇత్తడి పిన్నులు, రాగి పిన్నులు, ఇనుప స్ప్రింగులు, ఇత్తడి స్ప్రింగులు, రాగి స్ప్రింగులు, ఇనుప వైర్ రోపులు, ఇత్తడి వైర్ రోపులు, రాగి వైర్ రోపులు, ఇనుప వైర్ మెష్, ఇత్తడి వైర్ మెష్, రాగి వైర్ మెష్, ఇనుప ఫ్లాట్ బార్లు, ఇత్తడి ఫ్లాట్ బార్లు, రాగి ఫ్లాట్ బార్లు, ఇనుప ఆంగిల్ బార్లు, ఇత్తడి ఆంగిల్ బార్లు, రాగి ఆంగిల్ బార్లు, ఇనుప టీ బార్లు, ఇత్తడి టీ బార్లు, రాగి టీ బార్లు, ఇనుప ఛానల్ బార్లు, ఇత్తడి ఛానల్ బార్లు, రాగి ఛానల్ బార్లు, ఇనుప రౌండ్ బార్లు, ఇత్తడి రౌండ్ బార్లు, రాగి రౌండ్ బార్లు, ఇనుప స్క్వేర్ బార్లు, ఇత్తడి స్క్వేర్ బార్లు, రాగి స్క్వేర్ బార్లు, ఇనుప హెక్సాగన్ బార్లు, ఇత్తడి హెక్సాగన్ బార్లు, రాగి హెక్సాగన్ బార్లు, ఇనుప ఆక్టాగన్ బార్లు, ఇత్తడి ఆక్టాగన్ బార్లు, రాగి ఆక్టాగన్ బార్లు, ఇనుప ఫ్లాట్ షీట్లు, ఇత్తడి ఫ్లాట్ షీట్లు, రాగి ఫ్లాట్ షీట్లు, ఇనుప కార్బన్ షీట్లు, ఇత్తడి కార్బన్ షీట్లు, రాగి కార్బన్ షీట్లు, ఇనుప గాల్వనైజ్డ్ షీట్లు, ఇత్తడి గాల్వనైజ్డ్ షీట్లు, రాగి గాల్వనైజ్డ్ షీట్లు, ఇనుప కార్రుగేటెడ్ షీట్లు, ఇత్తడి కార్రుగేటెడ్ షీట్లు, రాగి కార్రుగేటెడ్ షీట్లు, ఇనుప ప్లేన్ షీట్లు, ఇత్తడి ప్లేన్ షీట్లు, రాగి ప్లేన్ షీట్లు, ఇనుప పంచ్డ్ షీట్లు, ఇత్తడి పంచ్డ్ షీట్లు, రాగి పంచ్డ్ షీట్లు, ఇనుప వైర్ షీట్లు, ఇత్తడి వైర్ షీట్లు, రాగి వైర్ షీట్లు, ఇనుప ఫ్లాట్ వైర్లు, ఇత్తడి ఫ్లాట్ వైర్లు, రాగి ఫ్లాట్ వైర్లు, ఇనుప రౌండ్ వైర్లు, ఇత్తడి రౌండ్ వైర్లు, రాగి రౌండ్ వైర్లు, ఇనుప స్క్వేర్ వైర్లు, ఇత్తడి స్క్వేర్ వైర్లు, రాగి స్క్వేర్ వైర్లు, ఇనుప హెక్సాగన్ వైర్లు, ఇత్తడి హెక్సాగన్ వైర్లు, రాగి హెక్సాగన్ వైర్లు, ఇనుప ఆక్టాగన్ వైర్లు, ఇత్తడి ఆక్టాగన్ వైర్లు, రాగి ఆక్టాగన్ వైర్లు, ఇనుప ఫ్లాట్ రోపులు, ఇత్తడి ఫ్లాట్ రోపులు, రాగి ఫ్లాట్ రోపులు, ఇనుప రౌండ్ రోపులు, ఇత్తడి రౌండ్ రోపులు, రాగి రౌండ్ రోపులు, ఇనుప స్క్వేర్ రోపులు, ఇత్తడి స్క్వేర్ రోపులు, రాగి స్క్వేర్ రోపులు, ఇనుప హెక్సాగన్ రోపులు, ఇత్తడి హెక్సాగన్ రోపులు, రాగి హెక్సాగన్ రోపులు, ఇనుప ఆక్టాగన్ రోపులు, ఇత్తడి ఆక్టాగన్ రోపులు, రాగి ఆక్టాగన్ రోపులు, ఇనుప ఫ్లాట్ మెష్, ఇత్తడి ఫ్లాట్ మెష్, రాగి ఫ్లాట్ మెష్, ఇనుప రౌండ్ మెష్, ఇత్తడి రౌండ్ మెష్, రాగి రౌండ్ మెష్, ఇనుప స్క్వేర్ మెష్, ఇత్తడి స్క్వేర్ మెష్, రాగి స్క్వేర్ మెష్, ఇనుప హెక్సాగన్ మెష్, ఇత్తడి హెక్సాగన్ మెష్, రాగి హెక్సాగన్ మెష్, ఇనుప ఆక్టాగన్ మెష్, ఇత్తడి ఆక్టాగన్ మెష్, రాగి ఆక్టాగన్ మెష్, ఇనుప ఫ్లాట్ ప్లేట్లు, ఇత్తడి ఫ్లాట్ ప్లేట్లు, రాగి ఫ్లాట్ ప్లేట్లు, ఇనుప రౌండ్ ప్లేట్లు, ఇత్తడి రౌండ్ ప్లేట్లు, రాగి రౌండ్ ప్లేట్లు, ఇనుప స్క్వేర్ ప్లేట్లు, ఇత్తడి స్క్వేర్ ప్లేట్లు, రాగి స్క్వేర్ ప్లేట్లు, ఇనుప హెక్సాగన్ ప్లేట్లు, ఇత్తడి హెక్సాగన్ ప్లేట్లు, రాగి హెక్సాగన్ ప్లేట్లు, ఇనుప ఆక్టాగన్ ప్లేట్లు, ఇత్తడి ఆక్టాగన్ ప్లేట్లు, రాగి ఆక్టాగన్ ప్లేట్లు, ఇనుప ఫ్లాట్ రాడ్లు, ఇత్తడి ఫ్లాట్ రాడ్లు, రాగి ఫ్లాట్ రాడ్లు, ఇనుప రౌండ్ రాడ్లు, ఇత్తడి రౌండ్ రాడ్లు, రాగి రౌండ్ రాడ్లు, ఇనుప స్క్వేర్ రాడ్లు, ఇత్తడి స్క్వేర్ రాడ్లు, రాగి స్క్వేర్ రాడ్లు, ఇనుప హెక్సాగన్ రాడ్లు, ఇత్తడి హెక్సాగన్ రాడ్లు, రాగి హెక్సాగన్ రాడ్లు, ఇనుప ఆక్టాగన్ రాడ్లు, ఇత్తడి ఆక్టాగన్ రాడ్లు, రాగి ఆక్టాగన్ రాడ్లు, ఇనుప ఫ్లాట్ ట్యూబులు, ఇత్తడి ఫ్లాట్ ట్యూబులు, రాగి ఫ్లాట్ ట్యూబులు, ఇనుప రౌండ్ ట్యూబులు, ఇత్తడి రౌండ్ ట్యూబులు, రాగి రౌండ్ ట్యూబులు, ఇనుప స్క్వేర్ ట్యూబులు, ఇత్తడి స్క్వేర్ ట్యూబులు, రాగి స్క్వేర్ ట్యూబులు, ఇనుప హెక్సాగన్ ట్యూబులు, ఇత్తడి హెక్సాగన్ ట్యూబులు, రాగి హెక్సాగన్ ట్యూబులు, ఇనుప ఆక్టాగన్ ట్యూబులు, ఇత్తడి ఆక్టాగన్ ట్యూబులు, రాగి ఆక్టాగన్ ట్యూబులు, ఇనుప ఫ్లాట్ పైపులు, ఇత్తడి ఫ్లాట్ పైపులు, రాగి ఫ్లాట్ పైపులు, ఇనుప రౌండ్ పైపులు, ఇత్తడి రౌండ్ పైపులు, రాగి రౌండ్ పైపులు, ఇనుప స్క్వేర్ పైపులు, ఇత్తడి స్క్వేర్ పైపులు, రాగి స్క్వేర్ పైపులు, ఇనుప హెక్సాగన్ పైపులు, ఇత్తడి హెక్సాగన్ పైపులు, రాగి హెక్సాగన్ పైపులు, ఇనుప ఆక్టాగన్ పైపులు, ఇత్తడి ఆక్టాగన్ పైపులు, రాగి ఆక్టాగన్ పైపులు, ఇనుప ఫ్లాట్ ఫిట్టింగులు, ఇత్తడి ఫ్లాట్ ఫిట్టింగులు, రాగి ఫ్లాట్ ఫిట్టింగులు, ఇనుప రౌండ్ ఫిట్టింగులు, ఇత్తడి రౌండ్ ఫిట్టింగులు, రాగి రౌండ్ ఫిట్టింగులు, ఇనుప స్క్వేర్ ఫిట్టింగులు, ఇత్తడి స్క్వేర్ ఫిట్టింగులు, రాగి స్క్వేర్ ఫిట్టింగులు, ఇనుప హెక్సాగన్ ఫిట్టింగులు, ఇత్తడి హెక్సాగన్ ఫిట్టింగులు, రాగి హెక్సాగన్ ఫిట్టింగులు, ఇనుప ఆక్టాగన్ ఫిట్టింగులు, ఇత్తడి ఆక్టాగన్ ఫిట్టింగులు, రాగి ఆక్టాగన్ ఫిట్టింగులు, ఇనుప ఫ్లాట్ వాల్వులు, ఇత్తడి ఫ్లాట్ వాల్వులు, రాగి ఫ్లాట్ వాల్వులు, ఇనుప రౌండ్ వాల్వులు, ఇత్తడి రౌండ్ వాల్వులు, రాగి రౌండ్ వాల్వులు, ఇనుప స్క్వేర్ వాల్వులు, ఇత్తడి స్క్వేర్ వాల్వులు, రాగి స్క్వేర్ వాల్వులు, ఇనుప హెక్సాగన్ వాల్వులు, ఇత్తడి హెక్సాగన్ వాల్వులు, రాగి హెక్సాగన్ వాల్వులు, ఇనుప ఆక్టాగన్ వాల్వులు, ఇత్తడి ఆక్టాగన్ వాల్వులు, రాగి ఆక్టాగన్ వాల్వులు, ఇనుప ఫ్లాట్ కాక్‌లు, ఇత్తడి ఫ్లాట్ కాక్‌లు, రాగి ఫ్లాట్ కాక్‌లు, ఇనుప రౌండ్ కాక్‌లు, ఇత్తడి రౌండ్ కాక్‌లు, రాగి రౌండ్ కాక్‌లు, ఇనుప స్క్వేర్ కాక్‌లు, ఇత్తడి స్క్వేర్ కాక్‌లు, రాగి స్క్వేర్ కాక్‌లు, ఇనుప హెక్సాగన్ కాక్‌లు, ఇత్తడి హెక్సాగన్ కాక్‌లు, రాగి హెక్సాగన్ కాక్‌లు, ఇనుప ఆక్టాగన్ కాక్‌లు, ఇత్తడి ఆక్టాగన్ కాక్‌లు, రాగి ఆక్టాగన్ కాక్‌ల

★ నూతన సంవత్సరం ఉగాది సందర్భమున ★



★ ★ ★ ★

గత సంవత్సరమంతా మాకు ప్రోత్సాహ మిచ్చిన మా
అభిమానులకు - మిత్రులకు నూతన వత్సర
ఉగాది శుభాకాంక్షలతో

మా అభివందనాలు

★ ★ ★ ★

సరికొత్త మోదరీతి - పని నిపుణతకు - పెంది -
బంగారు నమ్మకమునకు మా ప్రత్యేకత.

★ ★ ★ ★

గత సంవత్సరం మీరు మాయందు చూపించిన అభిమానమునకంటే
యీ నవసంవత్సరము అత్యంతాభిమానమును చూపి మమ్మల
ప్రోత్సహింపచేయగలరని విజ్ఞప్తిచేయుచున్నాము.

★ ★ ★ ★

జైన్ జ్యూయలరి

ఫోన్ No. 133.

నెల్లూరు



..... రేమహాల్ ::: నెల్లూరు .....

Printed and Published by N. Siva Subramaniam at the Zamin Ryot Power Press, 170, Thirunaravoor St. Nellore.